అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 27-12-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 356 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50

ప్రజా పాలన

అభయహస్తం గ్యారంటీలకు శ్రీకారం

రాష్ట్ర మంత్రివర్గం చేతుల మీదుగా

27 డిసెంబర్ 2023న ప్రజా పాలన దరఖాస్తు ఆవిష్కరణ



అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో

28 డిసెంబర్ 2023 నుండి 06 జనవరి 2024 వరకు
దరఖాస్తులు స్వీకరించబడును

ప్రగతి పథం... సకలజన హితం... మన ప్రజా ప్రభుత్వం!

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

ఉస్మానియాలో ఒకరు మృతి

- అతను కోవిడ్‌తో చనిపోలేదు..: ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్



నవతెలంగాణ-ధూల్ పేట్

ఉస్మానియా ఆస్పత్రిలో హార్ట్ ఫెయిల్యూర్‌తో ఓ వ్యక్తి మృతి చెందగా.. అతనికి కోవిడ్ పరీక్షల్లో పాజిటీవ్‌గా తేలింది. వివరాల్లోకెళ్తే.. హైదరాబాద్ బండ్లగూడ, దూద్‌బౌలి ప్రాంతానికి చెందిన మహ్మద్ సుభాన్(60) గుండె ఎడమ జఠరిక పనిచేయకపోవడం (గుండె ఆగిపోవడం), టైప్ 2 శ్వాసకోశ వైఫల్యంతో మెడికల్ ఎమర్జెన్సీతో అక్యూట్ మెడికల్ కేర్‌లో చేరాడు. పలు శస్త్ర చికిత్సలతోపాటు అన్ని రకాల పరీక్షలు చేయగా.. అతనికి కోవిడ్ పాజిటివ్ వచ్చింది. అయితే, అతని గుండె పూర్తిగా పనిచేయకపోవడంతో ఈ నెల 24న మృతిచెందాడు.

మరో 3 పాజిటివ్ కేసులు..

ఉస్మానియా ఆస్పత్రిలోని ఐసోలేషన్ వార్డులో రాజేంద్రనగర్ ఎన్.టి.ఆర్ నగర్ ప్రాంతానికి చెందిన పల్లె లక్ష్మణ్, వికారాబాద్ ధారూర్ ప్రాంతానికి చెందిన ఎన్.పార్వతమ్మ, మల్లేపల్లి అఫ్జల్ సాగర్ ప్రాంతానికి చెందిన ఎండీ అఫ్సల్ బేగం(12) వివిధ వైద్య అత్యవసర పరిస్థితులతో అడ్మిట్ అయ్యారు. వారికి పరీక్షలు నిర్వహించగా కోవిడ్ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ముగ్గురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.

కరోనాతో చనిపోయాడన్నది అవాస్తవం
ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్

ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో కోవిడ్ కారణంగా ఓ వ్యక్తి చనిపోయాడని మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవం. ఆ వ్యక్తి అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ హార్ట్ ఫెయిల్యూర్‌తో చనిపోయాడు. కోవిడ్ కేసులకు సంబంధించిన అన్ని జాగ్రత్తలూ తీసుకుంటూ తగిన వైద్య చికిత్స అందిస్తున్నాం. కోవిడ్ జేఎన్1 తేలికపాటి లక్షణాలతో కూడిన చాలా తేలికపాటి రూపాంతరం కాబట్టి భయపడాల్సిన అవసరం లేదు.

మూడు వర్ణాలకు సేవ చేయడానికే శూద్రులు

- అస్సాం సిఎం బిస్వా శర్మ అహంకార వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ తన మనువాద బుద్ధిని మరోసారి చాటుకున్నారు. బ్రహ్మణులు, క్షత్రియులు, వైశ్యులకు సేవ చేయడానికే శూద్రులు ఉన్నారని ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ మంగళవారం వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు సోషల్ మీడియాలో విడుదల చేసిన వీడియోలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ వీడియో నిడివి 48 సెకన్లు ఉంది. క్షత్రియులకు పాలించే లక్షణాలు ఉంటాయని హిమంత శర్మ చెబుతూ వారి గురించి ఈ వీడియోలో కీర్తించారు. అలాగే శూద్రులు గురించి అవమానకరంగా మాట్లాడారు. బ్రహ్మణులు, క్షత్రియులు, వైశ్యులకు సేవ చేయడమే శూద్రుల కర్తవ్యమని చెప్పారు. హిమంత బిస్వా శర్మ వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కులాల మధ్య విద్వేషాలను రగలించడానికి శర్మ ఈ వీడియో విడుదల చేశారని ప్రజల నుంచి ఆగ్రహం వెల్లువెత్తుతుంది. హిమంత బిస్వా శర్మ వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం' అని సీపీఐ (ఎం) ఒక ప్రకటనలో తెలిపింది. 'బిజెపి మనువాద భావజాలాన్ని ఈ వ్యాఖ్యలు పూర్తిగా ప్రదర్శిస్తున్నాయి' అని సిపిఎం తన ప్రకటనలో పేర్కొంది.

క్రీడలు మనిషిలోని గెలుపు స్ఫూర్తిని నింపుతాయి

- బీఎస్ఎఫ్ అదనపు డీజీ అనురాగ్ గర్గ్
- ఎన్‌పీఏలో జాతీయ పోలీసు అశ్విక క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

మనిషిలోని గెలుపు స్ఫూర్తిని క్రీడలు మరింతగా పెంచుతాయనీ, అందుకు అశ్విక క్రీడలు కూడా దోహదం చేస్తాయని సరిహద్దు భద్రతా దళం అదనపు డైరెక్టర్ జనరల్ అనురాగ్ గర్గ్ అన్నారు. శివరామ్‌పల్లిలోని సర్దార్ వలభభాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీ(ఎన్‌పీఏ)లో జాతీయ పోలీసు అశ్విక క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో శాంతి భద్రతలను కాపాడే పోలీసులకు దేహదారుఢ్యం కూడా అత్యంత కీలకమనీ, ఇందుకు శారీరక వ్యాయామంతో పాటు వివిధ క్రీడలు కూడా తోడ్పడతాయని ఆయన అన్నారు. ముఖ్యంగా, పోలీసు శాఖలో అశ్విక దళాలు అనేక సందర్భాలలో శాంతి భద్రతలను కాపాడటానికి కీలక పాత్ర వహించాయని అనురాగ్ గర్గ్ తెలిపారు. దీనికి సంబంధించి ప్రతి ఏడాదీ పోలీసు అశ్విక క్రీడలను నిర్వహిస్తూ వస్తున్నారని ఆయన అన్నారు. ఈ సారి జాతీయ పోలీసు అశ్విక క్రీడల్లో పాల్గొనటానికి 22 రాష్ట్రాల అశ్విక పోలీసు దళాలు ఇందులో పాల్గొనటం సంతోషకరమని తెలిపారు. ఎన్‌పీఏ జాయింట్ డైరెక్టర్ మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ పోలీసు అశ్విక క్రీడల్లో 351 అశ్వాలు, 22 రాష్ట్రాలు, కేంద్ర పోలీసుబలగాల నుంచి పాల్గొంటున్నాయనీ, 661 మంది అశ్విక పోలీసు బలగాల క్రీడాకారులు పోటీల్లో పాలుపంచుకుంటున్నారని తెలిపారు.

మంగళవారం నుంచి ప్రారంభమవుతున్న ఈ క్రీడలు వచ్చే జనవరి 6న ముగుస్తాయని చెప్పారు. ఇందులో అశ్విక క్రీడలకు సంబంధించి విభిన్న పోటీలు ఉంటాయని ఆయన వివరించారు. అనంతరం పోలీసు అశ్విక దళాలు నిర్వహించిన కవాతుతో పాటు వివిధ విన్యాసాలు ఆహుతులను అబ్బురపర్చాయి.

ప్రజారోగ్యానికి పెద్దపీట

- ప్రైమరీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖాలు బలోపేతం
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల పెరుగుదలకు చర్యలు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైమరీ హెల్త్ సెంటర్లతో పాటు, పల్లె, బస్తీ దవాఖాలను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. అర్హులైన నర్సులకు మిడ్ వైఫరీ ట్రైనింగ్ ఇచ్చి సహజ ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా అవసరమైన శాంపిళ్లను సేకరించి పరీక్షలు వేగవంతం చేయడంతో పాటు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ల నివారణకు అవసరమైన మందులు, పరీక్షలను అందుబాటులో ఉంచాలని సూచించారు. కుష్టు వ్యాధి నివారణకు గ్రామ సభల ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో వైద్య, కుటుంబ, సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మ్యూచువల్ ఫండ్స్‌లో రెట్టింపు వృద్ధి

- రూ.50 లక్షల కోట్లకు ఎయుఎం
- రేటింగ్ ఎజెన్సీ ఇక్రా వెల్లడి

ముంబయి : ప్రస్తుత ఏడాది 2023లో మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడుల్లో 125 శాతం వృద్ధి చోటు చేసుకోనుందని రేటింగ్ ఎజెన్సీ ఇక్రా అంచనా వేసింది. నవంబర్‌లో ఎంఎఫ్‌ల్లోకి రూ.25,616 కోట్లు వచ్చాయని.. ఈ ఏడాది జనవరిలో రూ.11,373 కోట్ల పెట్టుబడులు నమోదయ్యాయి. ఈ రంగంలో పెట్టుబడులకు చాలా మంది ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్నారని ఇక్రా అనలిటిక్స్ మార్కెట్ డాటా హెడ్ అశ్విన్ కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయంగా చమురు ధరల్లో స్థిరత్వం, వడ్డీ రేట్లలో మార్పులు ఎంఎఫ్‌ల్లో పెట్టుబడులకు మద్దతును ఇస్తున్నాయన్నారు. 2023 నవంబర్ 30 నాటికి ఎంఎఫ్ పరిశ్రమ అసెట్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం) రూ.49.05 లక్షల కోట్లకు చేరింది. 2023 జనవరి 31 నాటికి ఇది రూ.39.62 లక్షల కోట్లుగా ఉంది. డిసెంబర్ ముగింపు నాటికి రూ.50 లక్షల కోట్ల మైలురాయికి చేరనుందని అంచనా. వచ్చే కొన్నేళ్లలో రూ.100 లక్షల కోట్లకు చేర్చాలని ఎంఎఫ్ పరిశ్రమ వర్గాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. సిస్టమెటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ (సిప్)ల్లో ప్రతీ నెల రూ.250 నుంచి పెట్టుబడులు పెట్టుకోవడానికి ఇటీవల సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అనుమతులిచ్చింది.

మార్కెట్లకు మూడో రోజూ లాభాలు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడు సెషన్లలో లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ దేశీయ సూచీల్లో కొనుగోళ్ల మద్దతుతో మంగళవారం సెన్సెక్స్, నిఫ్టీలు రాణించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 230 పాయింట్లు పెరిగి 71,337 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 92 పాయింట్లు పెరిగి 21,441కు చేరింది.

Coromandel **murugappa**

COROMANDEL INTERNATIONAL LIMITED

Regd. Office: "Coromandel House", 1-2-10, Sardar Patel Road, Secunderabad – 500 003. CIN: L24120TG1961PLC000892
Tel No.: +91-40-6699 7000, Fax: +91-40-27844117 Email ID: investorsgrievance@coromandel.murugappa.com, Website: www.coromandel.biz

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ వివరించినట్లుగా దిగువ తెలిపిన షేర్‌హోల్డర్లు వారి షేర్ సర్టిఫికేట్లు పోయినట్లుగా రిపోర్టు చేశారు మరియు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్ల జారీ కొరకు దరఖాస్తు చేసుకున్నారు.

క్ర. సం	ఫోలియో నెం.	షేర్‌హోల్డర్ పేరు	సర్టిఫికేట్ నెం.లు	వరుస సంఖ్యలు		వాటాల సంఖ్య
1	CFL126217	రసూల్‌భాయ్ పీరభాయ్ మోమిన్	5188	3369167	3369466	300
2	CFL116598	సుభాష్ బాల్‌క్రిష్ణ ఏదేకర్	7901	4420153	4420482	330
3	CFL102044	గిరిష్ ఫూల్‌చంద్ కొటేచా	3446	2833659	2833668	10
4	CFL106987	బి వసంత సోమయాజీ	19946	10378445	10378774	330
5	CFL132549	పద్మావతి పబ్బా	15556	7734299	7734598	300
6	CFL126069	మగన్‌భాయ్ భురభాయ్ దేశాయి	5073	3330541	3330840	300
7	CFL135497	గెద్దం సూర్యప్రభ	18699	9677735	9678334	600
8	CFL137769	అనిల్ కుమార్ సహరియా	24930	12255685	12255984	300
9	CFL128105	వినోద్‌భాయ్ రమణ్‌భాయ్ పటేల్ & మీనాబెన్ వినోద్‌భాయ్ పటేల్	7148	4057755	4058054	300

పై పేర్కొన్న షేర్ సర్టిఫికేట్లతో ఏదేని రూపంలో లావాదేవీలు జరపరాదని లేదా కొనుగోలు చేయరాదని ఇందుమూలంగా ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది. సదరు వాటాలపై క్లెయింలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి(లు), ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు పై పేర్కొనబడిన చిరునామా వద్ద కంపెనీకి సదరు క్లెయింలను దాఖలు చేయాలి, విఫలం చెందినచో పైన పేర్కొనబడిన సదరు హక్కుదారుల పేరున ధృవీకరణ లేఖల జారీకి కంపెనీ ముందుకు సాగుతుంది మరియు క్లెయిం చేయని డివిడెండ్, ఏదైనా ఉంటే, ఏదేని తదుపరి నోటీసు లేకుండా వారికి చెల్లించబడును.

పైన పేర్కొన్న సదరు ఈక్విటీ వాటాల కొరకు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్స్ జారీచేయు సమయంలో ఉత్పన్నమయ్యే ఏవేని క్లెయింలు లేదా ఏదైనా నష్టానికి ఎవరికైనాను కంపెనీ బాధ్యత వహించదు.

For Coromandel International Limited
సం/-
బి.షణ్ముగ సుందరం
కంపెనీ సెక్రటరీ & కంప్లియన్స్ ఆఫీసర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: డిసెంబర్ 26, 2023

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd
(CIN : L85110KA1987PLC008699)
రామచంద్రాపురం బ్రాంచి
సంగారెడ్డి-502032, హైదరాబాద్
ఫోన్: 76250 79184, 08455-280777, ఇ-మెయిల్: Ramachandrapuram@canfinhomes.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

దిగువ వారికి,
1) శ్రీ మహర్షి శ్రీ రాజు (ఋణగ్రహీత), తండ్రి : రంగ స్వామి మహర్షి, ఇంటి.నెం. 8-2-6761/బి/44, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
2) శ్రీమతి మహర్షి భారతి (సహ-ఋణగ్రహీత), భర్త : మహర్షి శ్రీ రాజు, ఇంటి. నెం. 8-2-6761/బి/44, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
3) శ్రీ మడపాటి మోహన్ బాబు (సహ-ఋణగ్రహీత), ఇంటి. నెం. 1-2-11, పాత మారుతి నగర్, మాక్సిమాస్ ఆటో మొబైల్స్ ఎదురుగా, సరూర్ నగర్, రంగా రెడ్డి-500060.

మీలో నెం.1, 2 వారు ఈ దిగువ ఉదహరించిన అస్తులను తనఖా ఉంచి మా రామచంద్రాపురం బ్రాంచి నుండి మార్టిగేజ్ లోన్ సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతాలో తేది.04.12.2023 నాటికి రూ.8,07,853.00/-(అక్షరాల ఎనిమిది లక్షల ఏడు వేల ఎనిమిది వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + వడ్డీతో మరియు సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలకు మీరు కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు బకాయి ఉన్నారు.

తనఖా ఆస్తి వివరములు

తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం. 13, పాత సర్వే నెం. 129/40/1, కొత్త సర్వే నెం. 286, మున్సిపల్ ఇంటి నెం. 8-2-676/1/బి/44 దక్షిణ భాగంలో మొత్తం భూమి 200 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 167.2 చ॥మీ॥లలో 100 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 83.6 చ॥మీ॥లు యావత్తు ఆస్తి. హద్దులు: ఉత్తరం : ఎమ్. యోగి, తండ్రి : ఎమ్. రంగ స్వామి గారికి చెందిన ఇంటి నెం. 8-2-676/1/బి/44 యొక్క ఉత్తర భాగం, దక్షిణం : 15'-0" వెడల్పు గల రోడ్, తూర్పు : 15'-0" వెడల్పు గల రోడ్, పడమర: ఆశా బేగం గారికి చెందిన (ఇంటి నెం. 8-2-676/1/బి/44/1) ఆస్తి.

సర్ఫేసి చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు రిజిష్టర్ పోస్ట్ ద్వారా నెం. 1 & 2 లకు పంపబడినది, సదరు నోటీసు మీచే స్వీకరింపబడక మాకు తిరిగి వచ్చినది. కావున సదరు పై చట్టం నందు నిబంధనల ప్రకారం ఈ చెప్పబడిన ఋణగ్రహీత(లు) యొక్క చివరగా తెలిసిన చిరునామాల అపరిణలకు ఈ నోటీసులు అతికించుటకు ఈ దిగువ సంతకందారునిచే తగు ఆదేశములు జారీ చేయటమైనది. అందువలన ఈ పత్రికా ప్రచురణ చేయవలసి వచ్చినది. ఋణము మంజూరు చేయు నియమములు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఋణఖాతా తేది.29-11-2023 నాడు నిరర్థక ఆస్తిగా ఎన్.హెచ్.బి వారి మార్గనిర్దేశ్యముల ప్రకారం వర్గీకరించబడినది. కావున పైన చెప్పిన బకాయి మొత్తములను మరియు తేది.04.12.2023 నాటి నుండి వడ్డీతో కలిపి, ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలో తిరిగి చెల్లింపు చేయవలసినదిగా మిమ్ములను కోరడమైనది. అట్లు మీరు విఫలమైన ఎడల, ఈ దిగువ సంతకందారునిచే సర్ఫేసి చట్టం క్రింద పైన చెప్పిన హామీ ఆస్తి పై తగు చర్యలు తీసికొనుట ఆవశ్యకమగును. తదుపరి పై సదరు చట్టం యొక్క సెక్షన్ 13 నందలి సబ్-సెక్షను (8) తో గల ప్రావిజన్స్ ప్రకారం ఋణగ్రహీత(లు) హామీదారులు తమ సెక్యూర్డ్ ఎసెట్స్ విమోచన కొరకు లభించు కాలపరిమితిని పరిశీలించవలసినదిగా కోరడమైనది.

తేది : 26.12.2023
ప్రదేశం : హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి సమక్షంలో
హైదరాబాద్ బెంచ్
కంపెనీ పిటిషన్ నెం.సిపి(సిఎఎ) నెం.69/230/హెచ్‌డిబి/2023
దీనితో పాటుగా కనెక్టెడ్
సిఎ(ఎఎ) నెం.57/230/హెచ్‌డిబి/2023
కంపెనీల చట్టం,2013 విషయంలో (18 ఆఫ్ 2013)
మరియు
కంపెనీల చట్టం,2013లోని సెక్షన్స్ 230 మరియు 232 విషయంలో, మరియు ఇతర వర్తింపదగిన నిబంధనల విషయంలో మరియు దీనితో పాటుగా చదవదగిన కంపెనీస్ (కాంప్రమైజ్, అరేంజ్‌మెంట్స్ మరియు అమాల్గమేషన్స్) రూల్స్, 2016
మరియు
స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ విషయంలో
ఇరువురి మధ్య
సామ్ అగ్రి వెంచర్స్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ)
మరియు
సామ్ అగ్రి టెక్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరీ కంపెనీ)
మరియు
వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్లు

సామ్ అగ్రి వెంచర్స్ లిమిటెడ్
కంపెనీల చట్టం,1956లోని నిబంధనలకు అనుగుణంగా దీని యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 401, ఎంట్రీ బౌలెవార్డ్, రోడ్ నెం.04&06, గ్రీన్ వ్యాలీ, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇండియా (దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న దీని యొక్క మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ కొండప్ప నాయుడు వెంకట్రామప్ప గురప్ప) ......దరఖాస్తుదారు/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ

సామ్ అగ్రి టెక్ లిమిటెడ్
కంపెనీల చట్టం,1956లోని నిబంధనలకు అనుగుణంగా దీని యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: సర్వే నెం.608/6, పూడూర్ గ్రామం, మేడ్చల్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501401, ఇండియా (దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న దీని యొక్క మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ కొండప్ప నాయుడు వెంకట్రామప్ప గురప్ప) ......దరఖాస్తుదారు/ ట్రాన్స్‌ఫరీ కంపెనీ

పిటిషన్ నోటీసు
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 ప్రకారం స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ మంజూరు కోసం సామ్ అగ్రి వెంచర్స్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ) మరియు సామ్ అగ్రి టెక్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరీ కంపెనీ) వారు అధీకృత ప్రతినిధి ద్వారా అనగా శ్రీ సిఎస్ నరేష్ కుమార్ చంద్రా, కంపెనీ యొక్క ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రెటరీ ద్వారా రిప్రెజెంట్ చేయబడి గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి ఎదుట జాయింట్ పిటిషన్‌ను తేది:28, నవంబర్,2023 తేదీన దాఖలు చేశారు, సదరు పిటిషన్‌పై గౌరవ ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారు తేది:6, ఫిబ్రవరి,2024న విచారణ చేపట్టనున్నారు.

పైన పేర్కొన్న పిటిషన్‌ను ఎవరైనా వ్యక్తులు సమర్థించినట్టయితే/ వ్యతిరేకిస్తున్నట్లయితే వారంతా పిటిషనర్ తరపు న్యాయవాదికి, వారి యొక్క ఆసక్తిని వ్యక్తపరుస్తూ, అతడు/ఆమె/ వారి యొక్క న్యాయవాది ద్వారా సంతకం చేసిన కాపీని, పేరు మరియు పూర్తి చిరునామాతో పాటుగా పిటిషన్ విచారణ తేదీ కంటే కనీసం రెండు రోజులు ముందుగా దిగువ పేర్కొన్న పిటిషనర్ తరపు న్యాయవాదికి చేరేలా పంపించాలి. ఒకవేళ పిటిషన్‌ను అతడు/ఆమె వ్యతిరేకిస్తున్నట్లయితే, ఏ కారణాల చేత వ్యతిరేకిస్తున్నారో తెలియజేస్తూ అఫిడవిట్ రూపంలో నోటీసు కాపీతో పాటుగా జతచేయాలి. పిటిషన్ కాపీని పొందాలనుకునే వారు దిగువ సంతకందారు కార్యాలయంలో నిర్దిష్ట రుసుము చెల్లించి పొందవచ్చును.

సం/-
పేరు: సిఎస్ నరేష్ కుమార్ చందా
ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రెటరీ
పిటీషనర్ల కొరకు అధీకృత ప్రతినిధి
మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.621, ఇంటి నెం.6-3-593/63/8/8, ఎర్ర మంజిల్, హైదరాబాద్-500082, మొబైల్:9010633303, ఇ-మెయిల్ :naresh@chandaassociates.com

తేది:26-12-2023
ప్రదేశం: హైదరాబాద్

CORRIGENDUM

Invitation for Expression of Interest towards sale of
COASTAL PROJECTS LIMITED
as a Going Concern under Liquidation/ Sale of set of assets collectively

This is in reference to the advertisement published in this newspaper on **22-12-2023** seeking Expression of Interest towards sale of **COASTAL PROJECTS LIMITED** as a Going Concern under Liquidation / Sale of set of assets collectively.

In the said matter, the last date for submission of EOI shall be read as **January 09, 2024 (Tuesday)** instead of wrongly printed date of January 09, 2023.

Rest remains unchanged.

Sd/-
Ravi Sankar Devarakonda
Liquidator for Coastal Projects Limited
IP Registration No.
IBBI/IPA-001/IP-P00095/2017-2018/10195
(AFA is valid upto 09.08.2024)

బహిరంగ ప్రకటన

ICICI Home Finance
రిజిస్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400 051.

బ్రాంచ్ బదిలీ

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారు ప్రస్తుతమున్న మొదటి అంతస్తు, ఆఫీస్ నెం.16-11-20/7/ఎ, టివి టవర్ ఎదురుగా, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500036 చిరునామా వద్ద బ్రాంచ్‌ను వాణిజ్య నిర్వహణలో భాగంగా బదిలీ చేయనున్నారు. కొత్త బ్రాంచ్ 2024, మార్చి నెల నుంచి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, డోర్ నెం.16-11-20/6/6/1/1, మొదటి అంతస్తు, టివి టవర్ ఎదురుగా, మలక్‌పేట్, మూసారాం బాగ్ మెట్రో స్టేషన్ ఎదురుగా, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500036 చిరునామా వద్ద నుంచి సేవలందించనుంది. క్రమబద్ధీకరణ నిబంధనల ప్రకారం నిర్దిష్టమైన నోటీసు పిరియడ్ ముగిసిన తర్వాత వాణిజ్య కార్యకలాపాలను నిర్వర్తిస్తున్న ప్రస్తుత బ్రాంచ్ చిరునామా వద్ద కార్యకలాపాలను నిలిపివేయబడును.

ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ కొరకు
ప్రియాంక శెట్టి
కంపెనీ సెక్రెటరీ

---

pnb Housing Finance Limited
రిజిష్టర్డు ఆఫీసు: 9వ అంతస్తు, అంత్రిక్ష భవన్, 22, కె జి మార్గ్, న్యూ ఢిల్లీ-110001.
Phones:- 011-23357171, 23357172, 23705414, Website: www.pnbhousing.com
బంజారాహిల్స్ బ్రాంచ్: పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 4వ అంతస్తు, హర్ష్ టెవిడిసన్ షోరూమ్ పైన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.

మేము, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట "పిఎన్‌బిహెచ్ఎఫ్ఎల్" పేర్కొనబడును) జారీచేసింది. వాయిదాలు/ వడ్డీని చెల్లించని కారణంగా ఆర్‌బిఐ/ నేషనల్ హౌసింగ్ బ్యాంక్ గైడ్‌లైన్స్ ప్రకారం నాన్-పెర్ఫార్మింగ్ (ఎన్‌పిఎ) అసెట్స్‌గా మీ ఖాతా వర్గీకరించబడినందున దిగువ పేర్కొన్న ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీత/ హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండ్ నోటీసు జారీచేయబడినది. వాటి వివరాలలో అసలు వాయిదాలు, వడ్డీని చెల్లించుటలో మీరు డిఫాల్ట్ అయినారు. తదుపరిగా, కారణాలతో, మీరు డిమాండ్ నోటీసును స్వీకరించుటలో తప్పించుకుంటున్నందున సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద కూడా డిమాండ్ నోటీసును ఈ ప్రచురణ చేస్తున్నాం. రాజా వడ్డీ మరియు చార్జీలతోపాటుగా పై పేర్కొన్న మొత్తాలను ఈ డిమాండ్ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల వ్యవధిలోపు పిఎన్‌బిహెచ్ఎఫ్ఎల్ వారికి చెల్లించుటకు మిమ్మల్ని కోరుతున్నాం, విఫలం చెందితే ఋణగ్రహీతలు/హామీదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనంలోకి తీసుకొనుటతోసహా సెక్యూర్డు అసెట్స్ అన్ని లేదా ఏదేని ఒకదానిపై లేదా మరిన్నింటిపై సదరు చట్టంలోని సెక్షన్ 13(4) నియమాలతో అన్ని లేదా ఏదేని అవసరమైన చర్య/ చర్యలు పిఎన్‌బిహెచ్ఎఫ్ఎల్ చేపట్టును. పబ్లిక్ లేదా ప్రైవేట్ ట్రీటీ నుండి టెండరు, బహిరంగ వేలం ద్వారా, కోటేషన్లు ఆహ్వానించుట ద్వారా సెక్యూర్డు అసెట్స్ అమ్మకం నోటీసు ప్రచురణ తేది నాటికి మాత్రమే పిఎన్‌బిహెచ్ఎఫ్ఎల్ చే వెచ్చించిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా బాకీపడిన పూర్తి బకాయిలను టెండరుచేయుటకు/ చెల్లించుటకు మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాల క్రింద మీ శ్రద్ధను ఆహ్వానిస్తున్నారు. తదుపరిగా, పై పేర్కొన్న సెక్యూర్డు అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఏదేని రూపంలో బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధించబడినారు.

క్ర. సం	ఋణ ఖాతా	ఋణగ్రహీత మరియు సహ-ఋణగ్రహీత(ల) పేరు/ చిరునామా	హామీదారుల పేరు & చిరునామా	తాకట్టుపెట్టిన ఆస్తి(లు)	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి బాకీపడిన మొత్తం
1.	HOU/HYD/0721/897650, బి.ఓ. బంజారా హిల్స్	శ్రీ.కొంపల్లి రాజా రమేష్, తండ్రి దుర్గ వెంకటేష్ & శ్రీమతి కొంపల్లి బాలాశ్రీ, తండ్రి కాటరం నరసింగ్ రావు-ఫ్లాట్ నెం.16 212/67, పార్శిగుట్ట, స్నేహంనగర్, ముషీరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500020. ఫ్లాట్ నెం.2405, పి.నెం.4, 5, 6, 7 & 8, రాఘవేంద్ర టవర్స్, బ్లాక్ నెం.2, సర్వే నెం.127 పార్ట్, నందమూరినగర్, హైదర్‌నగర్ సర్కిల్, బాచుపల్లి బాలానగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500085. శ్రీ.కొంపల్లి రాజా రమేష్, ఏవి ఆర్గానిక్స్ ఎల్ఎల్‌పి, ఫ్లాట్ నెం.407 409, ది ఎమెరాల్డ్ బిల్డింగ్, రేస్ కోర్స్ సర్కిల్, మంజుసర్, వడోదర, గుజరాత్-391775.		నందమూరి నగర్, హైదర్‌నగర్ సర్కిల్, బాచుపల్లి, బాలానగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500085 వద్దగల 1936చ.గ.ల సదరు పూర్తి స్థలానికిగాను 27చ.గ.ల విస్తీర్ణపు విభజించలేని భాగంతోసహా (ఉమ్మడి ఏరియా మరియు కార్ పార్కింగ్‌తోకలిపి) 950చ.అ.ల ప్లింత్ ఏరియాతో సర్వే నెం.127/పార్ట్, బ్లాక్ నెం.2, రాఘవేంద్ర టవర్స్, ప్లాట్ నెం.4, 5, 6, 7 మరియు 8, ఫ్లాట్ నెం.2405 యొక్క మొత్తం భాగం.	14-12-2023	13.12.2023 నాటికి రూ. 48,47,129/- (రూపాయలు నలభైఎనిమిది లక్షల నలభైఏడు వేల ఒకవంద ఇరవై తొమ్మిది మాత్రమే)

ప్రదేశం: గుజరాత్, తేది: 27-12-2023
సం/- అధీకృత అధికారి (మెసర్స్ పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్
SBFC
రిజిస్టర్డ్ కార్యాలయం: యూనిట్ నెం.103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నెం.95ఏ, 127, అంధేరి కుర్లా రోడ్, విలేజ్ చాకల, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059
ముంబయి-400059 |టెలిఫోన్: +912267875300 |ఫ్యాక్స్: +91 2267875334 |
www.SBFC.com | కార్పోరేట్ ఐడెంటిటీ నెంబర్ : U67190MH2008PTC178270

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల వేలం దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద 31 డిసెంబర్, 2023న ఉ.10.30గం.లకు ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్‌చే నిర్వహించబడును. మా వివిధ ఖాతాదారులు వారి బకాయిలను చెల్లించుటలో విఫలం చెందినందున, వారి ఋణ ఖాతాలకు చెందిన బంగారు ఆభరణాలు వేయబడును. వేలంకు సంబంధించిన మా నోటీసులు ఈ ఋణగ్రహీతలకు సక్రమంగా జారీచేయబడినవి. వివిధ ఖాతాదారుల కొరకు కస్టమర్ ఐడి యొక్క అన్ని లింక్‌చేయబడిన ఖాతాలకు చెందిన వేలంవేయబడు బంగారు ఆభరణాల వివరాలు దిగువ పేర్కొన్న బ్రాంచ్ వివరాలతో కలవు.

హైదరాబాద్ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, నెం.1-8-160/8, 1వ అంతస్తు, అన్నపూర్ణ హోటల్ ప్రక్కన, మండి లేన్, ప్రెండర్‌ఘస్ట్ రోడ్, సికింద్రాబాద్-500003, తెలంగాణ. AP00010335,AP00013058,AP00013232,AP00014625,AP00027495,AP00041201,AP00077376, AP00078707,AP00086347,AP00105578,AP00121906,AP00137287,AP00155319,AP00181369,AP00181392,AP00182915,AP00182916,AP00195261,AP00195900,AP00198819,AP00208571,AP00210406,AP00210684,AP00245507,AP00301024,AP00301603,AP00309751,AP00312237,AP00319475,AP00328261,AP00335498,AP00338654,AP00339794,AP00341598,

చందానగర్ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్, బిల్డింగ్ నెం.5-1, 1వ అంతస్తు, గాంధీ విగ్రహం లేన్ దగ్గర, చందానగర్ AP00007781,AP00013058,AP00013232,AP00105578,AP00155319,AP00195261,AP00195900,AP00328261, AP00347575,AP00358109,AP00391365,AP00401166,AP00413230,AP00413595,AP00413906,AP00416242,AP00420816,AP00421479,AP00424684,AP00447648,AP00454994,AP00494913,AP00508523,AP00516140,AP00548282,AP00548687,AP00549140,AP00549914,AP00557267

దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, 16-2-741/15, ప్లాట్ నెం.51, ఆంధ్రాబ్యాంక్ కాలనీ, కోనార్క్ దయాగ్నస్టిక్ సెంటర్ దగ్గర, ఎస్‌బిఐ పైన, 1వ అంతస్తు, దిల్‌సుఖ్‌నగర్-500060. AP00339794,AP00366571,AP00407091,AP00413898,AP00418746, AP00421875,AP00422495,AP00423065,AP00431394,AP00443419, Ap00459126,AP00512487,AP00514147,AP00530200,AP00532241,AP00540279,AP00541871,AP00559508,AP00560292

కూకట్‌పల్లి బ్రాంచ్ చిరునామా: ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, ఇ.నెం.59 5/12, 3వ ఫేజ్, సత్య కాంప్లెక్స్, 2వ అంతస్తు, మోర్ సూపర్‌మార్కెట్ ఎదురుగా, జెఎన్‌టియు-హైటెక్‌సిటీ రోడ్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి-500072. Ap00027495, Ap00078707,Ap00137287, AP00181369,AP00210406,AP00210684,AP00245507,AP00319475,AP00339297,AP00356870,AP00398140, AP00421446,AP00423564,AP00490791,AP00498036,AP00547956,AP00555557,AP00555986,AP00556324,AP00558787,Ap00577433

సికింద్రాబాద్ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.1-8-160/8/1, 1వ అంతస్తు, అన్నపూర్ణ హోటల్ ప్రక్కన, పిజి రోడ్, ప్యారడైస్, సికింద్రాబాద్-500003. AP00014625,AP00038735,AP00208571,AP00323986,AP00371082,AP00398048, AP00399656,AP00413439,AP00413549,AP00432144,AP00432947,AP00447204,AP00447918,AP00457586,AP00458220,AP00495886,AP00502375,AP00527285,AP00527850,AP00529636,AP00542992,AP00550974,AP00556595,AP00559496,AP00577524

మరిన్ని వివరాల కోసం, దయచేసి ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ వారిని సంప్రదించండి, సంప్రదించాల్సిన నెంబర్లు: 18001028012
(ఏదేని ముందస్తు నోటీసు లేకుండా వేలం వేయబడు ఖాతా నెంబర్లు మార్చువేయు &/ వేలంను వాయిదావేయు/ రద్దుచేయు అధికారం ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్‌కు ఉంది.)

---

homefirst We'll take you home

Home First Finance Company India Limited,
CIN: L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

ప్రయివేట్ ఒప్పందం ద్వారా విక్రయం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ద్వారా విక్రయ ప్రకటన (రూల్ 8(6) ప్రకారం నోటీసు)
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న సంతకందారు మరియు హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (హోమ్ ఫస్ట్) యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న షెడ్యూల్‌తో కూడిన ఆస్తిని పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13(4) ప్రకారం బకాయిలను రాబట్టుకునేందుకు వీలుగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు,దయచేసి మా ద్వారా పంపబడిన దిగువ నోటీసు రిఫర్ చేయండి, దీనిలో రిజర్వ్ ధర పేర్కొంటూ వార్తాపత్రికలో వేలం ప్రకటనను ప్రచురించడం జరిగింది.
దిగువ పేర్కొన్న తేదీలో వేలం నిర్వహణ అని ప్రకటించబడింది. వేలంలో పాల్గొనేందుకు ఏ బిడ్డర్ కూడా ముందుకు రాకపోవడంతో వేలం విజయవంతం కాలేదు.
ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిని/ఆస్తులను ప్రయివేట్ ట్రీటీ ద్వారా, బకాయిలను రాబట్టుకునే క్రమంలో పొందుపర్చిన షరతులు మరియు నిబంధనలకు అనుగుణంగా సదరు సెక్యూర్డ్ ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏది ఏలా ఉందో అలాగే" ప్రాతిపదికన విక్రయించనున్నారు. పైన పేర్కొన్న సదరు యాక్ట్ ప్రకారం మరియు నిబంధనలకు అనుగుణంగా కంపెనీకి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలని కోరుతూ ప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి 15రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరడమైనది ఒకవేళ బకాయిలను తిరిగి చెల్లించలేకపోయినట్లయితే ఆస్తులను దిగువ పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం బకాయిలను రాబట్టుకునే ఉద్దేశంతో విక్రయించడం జరుగుతుంది. కంపెనీకి ఉన్న హక్కులను సద్వినియోగం చేసుకుంటే ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా చట్టబద్ధంగా ఈ నోటీసు జారీ చేయడమైనది. ఆసక్తి ఉన్న పార్టీలు దయచేసి అధీకృత అధికారిని పూర్తి వివరాల కోసం/ సందేహాల నివృత్తి కోసం సంప్రదించాల్సిందిగా వారి యొక్క ఆఫర్లను సమర్పించాల్సిందిగా కోరడమైనది. సర్ఫేసి యాక్ట్/రూల్స్‌లోని నిబంధనలకు అనుగుణంగా విక్రయం నిర్వహించబడును.

క్ర. సం.	అకౌంట్ పేరు/ హామీదారుల పేరు	ఆస్తి వివరాలు/ ఆస్తి యజమాని	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి ఉన్న మొత్తం (రూ.ల్లో)	సేల్ నోటీసు తేది	వార్తా పత్రిక	ఇ-వేలం తేదీ	రిజర్వ్ ధర (రూ.ల్లో)	అధీకృత అధికారి నెంబర్
1.	కంద్రేకుల నరేష్ కుమార్, కంద్రేగుల జ్యోతి శ్రీ	ఫ్లాట్ నెం.409, నాలుగో అంతస్తు, ఇంటి నెం.05-516/జి 409, బ్లాక్ నెం.జి,"గార్డెనియా" అపార్ట్‌మెంట్, బ్లాక్ నెం.6, ఎస్ఆర్ నాయక్ నగర్, అపురూప కాలనీ ఎదురుగా, జీడిమెట్ల, హైదరాబాద్, తెలంగాణ-500050.	17,88,421	23-11-2023	ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ + నవ తెలంగాణ (ఇంగ్లీష్+ తెలుగు)	25-12-2023	25,20,000	9590480471

సర్ఫేసి యాక్ట్,2002లోని చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం 15 రోజుల సేల్ నోటీసు
ఋణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా బకాయి ఉన్న అసలు మరియు వడ్డీ, ఇతర ఖర్చులు, వ్యయాలతో పాటు కలుపుకొని మొత్తాన్ని ప్రకటన తేదీ నుంచి 15 రోజుల్లోపు చెల్లించాల్సి ఉంటుంది, లేని యెడల పైన పేర్కొన్న ఆస్తి వేలం ద్వారా బకాయిలను రాబట్టుకునేందుకు వేలం వేయబడును లేదా విక్రయించబడును మరియు వడ్డీ, కాస్ట్స్‌తో పాటుగా రికవర్ చేయబడును.

తేది:27-12-2023
ప్రదేశం: హైదరాబాద్
సం/-అధీకృత అధికారి
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

---

pnb Together for the better (A Government of India Undertaking)

సర్కిల్ శాస్త్ర-సికింద్రాబాద్ సర్కిల్ ఆఫీస్
రెండో అంతస్తు, మహర్షి హౌస్, రోడ్ నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
ఫోన్ నెం.23147032, 23147052. ఇ-మెయిల్: CS8313@PNB.CO.IN

స్థిరాస్తుల విక్రయం కోసం సేల్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు దీనితో పాటు చదవదగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల యొక్క విక్రయానికి సంబంధించి ఇ-వేలం ద్వారా విక్రయ నోటీసు

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి సాధారణంగా మరియు ఋణగ్రహీత/లు) మరియు హామీదారుడు/లు)కు ప్రత్యేకించి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తనఖాపెట్టిన/ఛార్జ్ చేయబడినటువంటి దిగువ పేర్కొన్నటువంటి స్థిరాస్తిని దిగువ పేర్కొన్న అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ బకాయిలు చెల్లించని కారణంగా నిర్మాణాత్మకంగా/భౌతికంగా/లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు సెక్యూర్డ్ ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏది ఎలా ఉందో అలాగే" మరియు "ఏదైమేతే అది అలాగే " ప్రాతిపదికన దిగువ కాలపట్టికలో పొందుపర్చిన విధంగా బ్యాంక్‌కు/సెక్యూర్డ్ క్రెడిటార్లకు ఋణగ్రహీత/లు)/ హామీదారుడు/లు)నుంచి బకాయిలను రాబట్టుకునేందుకు విక్రయించనున్నారు. రిజర్వ్ ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొన్న కాలపట్టికలో సంబంధిత ఆస్తులకు సంబంధించి పేర్కొనబడినవి.

సెక్యూర్డ్ ఆస్తుల యొక్క షెడ్యూల్ :

క్ర. సం.	బ్రాంచ్ పేరు అకౌంట్ పేరు ఋణగ్రహీత/హామీదారుల యొక్క పేరు & చిరునామా	స్థిరాస్తుల యొక్క వివరణ తనఖాపెట్టిన ఆస్తి/యజమాని పేరు / (తనఖాపెట్టినవారి ఆస్తి/ఆస్తులు)	ఎ)సర్ఫేసి యాక్ట్ 2002 ప్రకారం సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీస్ తేది బి)బకాయి ఉన్న మొత్తం సి)సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(4) ప్రకారం స్వాధీనతా ప్రకటన తేది డి)స్వాధీనతా స్వభావం లాంఛనప్రాయంగా/ భౌతికంగా/నిర్మాణాత్మకంగా	ఎ) రిజర్వ్ ధర బి) ఇఎండి సి) బిడ్ పెంపు మొత్తం	ఇ-వేలం తేది మరియు సమయం	సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తాకట్టుపెట్టిన వాటి యొక్క వివరాలు
1.	ఎంజి రోడ్డు, సికింద్రాబాద్ (ఎస్ఓఎల్ ఐడి:363100) ఋణగ్రహీత: కోట్ల శ్రీనివాస్ గౌడ్, సహ-ఋణగ్రహీత: శ్రీమతి కోట్ల సంధ్యా, 5-1-69, రామ్‌పల్లి, కీసర మండలం, రామ్‌పల్లి, రంగారెడ్డి, కీసర, హైదరాబాద్-501301.	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.80 పార్ట్ (పడమటి భాగం) రెసిడెన్షియల్ నివాసం, సర్వే నెంబర్లు 395,396, 397 మరియు 398, విస్తీర్ణం 100చ.గ. లేదా 83.6చ.మీ. మొత్తం నిర్మిత విస్తీర్ణం 1700చ.అ. సేల్ డీడ్ ప్రకారం పేర్కొనబడింది (గ్రౌండ్ ఫ్లోర్ 850 చ.అ.+మొదటి అంతస్తు 850చ.అ.) శ్రీనివాస నగర్, రామ్‌పల్లి గ్రామం& జిపి, కీసర మండలం, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.7, దక్షిణం:25' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.80భాగం, తూర్పు భాగం, పడమర: ప్లాట్ నెం.79, సదరు ఆస్తి శ్రీ కోట్ల శ్రీనివాస్ గౌడ్, తండ్రి: శ్రీ కె.సోమయ్య గౌడ్ పేరిట ఉన్నది.	ఎ) 29-09-2022 బి) రూ.32,00,930.09పై. దీనితో పాటుగా వర్తింపదగిన భవిష్య వడ్డీ & వ్యయాలను కలుపుకొని సి) 28-11-2022 డి) లాంఛనప్రాయంగా స్వాధీనం	A) Rs.54,46,800/-* B) Rs. 5,44,700/- C) Rs. 50,000/- ఒక నాచ్ కంటే అధికంగా బిడ్డింగ్ ప్రారంభించాలి	18-01-2024 ఉదయం గం.11-00 నుంచి సాయంత్రం గం.4-00 వరకు	అధీకృత అధికారి వద్ద అలాంటి సమాచారం లేదు. బిడ్డింగ్‌లో పాల్గొనే ముందు బిడ్డర్లు స్వతంత్రంగా వివరాలను తెలుసుకోవాలి.

ఇ-వేలం ద్వారా విక్రయానికి సంబంధించి షరతులు మరియు నిబంధనలు :
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని షరతులు మరియు నిబంధనలకు అనుగుణంగా విక్రయానికి సంబంధించి దిగువ ప్రకారంగా షరతులు ఉంటాయి. 1) ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏది ఏలా ఉందో అలాగే" మరియు "ఏదైమేతే అది అలాగే " ప్రాతిపదికన విక్రయించబడును. 2) అధీకృత అధికారికి ఉన్న పరిజ్ఞానం మేరకు పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరాలకు సంబంధించి షెడ్యూల్ పేర్కొనబడినది, ఒకవేళ దీనికి సంబంధించి ఎలాంటి తప్పులు, అక్షరదోషాలతో కూడిన స్టేట్‌మెంట్, ఒమిషన్స్‌కు ఉన్నట్లయితే దీనికి అధీకృత అధికారి బాధ్యులు కాదనే విషయాన్ని గమనించాలి. 3) 18-01-2024 తేదీన ఇ-వేలం ద్వారా విక్రయం కోసం పాల్గొనే బిడ్డర్లంతా దిగువ సంతకందారు ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా వేలంలో పాల్గొనేందుకు దిగువ పేర్కొన్న వెబ్‌లింక్‌ను యాక్సెస్ చేయాల్సి ఉంటుంది. http://www.mstcecommerce.com
4) విక్రయం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కోసం దయచేసి www.pnbindia.in, www.mstcecommerce.com వద్ద సంప్రదించాల్సి ఉంటుంది.

తేది:27-12-2023
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్
సెక్యూర్డ్ క్రెడిటార్

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2022 లోని నిబంధనల ప్రకారం రూల్ 9(1) మరియు రూల్ 8(6) ప్రకారం 15/30 రోజుల విక్రయ నోటీసు ద్వారా ప్రకటన

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

బుధవారం 27-12-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 356 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50



న్యాయ వ్యవస్థకు

గ్రహణం

భర్తీ కాని వేలాది పోస్టులు

- పనిభారంతో కుదేలు
- మహిళా ప్రాతినిధ్యం అంతంతే
- మౌలిక సదుపాయాలకూ కొరతే

జైలులో డిటెన్యూలుగా ఉన్న వారు తమ కేసు ఎప్పుడు ట్రయల్ కోర్టులో విచారణకు వస్తుందా అని దశాబ్ద కాలానికి పైగా చకోర పక్షుల మాదిరిగా ఎదురు చూస్తున్నారు. సివిల్ కోర్టులో 30-40 సంవత్సరాల నుండి అపరిష్కృతంగా ఉన్న ఆస్తి వివాదానికి ఎప్పుడు మోక్షం వస్తుందా అని వృద్ధులు ఆశగా ఎదురు చూస్తున్నారు. న్యాయస్థానాలలో చోటుచేసుకుంటున్న ఈ అసాధారణ జాప్యానికి అనేక కారణాలు కన్పిస్తున్నాయి.

వివరాలు 14లో



మతం వ్యక్తిగతం...

మత విశ్వాసాలను గౌరవిస్తాం | మత రాజకీయాలను వ్యతిరేకిస్తాం

- మతపరమైన వేడుకను ప్రభుత్వ కార్యక్రమంగా మార్చడం రాజ్యాంగ విరుద్ధం వివరాలు 5లో
- అయోధ్య ఆహ్వానానికి నో : సీపీఐ (ఎం)

అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి ఆహ్వానం అందింది. అయితే ఆయన ఆ కార్యక్రమానికి హాజరు కావటంలేదు.



నా అవార్డూ

ఇచ్చేస్తా..

ఖేల్ రత్న.. అర్జున పతకాలు వద్దు

- అవార్డులంటేనే అసహ్యం కలుగుతోంది : రెజ్లర్ వినేశ్ ఫోగట్

నిన్న రెజ్లర్ బజరంగ్ పునియా తన పద్మశ్రీ అవార్డు వెనక్కి ఇచ్చేశారు..ఇప్పుడు వినేశ్ ఫోగట్ కూడా అవార్డులను ఇచ్చేస్తానంటూ ప్రకటన చేశారు.

వివరాలు 6లో

హామీలు

నెరవేర్చండి..

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వండి

ప్రధాని మోడీకి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తి

- విభజన హామీలు, పెండింగ్ నిధుల విడుదల, కేంద్ర ఆర్థిక సహకారం పై చర్చ
- శాఖల వారీగా వినతులు..



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టం-2014 ప్రకారం... రెండు రాష్ట్రాల్లోనూ ఒక్కో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. అందుకనుగుణంగా ఏపీలో పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించినట్టు... తెలంగాణలోనూ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరారు. మంగళవారం మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి, ఆర్థిక శాఖ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు లు ఢిల్లీ చేరుకున్నారు. అనంతరం సాయంత్రం 4:30 నిమిషాలకు ఢిల్లీ లోక్ కళ్యాణ్‌మార్గ్ లోని ప్రధాని నివాసంలో మోడీని సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన దాదాపు 15 అంశాలపై ప్రధానికి వినతి పత్రాలు సమర్పించారు. దాదాపు 40 నిమిషాల పాటు సాగిన ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక అంశాలు, పెండింగ్ బకాయిలు, విభజన హామీలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రూపాల్లో రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన దాదాపు రూ. 6, 283 కోట్లను వెంటనే రిలీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం నుంచి పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలపై ప్రధాని మోడీతో చర్చించినట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శాఖల వారీగా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అనుమతులు, హామీలపై వినతులు ఇచ్చినట్టు వెల్లడించారు.

పారిశ్రామిక అభివృద్ధికి సహకరిస్తాం

ఫాక్స్‌కాన్ ప్రతినిధి బృందంతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ వివరాలు 13లో

ప్రధాని దృష్టికి తీసుకెళ్లిన అంశాలు...

- రాష్ట్రంలో 14 రోడ్లను నేషనల్ హైవేలుగా అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి. ఇందులో కేవలం రెండింటికే ఆమోదం లభించగా... మిగతా 12 రహదారుల అప్‌గ్రేడ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి
- ములుగు కేంద్రంగా ఏర్పాటు అవుతోన్న సమ్మక్క-సారక్క ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీ లో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు అనుమతి ఇవ్వాలి.
- ఏపీ పునర్విభజన చట్టం-2014 లోపేర్కొన్నట్టు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉక్కు కర్మాగారం (బయ్యారం స్టీల్ ప్లాంట్) ఏర్పాటు చేయాలి. అలాగే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సి ఉండగా... పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది. దానికి అదనంగా విభజన చట్టంలో ఇచ్చిన హామీ ప్రకారం కోచ్ ఫ్యాక్టరీ నీ ఏర్పాటు చేయాలి.
- 2010లో అప్పటి కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌కు ప్రకటించిన వాటిని సత్వరమే పునరుద్ధరించాలి
- పీఎం మిత్ర కింద గుర్తించిన ఏడు మెగా జౌళి పార్కుల్లో వరంగల్‌లోని కాకతీయ మెగా జౌళి పార్కును బ్రౌన్ ఫీల్డ్ పార్కుగా ప్రకటించాలి. అలాగే ఈ ప్రాజెక్ట్ కు రావల్సినన్ని నిధులు రానందున వెంటనే దానిని గ్రీన్‌ఫీల్డ్‌లోకి మార్చాలి.
- ప్రతి రాష్ట్రానికి ఐఐఎం మంజూరు చేయాలనే ప్రతిపాదన ఆధారంగా... హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలి. ఇందుకు కావాల్సిన స్థలం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.
- ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న రెండు సైనిక స్కూల్స్ రాష్ట్ర విభజనతో ఏపీకి వెళ్లిపోయాయి. అందువల్ల తెలంగాణలో కొత్తగా సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో సైనిక స్కూల్ ఏర్పాటు చేయాలి.
- దేశ డిఫెన్స్ రంగానికి సంబంధించిన హెడ్ ఆఫీసులు అన్ని ప్రాంతాల్లో ఉన్నా... దక్షిణాదిలో లేనందున పుణెలో ఉన్న హెడ్ ఆఫీసును సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు తరలించాలి.
- ఏపీ పునర్విభజన చట్టం 9వ షెడ్యూల్‌లోని ప్రభుత్వ సంస్థల విభజన, 10 షెడ్యూల్‌లోని సంస్థల అంశాలను పరిష్కరించాలి. ఢిల్లీలోని ఉమ్మడి ఏపీ/తెలంగాణ భవన్ విభజనకు సహకరించాలి.

ఆర్థిక అరాచకాన్ని

సృష్టించారు

- బీఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో విధ్వంసం : డిప్యూటీ సీఎం భట్టి



పదేండ్ల పాలనలో గత బీఆర్ఎస్ సర్కార్ ఆర్థిక అరాచకాన్ని సృష్టించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని ఆర్థిక వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందని ఫైర్ అయ్యారు.తాహతుకు మించి అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రంపై పెనుభారం మోపిందని ...13లో

మీ-సేవ..బతుక్కి లేదు భరోసా..

అర్థాకలితో ఉద్యోగులు

- పెరగని జీతాలు-తీరని వెతలు
- పీఎఫ్ ఎగ్గొట్టిన ఏజెన్సీ
- 'గ్యారంటీలు, కొత్త రేషన్‌కార్డులు' అంటూ సర్కారు హల్‌చల్
- పని ఒత్తిడితో పరేషాన్
- దళారీ వ్యవస్థతో శ్రమదోపిడీ



ఎస్ఎస్ఆర్ శాస్త్రి

ఊళ్లో వాళ్లంతా తమ సమస్యల పరిష్కారం కోసం 'మీ-సేవ' కేంద్రాలకు వెళ్తారు. జనన, మరణ, ఆదాయ, నివాస, కుల ధృవీకరణ పత్రాలు, ఆధార్, ధరణి, ఓటర్ గుర్తింపు సహా 1,500 రకాల సేవలు ఇక్కడే లభిస్తాయి. నిత్యం దరఖాస్తుదారులతో కిటకిటలాడుతూ ఉంటాయి. వీరందరికీ ఓపిగ్గా సేవలు అందించే 'మీ-సేవ' ఉద్యోగుల కష్టాన్ని పట్టించుకొనే దిక్కు మాత్రం కనుచూపు మేరలో కనిపించట్లేదు. ఈ కేంద్రాల్లోని ఉద్యోగులు 20 ఏండ్లకు పైగా ఇక్కడే పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థ కావడంతో, ఈరోజు కాకుంటే రేపైనా తమ బతుకులు మారకపోతాయా... అనే ఆశతో కాలాన్ని నెట్టుకొస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వారి ఆశను ఆసరా చేసుకొని శ్రమదోపిడీకి పాల్పడుతున్నది. వారి సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోవట్లేదు. ప్రభుత్వానికి వచ్చే సింహభాగం ఆదాయాన్ని ప్రజల నుంచి వసూలు చేసి, సర్కారు ఖజానాకు జమచేసేది ఇక్కడి ఉద్యోగులే. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మీ-సేవా కేంద్రంలో 20 ఏండ్లుగా ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి జీతం కేవలం రూ.13 వేలు మాత్రమే. రాష్ట్రంలోని ...6లో



సీఎం సారూ..

మా గోస వినండి

- మహిళా ఉద్యోగులకు అండగా నిలవండి : రాష్ట్ర స్పౌజ్ ఫోరం బాధ్యుల విజ్ఞప్తి
- ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేత

వివరాలు 13లో

న్యూ ఇయర్ వేడుకల వేళ ..

కరోనా విజృంభణ

న్యూఢిల్లీ : ఓ వైపు న్యూఇయర్ వేడుకల కోసం ప్రజలు సిద్ధమవుతుండగా .. పెరుగుతున్న కరోనా కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో అత్యధిక కేసులు నమోదువుతున్నాయి. దేశంలో అత్యధికంగా 34 కేసులు గోవాలో నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆదివారం వరకు దేశంలో మొత్తం 63 జెఎన్-1 సబ్ వేరియంట్ కేసులు రికార్డయ్యాయి. మహారాష్ట్రలో 9, ...13లో





ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా..

ఆరు గ్యారంటీల అమలు

ప్రజాపాలనకు ప్రణాళిక రూపొందించాలి

- అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి
- కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపడతాం : పలు జిల్లాల్లో ప్రజాపాలనపై సమీక్షలో మంత్రులు

నవతెలంగాణ-విలేకరులు

పేద ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా, ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందజేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందుకు ఆరు గ్యారంటీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి స్పష్టంచేశారు. మంగళవారం ఉమ్మడి ఖమ్మం, నిజామాబాద్, వరంగల్ జిల్లాల కలెక్టరేట్‌లలో నిర్వహించిన ప్రజాపాలన సన్నాహక సమావేశానికి మంత్రులు హాజరై మాట్లాడారు. ఇందులో భాగంగా ఖమ్మం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా పాలన సన్నాహక సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల అధికారులతో పాటు మంత్రి, జిల్లా ఇన్‌చార్జి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రులు తుమ్మల, పొంగులేటి పాల్గొని మాట్లాడారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమ అమలుకు ...13లో

బీఆర్ఎస్ దారెటు..?

బీజేపీ చెంతకేనా...?

- ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు, పార్లమెంటులో పరిణామాలే సాక్ష్యమంటున్న విశ్లేషకులు
- గమ్మున గులాబీ పెద్దలు



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), భారతీయ జనతా పార్టీ (బీజేపీ)... ఈ రెండు పార్టీలూ ఒకటేనంటూ మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచారం చేసింది. వీటిలో ఒక పార్టీకి ఓటేస్తే మరో దానికి వేసినట్టేనని పీసీసీ అధ్యక్షుడి హోదాలో నేటి సీఎం రేవంత్‌రెడ్డి అనేక బహిరంగ సభల్లో చెప్పారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ఆ విధంగా తప్పుడు ప్రచారం చేస్తోందంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు అప్పట్లో కొట్టి పారేసినా... తాజా పరిణామాలు మాత్రం అదే నిజమని రుజువు చేసేలా ఉన్నాయి. ఇటీవల పార్లమెంటులో పొగబాంబు సంఘటన, భద్రతా వైఫల్యంపై ప్రతిపక్షాల నిరసన, ఆపైన 146 మంది ఎంపీల బహిష్కరణ మొదలైన ఘటనలు దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించగా... ఈ మొత్తం వ్యవహారంలో బీఆర్ఎస్ ఉనికే కనిపించలేదు. ఆ పార్టీ ఎంపీలంతా ఎంతమాత్రమూ స్పందించకుండా మౌనం దాల్చటం, సోమవారం ఎమ్మెల్సీ కవిత బీజేపీ నాయకురాలి అవతారమెత్తినట్టుగా సనాతన ధర్మం గురించి మాట్లాడటం చూస్తే బీఆర్ఎస్, బీజేపీ 'పవిత్ర బంధం' నిజమేనని అనిపించేలా ఉన్నాయి.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత తొమ్మిదిన్నరేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ఏనాడూ మోడీ సర్కార్ విధానాలపై నికరంగా పోరాడింది లేదు. రాష్ట్రాల హక్కులను బీజేపీ హరించి వేస్తున్నా. నిధులు, గ్రాంట్లు, సహాయాల విషయంలో కేంద్రం సహాయ నిరాకరణ చేస్తున్నా గులాబీ పార్టీ పేపరు ప్రకటనలకే పరిమితమైంది తప్ప అంతకుమించి స్పందించిన దాఖలాల్లేవు. తెలంగాణ వచ్చిన కొత్తలో 'మనది కొత్త రాష్ట్రం, ఇది అభివృద్ధి చెందాలంటే కేంద్రంతో సఖ్యతగా ఉండాలి. అందువల్ల మోడీ సర్కార్‌తో మేం సయోధ్యగానే ఉంటాం...' అని మాజీ సీఎం కేసీఆర్ పలుమార్లు చెప్పారు. ఇది తమ రాజకీయ వ్యూహమంటూ ఆయన అభివర్ణించారు. రాష్ట్రానికి రావాల్సిన బకాయిల విషయంలో మీరెందుకు గట్టిగా పోరాడటం లేదంటూ ఓ మంత్రిని అడిగితే...'అయితే మమ్మల్ని కేంద్రంపై బాంబులేయమంటారా..?' అంటూ ఆయన వ్యాఖ్యానించటం గమనార్హం. 'మేం అధికారంలో ఉన్నాం. అందువల్ల ప్రతిపక్షాల మాదిరిగా గల్లీల్లో ధర్నాలు చేయలేం...' అంటూ సదరు మంత్రి (ఇప్పుడు మాజీ అయ్యారు) పాత్రికేయులకు సమాధానం చెప్పారు. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో ఎప్పట్నుంచో 'బీజేపీ, బీఆర్ఎస్ ఫెవికాల్ బంధం' గురించి చర్చోపచర్చలు కొనసాగాయి. గులాబీ పార్టీ ఇలాంటి వాటిని కొట్టి పారేస్తూనే కమలం పార్టీతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వస్తోందనే విమర్శలూ వెల్లువెత్తాయి. ఈ ఎపిసోడ్ మధ్యలో కమలం పార్టీ మునుగోడు ఉప ఎన్నికలు తెచ్చి తన అధికారానికి ఎసరు పెట్టటంతో కారు పార్టీ... ఒక్కసారిగా కమలానికి వ్యతిరేకమైనట్టు కనిపించింది. ఆ ఎన్నికల్లో విజయం అనంతరం కథ మళ్లీ మొదటికొచ్చింది. కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తర్వాత...బీఆర్ఎస్ హస్తం పార్టీని తన ప్రధాన శత్రువుగా చెప్పుకుంది. ఇప్పుడు ఆ పార్టీ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవటంతో రాజకీయ కారణాలు, వ్యక్తిగత ప్రయోజనాల రీత్యా బీఆర్ఎస్ మళ్లీ బీజేపీకి మరింత దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తోందనే వాదనలు వినిపిస్తున్నాయి. తాజాగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత... కాంగ్రెస్ హిందూ వ్యతిరేక ధోరణిని అవలంభిస్తోందంటూ వ్యాఖ్యానించటం, సనాతన ధర్మాని తప్పుబడుతూ డీఎంకే నాయకులు మాట్లాడిన ...13లో

రైతుబంధు కోసం

ఎదురు చూపులు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

యాసంగి సీజన్ ప్రారంభమైంది. ఆరుతడి పంటలకు రైతులు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో కొత్తగా కొలువుదీరిన రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు పథకం కింద ఈనెల 15 నుంచి రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడం మొదలు పెట్టింది. రెండు, మూడు రోజులు మాత్రమే ఆ నిధులు వచ్చాయి. ఆ తర్వాత ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదని రైతులు చెబుతున్నారు. దీంతో పెట్టుబడి సాయం కోసం వారు ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులకు రైతుబంధు వస్తోంది. అందులో ఎకరాలోపు ఉన్న 22 లక్షల మంది రైతులకు ఇప్పటివరకు రూ. 604 కోట్లు సర్కారు విడుదల చేసింది. పావు, అర, ముప్పావు ఎకరా ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు పడ్డాయి. ఆ తర్వాత డబ్బులు పడటం ఆగిపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. మరో 48 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,600 కోట్లు జమ కావాల్సి ఉన్నది. కానీ ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేకపోవడంతో ఖాతాల్లో జమ ఆలస్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం రైతు బంధు కోసం రైతులు వ్యవసాయ విస్తరణాధికారులను (ఏఈవో) అడుగుతూనే ఉన్నారు. 2018 ఎన్నికల సమయంలో తప్ప ప్రతియేటా డిసెంబర్ 25 నుంచి రైతు బంధు జమ చేస్తున్న విషయం ...13లో

సంపాదకీయం

కమిటీ రద్దుతోనే సరికాదు

భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యుఎఫ్ఐ) నూతన కార్యవర్గాన్ని రద్దు చేస్తూ క్రీడల మంత్రిత్వశాఖ ఆదివారం నిర్ణయం తీసుకుంది. ఫెడరేషన్ నియంత్రణ, నిర్వహణల కోసం తాత్కాలిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని భారత ఒలింపిక్ అసోసియేషన్ (ఐఒఎ)ను కోరింది. మోడీ ప్రభుత్వ ఈ చర్య వెనుక మహిళా రెజ్లర్లు దాదాపు ఏడాది కాలంగా నిర్వహిస్తున్న ఆందోళల ప్రభావం ఉంది. రెజ్లర్ల

రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలపై ఐఒఎ అధ్య క్షురాలు పిటి. ఉష, దిగ్గజ అథ్లెట్ల కమిషన్ స్పందన ప్రారంభంలో పేలవంగా ఉంది. కమిటీ రద్దుతోనే కేంద్ర ప్రభుత్వ పాత్ర ముగిసిపోలేదు. లైంగిక వేధింపుల ఆరోపణలెదుర్కొంటున్న బ్రిజ్‌భూషణ్, ఇతరులపై నిష్పక్ష పాతంగా దర్యాప్తు జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే మహిళా క్రీడాకారులకు కాస్తంత భరోసా.

ఉద్యమానికి వివిధ వర్గాల నుంచి లభిస్తున్న విశాల మద్దతును బీజేపీ గ్రహించినట్టుంది. దగ్గరలోనే సార్వత్రిక ఎన్నికలున్న దృష్ట్యా కమిటీ రద్దు నష్ట నివారణ కోసం చేపట్టిన చర్య కింద భావించాలి. రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలుండగా, గురువారం నిర్వహించిన ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నికల్లో ఆయనకు అత్యంత విధే యుడు, వ్యాపార భాగస్వామి, కరడు గట్టిన ఆర్ఎస్ఎస్ నాయకుడూ అయిన సంజయ్‌సింగ్ నూతన అధ్యక్షుడయ్యారు. కమిటీలోని 15 స్థానాల్లో 13 బ్రిజ్ భూషణ్ సహచరులకే దక్కాయి. ఈ పరిణామంపై



స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగట్ మీడియా ముఖంగా కన్నీరు పెట్టుకున్నారు. ప్రముఖ రెజ్లర్ సాక్షి మాలిక్ రెజ్లింగ్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. బజరంగ్ పునియా, రవీందర్ సింగ్ యాదవ్ తమకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పద్మశ్రీ అవార్డులను తిరిగి ఇచ్చేస్తా మన్నారు. బహుశా, ఈ ఇబ్బందికర పరిస్థి తుల వల్లనే కేంద్రం నూతన కమిటీని రద్దు చేసి ఉంటుంది. కమిటీ రద్దుకు క్రీడల మంత్రిత్వశాఖ ఉదహరించిన కారణాలు నామమాత్రమే.

బీజేపీ ఎంపీ, డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షునిగా ఉన్న బ్రిజ్ భూషణ్, కోచ్‌లు మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఒలింపిక్ పతక విజేతలైన సాక్షి మాలిక్, బజరంగ్ పునియా, ఫోగట్‌లు నిరసించారు. 2023 జనవరి 18 నుంచి ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద అథ్లెట్లతో కలిసి నెలల పర్యంతం బైఠా యించి ఆందోళన చేశారు. అయిన ప్పటికీ మోడీ ప్రభుత్వంలో ఉలుకు పలుకు లేదు. మే 28న నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవం వద్దకు వెళ్లి తమ గోడు వినిపించేందుకు ప్రయత్నించగా మోడీ ప్రభుత్వం నిర్దాక్షిణంగా పోలీసులతో అడ్డుకుంది. పతకాలు సాధించి దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసిన క్రీడా కారులపట్ల మోడీ సర్కారు వ్యవహరించిన కాఠిన్యం ఇది. దీన్నిబట్టి మహి ళలను చెరబట్టిన తమ పార్టీ ఎంపీని ఎంతగా వెనకేసుకొచ్చారో అర్థం చేసుకోవచ్చు. చివరికి సుప్రీం కోర్టు జోక్యం చేసుకున్న తర్వాతనే ఢిల్లీ పోలీసులు బ్రిజ్‌భూషణ్‌పై అభియోగాలతో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసి నెలలవుతున్నా సరైన దర్యాప్తు లేదు, చర్యలూ లేవు. ఈలోపే బ్రిజ్ భూషణ్ విధేయుడైన సంజయ్‌సింగ్, డబ్ల్యు ఎఫ్ఐ కొత్త అధ్యక్షుడు కావడం ఆందోళన చేస్తున్న రెజ్లర్లు ఎంతమాత్రమూ తట్టుకోలేకపోయారు.

వాస్తవానికి రెజ్లర్ల ఆందోళన సుదీర్ఘంగా సాగింది. తాము సాధించిన పతకాలను గంగానదిలో కలుపు తామనే వరకూ వెళ్లింది. బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకుంటామని మోడీ సర్కారు హామీ ఇవ్వడంతో ఆందోళనలను తాత్కాలికంగా విరమిం చారు. కాగా 2021 నుంచి డబ్ల్యుఎఫ్ఐ ఎన్నికలు పలు వివాదాల కారణంగా జరగలేదు. మొన్న ఎన్నికైందంటున్న కమిటీ రద్దయింది. కమిటీ రద్దుతోనే లైంగిక వేధింపుల ఆరోపణలు సమసిపోవు. నిందితులు పునీతులూ కారు. డబ్ల్యుఎఫ్ఐని సమూలంగా సంస్కరించి పునర్నిర్మించాలి. అసోసియే షన్లకు కీలక పదవుల్లో ఉన్న వారు, తమ స్థానాలను పదిల పర్చుకునేందుకు రాజకీయ నాయకుల ప్రాపకం కోసం వెంపర్లాడి తోటి క్రీడా కారులకు అన్యా యం తలపెట్టే దుశ్చర్యలు చోటు చేసుకోవడం విచారకరం. రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరో పణలపై ఐఒఎ అధ్య క్షురాలు పిటి. ఉష, దిగ్గజ అథ్లెట్ల కమిషన్ స్పందన ప్రారంభంలో పేలవంగా ఉంది. కమిటీ రద్దుతోనే కేంద్ర ప్రభుత్వ పాత్ర ముగిసిపోలేదు. లైంగిక వేధింపుల ఆరోపణలెదుర్కొంటున్న బ్రిజ్‌భూషణ్, ఇతరులపై నిష్పక్ష పాతంగా దర్యాప్తు జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే మహిళా క్రీడాకారులకు కాస్తంత భరోసా.

రష్యాపై పనిచేయని పశ్చిమ దేశాల ఆంక్షలు!

ఉక్రెయిన్ మీద రష్యా ప్రారంభించిన సైనిక చర్య మంగళవారం 671వ రోజులో ప్రవేశించింది. పరస్పర దాడులు కొనసాగుతూనే ఉన్నాయి.మేనెలలో బఖ్‌మట్ పట్టణాన్ని స్వాధీనం చేసుకున్న తరువాత మారింకా అనే మరో పట్టణాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రష్యా సోమవారం నాడు ప్రకటించింది. అబ్బే అలాంటిదేమీ లేదు, తమ సైనికులు ఇంకా అక్కడే ఉన్నారని ఉక్రెయిన్ మిలిటరీ అధికారి చెప్పాడు. తమ మీదకు వచ్చే క్షిపణులు, యుద్ధ విమానాలను కూల్చివేస్తున్నామని, విజయానికి చేరువలో ఉన్నామని జెలెన్‌స్కీ ప్రకటిస్తూనే ఉన్నాడు. కానీ తమ ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్న మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప అడుగు ముందుకు పడటం లేదు. పశ్చిమదేశాల కారణంగా సంక్షోభం మూడవ సంవత్సరంలో కూడా కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి.ఈ పోరులో ప్రత్యక్షంగా నిమగ్నమైన రష్యా–ఉక్రెయిన్లే కాదు ప్రపంచ దేశాలన్నీ అనేక విధాలుగా గుణపాఠాలు తీసుకుంటున్నాయి. ఇక ఆయుధ వ్యాపారులు, ఉత్పత్తిదారుల సంగతి చెప్పనవసరం లేదు. వాటిని ఎంత ఎక్కువగా అమ్ముకోవాలి, మరింతగా మారణకాండను సృష్టించేవిగా వాటిని ఎలా సానబట్టాలా అని చూస్తున్నాయి. ఉక్రెయిన్‌పై దాడిలో పట్టుకున్న లేదా ధ్వంసం చేసిన రష్యన్ టాంకులు, ఆయుధశకలాలను సేకరించి ఉత్పత్తిదారులకు అందచేసి పోటీగా రూపొందించే వాటిలో ఎలాంటి మార్పులు చేర్పులు చేయాలో పరిశీలించండని కోరుతున్నట్లు బ్రిటీష్ మిలిటరీ అధికారి వెల్లడించారు.దొరికిన ప్రత్యర్థుల ఆయుధాలు, వాహనాలను విశ్లేషించటం ప్రతిపోరులోనూ జరుగుతున్నదే. ఈ పోరులో డ్రోన్లతో దాడులు ఎలా చేయవచ్చో ప్రపంచం నేర్చుకుంటున్నది. ఉక్రెయిన్ సరిహద్దులకు ఆవల రష్యా తన వ్యూహాత్మక అంశాలను మరోసారి విశ్లేషించుకొనే విధంగా నాటో కూటమి దేశాల విస్తరణ పురికొల్పుతున్నది. కొత్త ఎత్తుగడలకు పుతిన్ తెరతీస్తాడు. అది ఒక్క రష్యాకే కాదు, ఐరోపా రక్షణ అంశాలను కూడా సమీక్షించాల్సిన అవసరాన్ని ముందుకు తెచ్చింది. కానీ అసలైన సమస్య ఎంతకాలం ఉక్రెయిన్ తట్టుకొని నిలబడుతుందనే ఆందోళన పశ్చిమ దేశాల్లో రోజురోజుకూ పెరుగుతోంది. రాజీకి సిద్ధమేగానీ రష్యా చేతిలోకి వెళ్లిన తమ ప్రాంతాల సంగతేమిటని జెలెన్‌స్కీ అడుగుతున్నాడు. ఒకటి కావాలంటే మరొకదాన్ని వదులుకోవాల్సి ఉంటుందని పరోక్షంగా అమెరికా సూచిస్తున్నట్లు వార్తలు. ఆ ప్రాంతాల గురించి మరిచిపోండి, పశ్చిమ దేశాలు ఎన్ని ఆంక్షలు పెట్టినా ఇంతకంటే జరిగే నష్టం మాకు ఉండడు, కావాలంటే రాజీ చర్చలకు నేను సిద్ధమే అని పుతిన్ చెబుతున్నాడు. ఇటు ఉక్రెయిన్ ఓడిపోయి, రష్యా మీద ఆంక్షలను ఎత్తివేసే పరిస్థితి వస్తే తమ పరువేంగాను అని నాటో కూటమి దేశాలు అనుకుంటున్నాయంటే అతిశయోక్తి కాదు. మరోవైపు పాలస్తీనా ప్రాంతమైన గాజాలో పరువు దక్కించుకొని బయటపడటం ఎలా అన్న సమస్య పశ్చిమదేశాలకు తలెత్తింది. మధ్య ప్రాచ్యపరిస్థితిని చూస్తే ఎప్పుడేమౌతుందో తెలియటం లేదు.



ఎం. కోటేశ్వరరావు

వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఫిన్లండ్, తరువాత స్వీడెన్ నాటోలో ప్రవేశించనున్నాయి. అంటే మరోవైపు నుంచి రష్యా సరిహద్దులకు నాటో మిలిటరీ, ఆయుధాలు చేరనున్నాయి. ఫిన్లండ్–రష్యా మధ్య 1,300 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. 2026 నాటికి ఎఫ్–35 ఐదవతరం యుద్ధ విమానాలను అది సమకూర్చుకోనుంది. అమెరికాలో ఎన్నికల కారణంగా అక్కడి నుంచి ఉక్రెయిన్‌కు వచ్చే సాయానికి అంతరాయం కలిగితే ఆ ఖర్చును తట్టుకొనేదెలా అని ఐరోపా దేశాలు తలలు పట్టుకుంటున్నాయి. వలసలను అనుమతించరాదంటూ మితవాద శక్తులు ప్రతి దేశంలోనూ జనాన్ని రెచ్చగొడుతున్నాయి, ఎన్నికల్లో వాటికి మద్దతు పెరుగుతోంది.తాము మిలిటరీ సాయాన్ని నిలిపివేస్తున్నట్లు స్లోవేకియా ప్రకటించింది. అది చిన్నదేశమే అయినప్పటికీ దాని ప్రభావం పెద్ద దేశాలు, జనం మీద పడుతుంది.అమెరికా, ఐరోపా ధనికదేశాలు కోరుకున్న విధంగా రష్యా మీద విధించిన ఆంక్షలు ఫలితాలనివ్వటం లేదు.పోరు ఆగేట్లు లేదు, మడిగట్టుకొని ఎంతకాలం కూర్చుంటాం రష్యాతో వాణిజ్యం చేస్తామని చెబుతున్నాయి. రష్యాను ఒంటరి చేయటంలో పశ్చిమ దేశాలు ఇంకా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తూనే ఉన్నాయి గానీ ఫలించటం లేదు. నల్లసముద్రం, బాల్టిక్ సముద్రం, ఆర్కిటిక్ సముద్రాల మీద పట్టు నిలుపుకోవాలన్నది రష్యా లక్ష్యం, దెబ్బతీయాలన్నది అమెరికా ఎత్తుగడ. అందుకోసం ఐరోపాలోని నాటో కూటమి దేశాల మీద ఆధారపడింది. ఫిన్లండ్, స్వీడన్‌లను నాటోలో చేర్చుకోవటం ద్వారా ఆపని చేయాలని చూస్తున్నది. తాము తలచుకుంటే రష్యా సెంట్‌పీటర్స్‌బర్గ్‌కు చేరే, తిరిగి వచ్చే మార్గాలను మూసివేయగలమని నాటో ప్రధాన కార్యదర్శి జనరల్ ఆండ్రెస్ ఫాగ్ రాస్‌ముసెన్ అన్నాడు. నార్వే గడ్డమీద నాలుగు మిలిటరీ కేంద్రాలను ఏర్పాటు చేసి పట్టుసాధించేందుకు అమెరికా పూనుకుంది.

ఆంక్షలు విధించిన తరువాత 2023లో రష్యా రేవుల ద్వారా సరకు రవాణా 7.8శాతం పెరిగినట్లు సమాచారం తెలుపుతున్నది. బాల్టిక్ సముద్రాన్ని నాటో సరస్సుగా పశ్చిమ దేశాలు ప్రకటించినా ఆ ప్రాంత రేవుల ద్వారా కూడా రెండున్నరశాతం సరకు రవాణా పెరిగింది. వీటిలో చైనాకు చమురు కీలక పాత్ర పోషించింది.2019లో తొలి వాణిజ్య రవాణాలో 22లక్షల పీపాల చమురు ఎగుమతి జరగ్గా, 2023లో 104లక్షలకు పెరిగింది. పశ్చిమదేశాల వ్యూహాలను, రష్యాపై విధించిన ఆంక్షలను చూసిన తరువాత సూయజ్ కాలువ ద్వారా జరుగుతున్న రవాణాను మరో మార్గానికి మళ్లిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని చైనా భావిస్తోంది. రష్యా కూడా ప్రత్యామ్నాయాల గురించి ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నది. ఉత్తర ధృవ కేంద్రం ఉన్న ఆర్కిటిక్ సముద్ర ప్రాంతరేవుల ద్వారా రవాణాలో మూడో వంతుదూరం, సమయం, ఖర్చు కూడా కలసి వస్తుంది. సూయజ్ కాలువ మాదిరి దాటేందుకు సుంకం చెల్లించాల్సిన అవసరంగానీ, వేచి ఉండాల్సిన పరిస్థితిగానీ, సముద్రపు దొంగల బెడదా ఉండదు. అయితే ఊహించని వాతావరణ, మంచు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.పశ్చిమ దేశాలతో తలెత్తే వైరుధ్యాలను గమనంలో ఉంచుకొని రష్యా కూడా వాటిని అధిగమించే చర్యలకు పూనుకుంది.ఆర్కిటిక్ సముద్ర మార్గంలో మంచును బద్దలు చేసి ముందుకు పోయే నౌకలను సిద్ధం చేస్తున్నది. రానున్న పదమూడు సంవత్సరాల్లో 22 బిలియన్ డాలర్లు వెచ్చించి 50 (ఐస్ బ్రేకర్స్)మంచులో నడిచే నౌకలను నిర్మిస్తున్నది.ఇలాంటి వాటిని అమెరికా, చైనా కూడా నిర్మిస్తున్నది. అవసరమైన ఏర్పాట్లు జరిగితే రష్యాలోని సైబీరియా, అలాస్కా మీదుగా ఉత్తర చైనాకు సరకురవాణా జరపవచ్చు.ఆ మార్గంలో ఏ దేశాలూ లేవు.ఇరవై నాలుగు వేల ఆర్కిటిక్ సముద్ర తీరం ఉన్న రష్యా ఆ ప్రాంతం నుంచి వెలికి తీస్తున్న చమురు, గాస్‌ను ఐరోపాకు ప్రధానంగా ఎగుమతి చేసేది, ఇప్పుడు ఇతర ప్రాంతాలకు పంపుతున్నది. ఈ ప్రాంత వనరులను రష్యా ఎంతగా వెలికితీస్తే అంతగా ప్రపంచంలో దాని ఆర్థిక పలుకుబడి పెరుగుతుంది.బహుశా దీన్ని ఊహించే అమెరికా కూడా అలాస్కా, గ్రీన్‌లాండ్ ప్రాంతంలో ఇప్పుడున్న మిలిటరీ కేంద్రాలను మరింతగా పటిష్టపరుస్తున్నది, నార్వేలో నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నది. రష్యాను దెబ్బతీసే వ్యూహంలో భాగంగా ఫిన్లండ్, నార్వేలతో మిలిటరీ సహకారాన్ని పెంచుకుంటున్నది.

ఆర్కిటిక్ ప్రాంతంలో తన సరిహద్దుల నుంచి రెండువందల నాటికల్ మైళ్లకు (370 కిలోమీటర్లు) ఆవల కూడా తమకు హక్కు ఉందని అమెరికా కొత్తగా వివాదాస్పద ప్రకటనగావించింది. సముద్ర చట్టాల ఐరాస ఒప్పందంలో ఇంతవరకు అది భాగస్వామి కాదు. ఆ ప్రాంతంలో ఉన్న



ఉక్రెయిన్ సంక్షోభం ఎంతకాలం కొన సాగుతుందో అంతకాలం రష్యా మీద ఆంక్షలు కొన సాగుతాయి. వాటిని తప్పించుకొని గ్రీస్ ఓడలు ఇరాన్, రష్యా చమురు రవాణా చేయటాన్ని గ్రహిం చిన అమెరికా యజమానులను బెదిరించింది. దాంతో ఆ తలనొప్పి ఎందుకు అంటూ ఓడలు, టాం కర్లను అమ్ముకొని లాభాలు పొందుతున్నట్లు తేలింది. టాంకర్లకు డిమాండ్ పెరిగింది. గడచిన పన్నెండు నెలల్లో నాలుగు వందల కోట్ల డాలర్ల విలువగల 125 చమురు టాంకర్లు, నౌకలను విక్రయించారు.

విలువైన ఖనిజాలు ఉండటమే దీనికి కారణం.

పశ్చిమ దేశాల అండచూసుకొని ఉక్రెయిన్ ఎన్నిబెదిరింపులకు పాల్పడినప్పటికీ ఇటీవలి కాలంలో నల్లసముద్రం, అజోవ్ సముద్రాలలో రష్యా ఓడల రవాణా 17.2శాతం పెరిగింది. నాటో రష్యా మీద విధించిన ఆంక్షలను సభ్యదేశమైనప్పటికీ టర్కీ పాలకులు అమలు చేయటం లేదు, అంతేకాదు ఏజియన్ సముద్రం నుంచి నల్లసముద్రంలోకి దారి తీసే రెండు జలసంధులలోకి నాటో యుద్ధ నౌకలను అనుమతించటం లేదు.వాటికి రెండు వైపులా టర్కీ ఉంది. నాటో తన బలగాలను విస్తరించు కొనేందుకు నల్లసముద్రంలో అమర్చిన మందుపాతరలను వెలికి తీసే పేరుతో రుమేనియా రూపంలో ముందుకు వస్తున్నదని చెబుతున్నారు. నాటోతో నిమిత్తం లేకుండా రుమేనియాతో పాటు టర్కీ, బల్గేరియా ఒక ఒప్పందం చేసుకొని మందుపాతరలను తొలగించేందుకు పూనుకున్నాయి.అమెరికా, ఐరోపా దేశాల ఎత్తుగడలను పసిగట్టిన వ్లదిమిర్ పుతిన్ నల్లసముద్ర తటస్థ జలాల మీద కాపలా కాసేందుకు హైపర్‌సోనిక్ క్షిపణులతో కూడిన జట్ విమానాలను మోహరించాలని అక్టోబరు నెలలో ఆదేశించాడు. సూయజ్ కాలువ ద్వారా కంటే తక్కువ దూరం ఉండే జలమార్గం కాస్పియన్ సముద్రం నుంచి ఉంది.దాన్ని పూర్తిగా వినియోగించుకొనేందుకు కొన్ని సమస్యలు ఉన్నాయి. ఇరాన్, పర్షియన్ గల్ఫ్,మధ్య ఆసియా దేశాలు, పాకిస్థాన్, భారత్‌కు ఈ మార్గం నుంచి చేరటం దగ్గర అవుతుంది. ఈ సముద్ర తీరంలో ఉన్న తన నౌకా శ్రయాల నుంచి రవాణాను పెంచేందుకు రష్యా పూను కుంది. ఇటీవల చేసుకున్న ఒప్పందం ప్రకారం ఇరాన్‌లో 162 కిలోమీటర్ల రైలు మార్గాన్ని రష్యా నిర్మిస్తుంది.పసిఫిక్ ప్రాంత దేశాలతో రష్యా సరకు రవాణా 5.7శాతం పెరిగింది.రష్యా దూరప్రాచ్య రేవుల నుంచి ఇది జరిగింది. గతేడాది సెప్టెంబరులో చైనాలోని క్వాంగ్‌ఝౌ నుంచి రష్యా వ్లాడీవోస్టాక్ వరకు ఒక నౌకా మార్గాన్ని ప్రారంభించాయి. దీన్ని ఐస్ సిల్క్ రోడ్ అని పిలుస్తున్నారు. యూరేసియా ప్రాంతంతో మరింత సన్నిహితం కావటానికి ఇది తోడ్పడు తుందని భావిస్తున్నారు.వ్లాడీవోస్టాక్ నుంచి ఆర్కిటిక్ ప్రాంతంలోని వివిధ రేవులకు ఈ మార్గాన్ని చైనా పొడిగించవచ్చని వార్తలు.

ఉక్రెయిన్ సంక్షోభం ఎంతకాలం కొనసాగుతుందో అంతకాలం రష్యా మీద ఆంక్షలు కొనసాగుతాయి. వాటిని తప్పించుకొని గ్రీస్ ఓడలు ఇరాన్, రష్యా చమురు రవాణా చేయటాన్ని గ్రహించిన అమెరికా యజమానులను బెదిరించింది. దాంతో ఆ తలనొప్పి ఎందుకు అంటూ ఓడలు, టాంకర్లను అమ్ముకొని లాభాలు పొందుతున్నట్లు తేలింది. టాంకర్లకు డిమాండ్ పెరిగింది. గడచిన పన్నెండు నెలల్లో నాలుగు వందల కోట్ల డాలర్ల విలువగల 125 చమురు టాంకర్లు, నౌకలను విక్రయించారు. అయితే వాటిని కొన్నవారి పేర్లు వెల్లడికాకుండా జాగ్రత్తపడుతున్నారు. ఎక్కువ భాగం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన వారు కొనుగోలు చేసినట్లు తేలింది. తరువాత చైనా, టర్కీ, భారత్ ఉన్నాయి. తమ మనుగడకే ముప్పు తెచ్చిన నాటో కూటమిని ఎదుర్కొనేందుకు రష్యా కూడా దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యూహాలను రూపొందించుకోవటం అనివార్యం.మిలిటరీ రీత్యా ఆయుధనవీకరణ ఒకటైతే ఐరోపాతో దెబ్బతిన్న వాణిజ్యం, ఎగుమతులకు ప్రత్యామ్నాయ ప్రాంతాలను చూసుకోవటం తప్పనిసరి.ఆర్థికంగా చైనా పెద్ద మద్దతుదారుగా ఉంది. మనదేశం దీర్ఘకాలంగా రష్యాతో ఉన్న మిలిటరీ, ఆర్థిక సంబంధాలను కొనసాగించక తప్పని స్థితి.

సెల్:8331013288



పూర్వ వీఆర్ఏలకు దిక్కెవరు?



డా అర్జున్ మల్లారం
8106778287

మూడు రోజులు అనగా డిసెంబర్ 25 క్రిస్మస్ సందర్భంగా పండగ పూట సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలానికి చెందిన పూర్వ వీఆర్ఏ కవిత ఐదు నెలలుగా వేతనాలు లేక, తీవ్రమైన అనారోగ్యాన బారిన పడి చూపించు కోవడానికి చిల్లిగవ్వ లేకుండా,సరైన సమయంలో వైద్యమందక చనిపోయింది. ఈమెకు ఆరేండ్లలోపు ముగ్గురు చిన్నారులు. కవిత భర్త సంవత్సరం కిందట చనిపోయారు. ఈ చావుకు కారణమెవరు? ఇప్పుడు ఆ పిల్లలకు దిక్కెవరు? మానవత్వంతో ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. గత నెల 26న ఖమ్మం జిల్లాకు చెందిన వీఆర్ఏ బుడన్ సాహెబ్ ఐదు నెలల వేతనాలు రాక, వద్ధాప్యంలో వేరే పని చేయలేక కుటుంబం గడిచే పరిస్థితి లేక కలత చెంది మంగళ వారం రోజున గుండెపోటుతో మరణించాడు. మూడు నెలల కిందట హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన పూర్వ వీఆర్ఏ సతీష్ జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు ఇతనికి పదేండ్లలోపు ఇద్దరు పిల్లలు ఉన్నారు. నాలుగు నెలల కిందట జనగామ జిల్లా రఘునాథపల్లికి చెందిన పూర్వ వీఆర్ఏ సంధ్య జీతాలు లేక ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నది. ఇలా చెప్పుకుంటూపోతే ఒక్కొక్కరిది ఒక్కోగాథ. పదోన్నతి పొందిన వీఆర్ఏలలో ఇప్పటికే ఏడుగురు చనిపోయారు

ఐదు నెలలుగా వేతనాలు లేక ఆర్థిక పరిస్థితులు భరించలేక, నిత్యావసర సరుకులు, పిల్లల స్కూలు ఫీజులు ఆఫీసులకు వెళ్లడానికి రావడానికి, ప్రయాణ ఖర్చులు, సొంత జిల్లాల్లో పోస్టింగ్లు లేక ఇతర జిల్లాల్లో పోస్టింగ్‌లు వచ్చిన వారి పరిస్థితి ఇంకా అగమ్య గోచరమైన పరిస్థితి. సొంత మండలం నుండి 300 కిలోమీటర్లు పైచిలుకు ప్రాంతాల్లో ఉద్యోగాలు చేయాల్సిన దుస్థితి. అక్కడ గదులు అద్దెకు తీసుకొని రెగ్యులర్‌గా ఆఫీసుకు వెళ్లాలి. ఆఫీస్ నుండి ఫీల్డ్ వర్క్‌కు ఇతర ప్రాంతాల్లోకి వెళ్లినప్పుడు ఫీల్డ్ ఖర్చులు రోజువారి కుటుంబ అవసరాలు ఇలా ఐదు నెలల కాలం నుంచి జీతాలు రాకపోవడం వల్ల రాష్ట్రంలో 14వేల మంది వీఆర్ఏలు ఆందోళనలతో ఉన్నారు వీరిలో ఎనభై శాతం మంది అత్యధికం దళిత సామాజిక వర్గాలకు సంబం 00ధించిన నిరుపేదలే.అనేకమంది రెగ్యులర్‌గా చెల్లించే ఈఎంఐలు ఐదు నెలల నుంచి జీతాలు రాక, చెల్లించ లేక బ్యాంకుల నుండి ఒత్తిళ్లు కూడా ఎక్కువవుతున్నాయి. ఇవే ఆత్మహత్యలకు కారణమవుతున్నాయి

వీఆర్ఏలకు పదోన్నతులను కావాలని 55 సంవత్సరాలు నిండిన వారసులకు ఉద్యోగాలివ్వాలని ,అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, కోరుతూ, గ్రామాల్లో తమ పనులు చేస్తూ దాదాపుగా 50కి పైగా ప్రభుత్వ విభాగాలకు సహకరిస్తూ ప్రభుత్వం ఇచ్చే రూ.10వేల 500 గౌరవేతనం సరిపోడం లేదని, తమను క్రమ బద్ధీ కరించాలని కోరుతూ 2022 సంవత్సరం జూలై 25 నుండి అక్టోబర్ 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సమ్మె చేశారు ఈ సమ్మె 83 రోజులు కొనసాగడంతో ప్రభుత్వం దిగి రాకపోవడంతో ఆందోళన చెందిన వీఆర్ఏలు 81 మంది చనిపోయారు వీరిలో 23 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు వీఆర్ఏల పోరాటం నాటి తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని గుర్తు చేసింది. రాష్ట్రంలో చిరు ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం జరిపిన ఈ పోరాటం రాష్ట్ర ప్రజానీకాన్ని అంతా ఆలోచింపజేసింది. వీఆర్ఏలు జరిపిన చలో హైదరాబాద్ కార్యక్రమం నాటి మిలియన్ మార్చ్‌ని తలపించింది.ఈ పరిణామాలను జాగ్రత్తగా గమనించిన నాటి ప్రభుత్వం వీఆర్ఏల సమస్యను ఇంకా అన్న పరిష్కరించకుంటే తమకు ఇబ్బంది అని భావించి నాలుగు సార్లు వీఆర్ఏ రాష్ట్ర నాయకులతో నాటి మంత్రి కేటీఆర్ చర్చలు జరిపారు. ఆ సందర్భంలో 'మునుగోడు ఎన్నికల సందర్భంగా ప్రభుత్వానికి ఇబ్బందని, మీ సమస్యలను ఎన్నిక అయిపోయిగానే వెంటనే పరిష్కరిస్తాం' అని హామీనిచ్చారు.

అటూ, ఇటూ అంటూ తొమ్మిది నెలల అనంతరం ఎన్నికలు సమీపిస్తున్న వేళ హడావిడిగా నాటి ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు జూలై 24 జీవో నెంబర్ 81 ద్వారా వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తున్నామని ప్రకటన చేశారు. రాష్ట్రంలో మొత్తం 20 వేల మంది వీఆంఏలు ఉండగా వీరిలో 14వేల మంది వీఆర్ఏలకు పదోన్నతి ద్వారా క్రమబద్ధీకరణ చేశారు. రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్లుగా సుమారు 3వేల మందిని,మున్సిపల్ శాఖలో 1200 మందిని జూనియర్ అసిస్టెంట్లుగా రెవెన్యూ శాఖలో మరో రెండు వేల మందిని రికార్డు అసిస్టెంట్లుగా ఇరిగేషన్ శాఖలో లష్కర్లుగా 5వేల మందిని మిషన్ భగీరథలో 2వేల మందిని వీఆర్ఏలను క్రమబద్ధీకరించారు. రెవెన్యూలో జరిగిన జూనియర్ అసిస్టెంట్‌లో పదోన్నతిని ఆపాలని మాకు పదోన్నతిని ఇచ్చినంకనే వీఆర్ఏలకు పదోన్నతి ఇవ్వాలని ఆ శాఖలో ఉన్న 30 మంది అటెండర్లు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆగస్టు 10న ఈ జీవోపై స్టే విధించింది. తర్వాత అటెండర్లు కేసును వాపసు తీసుకోవడంతో గౌరవ హైకోర్టు నవంబర్ మూడో వారంలో కేసును మూసివేసింది. వెంటనే ఎన్నికల కోడ్ రావడంతో పూర్వ వీఆర్ఏలకు రావలసిన జీతాలు ఆగాయి.

తాజాగా ఎన్నికలు అయిపోయాయి. ప్రభుత్వం ఏర్పడి ఒక నెల పూర్తయ్యే సమీపం కూడా కావాస్తోంది. ఇప్పటికే ఈ పరిస్థితిపై నూతనంగా ఎన్నికైన ప్రభుత్వ పెద్దలు, సంఘం రాష్ట్ర ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ఈ సమస్యను జటిలం కాకుండా వీఆర్ఏల కుటుంబాల్లో ధైర్యాన్ని నింపుతూ, వెంటనే జీతాలు వారి ఖాతాలో జమచేసి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా సర్కార్ నిర్దిష్టమైన కార్యచరణకు పూనుకుని పూర్వ వీఆర్ఏల జీవితాల్లో వెలుగులు నింపాలి.అయితే గత పాలన బాగాలేదనే ప్రజలు కొత్త ప్రభుత్వానికి పట్టం కట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ నాయకులు,వీఆర్ఏల సమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలి. వీలైనంత త్వరగా జీతాలపై సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపాలి. హామీలిచ్చి విస్మరించే పరిస్థితి ఉండకూడదు.

కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు!

"ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ప్రభుత్వాన్ని ఎన్నుకునే విధానాన్నే ప్రజా స్వామ్యం అంటారు" అమెరికా మాజీ అధ్యక్షులు అబ్రహం లింకన్ మాట ఇది. ఎక్కడైనా ప్రజలు తమ అవసరాలను, ప్రయోజనాలను తీర్చ గలరనే నమ్మకమున్న ప్రభుత్వాన్ని, తమ అభివృద్ధికి ప్రోత్సాహాన్నిచ్చే ప్రజాప్రతినిధులను ఎన్ను కోవడానికి ఆసక్తిని ప్రదర్శిస్తారు. తెలంగాణలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఇంచుమించు అలాంటిదేనని చెప్పక తప్పదు. అయితే బీఆర్ఎస్ ఏకఛత్రాధిపత్య పాలనే ఆ పార్టీని ఓడించందనేది నిజం. గత ముఖ్య మంత్రి ప్రజలకే కాదు ఎమ్మెల్యేలు, మంత్రులకు సైతం అందుబాటులో ఉండరనే విషయం నాణేనికి ఉన్న మరో పార్శ్వం. తాను కలవాలని కోరు కుంటే తప్ప గత ముఖ్యమంత్రి ఎవరికీ అపాయింట్మెంట్ ఇవ్వరనే విషయం అత్యంత విచారం కలిగించేదిగా, అప్రజా స్వామికమైనదిగా భావించవచ్చు. అయితే ఈ క్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి వ్యాఖ్యలు చాలా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. 'ఎమ్మెల్సీగా ఎన్నికైన నేను గత మూడేండ్లకాలంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై చర్చించడానికి అప్పటి ముఖ్య మంత్రిని దాదాపు 30సార్లు కలవడానికి ప్రయత్నించాను. అపాయింట్మెంట్ కోరాను, ప్రగతి భవన్‌కు వెళ్ళి నిరీక్షించాను, చివరికి మండలి చైర్మన్ ద్వారా నివేదించాను. అయినా నా ప్రయత్నాలన్నీ నిష్ఫలమయ్యాయి. ఏ ఒక్కసారి కూడా సీఎంను కలిసే అవకాశం నాకు దొరకలేదు"... అంటూ ప్రభుత్వాధినేతను కలవడానికి తాను చేసిన ప్రయత్నాలను, అనుభవాలను, ఆవేదనను వ్యక్తం చేశారు. ఇటీవల శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్య వాదాలు తెలిపే సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయాలను ప్రస్తావించారు.



వరగంటి అశోక్

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడం మంచిది కాదు. సమాజంలో మేధావి వర్గంగా పేరొందిన ఉపాధ్యాయులచే ఎన్నుకోబడిన ఒక ప్రజా ప్రతినిధికే ఇలాంటి చేదు అనుభవాలు ఎదురైతే... ఇక సామాన్య ప్రజల పరిస్థితి వేరే చెప్పనక్కర్లేదు.ప్రజలిచ్చిన అధికారంతో పీఠమెక్కిన నాయకులు ఆ ప్రజలకే అందుబాటులో లేకపోవడం అనేది దారుణమైన విషయం. ఇదిలా ఉంటే మరోవైపు.. కొత్తగా ఎన్నికైన ప్రస్తుత ముఖ్యమంత్రిని పదిరోజుల కాలంలో తాను నాలుగుసార్లు కలవ గలిగాను. మట్లాడగలిగాను, సమస్యలపై చర్చించే అవకాశం లభించింది. అంటూ ఆ ఎమ్మెల్సీ శాసన మండలి సాక్షిగా తన అను భవాలను పంచుకున్నారు. గత ప్రభుత్వా నికి, ఈ ప్రభుత్వానికి తేడా స్పష్టంగా కనిపిస్తోంది,ఇది ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ తన మనసులోని మాటను వ్యక్తీకరించడం కొసమెరుపు. అయితే తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో కొరవడిన ప్రజాస్వామ్యాన్ని పున:ప్రతిష్ఠిస్తామనే అంశాన్ని మేనిఫెస్టోలో చేర్చి, ప్రజల మద్దతు పొందిన పార్టీ ఇప్పుడు అధికారంలోకి రావడమే ఈ చర్చకు ప్రధాన కారణం.

తెలంగాణ రాష్ట్ర కల నెరవేరిన సమయంలో 2014 ఎన్నికల్లో ఉద్యమ పార్టీకి అప్పటి టీఆర్ఎస్‌కు అధికారం కట్టబెట్టారు. నీళ్ళు, నిధులు, నియామకాల్లో స్థానికులకు న్యాయం చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన ఉద్యమ పార్టీ రంగు అనతికాలంలోనే బయటపడింది.ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చక పోగా ప్రభుత్వంలో, పాలనా యంత్రాంగంలో, పరిశ్రమల్లో ప్రాంతేతరులకు ప్రాధాన్యమిస్తూ, నియంతృత్వ పోకడలతో తెలంగాణ ప్రజలకు క్రమంగా దూరం జరుగుతూ వచ్చింది. 2018లో రెండవసారి అధికారంలోకి వచ్చాక ఈ దూరం మరింత పెరిగింది. అయితే... ఇక్కడి ప్రజలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న వారు. కూడు, గూడు, గుడ్డ లేకపోయినా భరిస్తారు, సహిస్తారు.. కానీ తమ స్వేచ్ఛను హరిస్తామంటే ఊరుకోరు. ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకునే ప్రభుత్వం పట్ల వారు సహజంగానే ఆక్రోశాన్ని పెంచుకున్నారు. కొంతమంది ప్రయోజనాల కోసం ప్రజల సంపదను ధారపోసిన ఘటనలు కోకొల్లలుగా కళ్ళముందే కదలాడుతుండడాన్ని వారు తట్టుకోలేకపోయారు. ప్రశ్నించేవారిని



అణచివేయడం, వారిపైకి దాడులను ప్రేరేపించడం, కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం పరిపాటిగా మారిపోయింది.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా.. వాస్తవాలను బయటపెట్టే మీడియాపై ఆంక్షలు విధించడం, ఆర్థికంగా నష్టాలకు గురిచేయడం సర్వ సాధారణం అయ్యింది. ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ హక్కుల సాధన కోసం నిరసన తెలిపే, ఉద్యమించే ప్రజా సంఘాలపై నిర్బంధ చర్యలకు పూనుకోవడం అరెస్టులు, కేసులతో భయాందోళనలకు గురిచేయడం నిత్యకృత్యంగా మారిపోయాయి. తమ ప్రభుత్వానికి వంతపాడే ఉద్యమకారులు, కళాకారులకు మాత్రం పదవులిచ్చి, ప్రభుత్వ తీరును ప్రశ్నించే మేధావి వర్గాన్ని దూరం పెట్టడం సరికాదనే భావించారు. ఉద్యోగులు ప్రభుత్వ వ్యవస్థలో అంతర్భాగం అనే విషయాన్ని మరిచిపోయి, వారికి చేకూర్చాల్సిన కనీస ప్రయోజనాలను కూడా విస్మరించడం, ప్రతీ నెల ద్వితీయార్థం వరకు కూడా వేతనాలు చెల్లించకపోవడం, సప్లిమెంటరీ బిల్లులు కుప్పలు తెప్పలుగా పేరుకు పోయినా పట్టించు కోకపోవడం, సహజంగానే ప్రశ్నించే లక్షణమున్న ఉపాధ్యాయులను ఉద్యోగుల నుండి వేరు పర్చాలనే కుతంత్రాలకు పూనుకోవడం వంటి కుట్రపూరిత విధానాల పట్ల ఉద్యోగులు ముఖ్యంగా ఉపాధ్యాయులు విసుగెత్తిపోయారు.

మరి.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామిక పాలన నెలకొల్పడం అసాధ్యమా? గత ప్రభుత్వ పాలనా కాలంలో చేసిన తప్పిదాలను, అప్రజాస్వామిక విధానాలను పునరావృతం కాకుండా చూసుకుంటే తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామిక పాలన అసాధ్యమేమీ కాదు. ప్రమాణ స్వీకారం చేసిన మరునాడే ప్రజాదర్బార్ పేరుతో సామాన్య ప్రజలు సైతం తమ కష్టాలను, తమ బాధలను ప్రభుత్వానికి చెప్పుకునే అవకాశం, తమ గోడును వెళ్ళబోసుకునే ఆస్కారం కల్పించడం ప్రజాస్వామ్య పాలన నెలకొల్పడంలో తొలి అడుగుగా భావించవచ్చు. ఈ అడుగు వెనక్కి పడకూడదు. ముఖ్యమంత్రి మాత్రమే ఏకఛత్రాధిపత్యంగా, గుత్తాధిపత్యంగా వ్యవహరిం చకుండా మంత్రులు సైతం ఆయా శాఖల్లో, వారి వారి స్థాయిల్లో, అవసరమైన మేరకు స్వయం నిర్ణయాలు తీసుకునేలా అధికారం కలిగి ఉండడం, అలాంటి వాతావరణం నెల కొనడం మలిఅడుగుగా పేర్కొనవచ్చు. మున్ముందు కూడా ఇలాగే కొనసాగాలి, ప్రతీ నిర్ణయంలో కూడా ప్రజాస్వామిక లక్షణాలు గోచరించాలి. గత ప్రభుత్వపు నిరంకుశ విధానాల నుండి బయట పడి కొత్త ప్రభుత్వం ప్రజారంజకమైన పరిపాలన అందించేందుకు కృషి చేయాలి. మేధావులు, ఆర్థిక నిపుణులను ప్రభుత్వం సలహాదారులుగా నియమించుకొని వారి సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలి. ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలను, ప్రజలకు ఇచ్చిన హామీలను, గ్యారంటీలను అమలు చేస్తూ, అర్హులైన లబ్ధిదారులందరికీ పథకాల ప్రయోజనాలు ఒనగూరేలా చర్యలు తీసుకోవాలి.

రాష్ట్ర రాజధానిలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌ను నిరాటంకంగా కొనసాగిస్తూనే.. నియోజకవర్గ స్థాయిలో కూడా దర్బార్ నిర్వహిస్తూ...అర్జీలను స్వీకరించే ఏర్పాటు చేయాలి. ప్రభుత్వానికి చేరిన అర్జీలను ఎప్పటి కప్పుడు విశ్లేషిస్తూ, వాటిని పరిష్కరించేందుకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. విద్యా వైద్యరంగాలలో మౌలికమైన మార్పులు చేస్తూ.. ప్రభుత్వ విద్య, సర్కారు వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయాలి. నిరుద్యోగుల కలలు ఫలించేలా ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలి, జాబ్ క్యాలెండరును అమలుపర్చాలి. టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి. ప్రజాసంఘాలు చేసే ప్రాతి నిధ్యాలను సానుకూల దృక్పథంతో చూడాలి, వాటిని సాధ్యమైనంత వరకూ పరిష్కరిం చేందుకు చిత్తశుద్ధిని ప్రదర్శించాలి. మీడియాకు స్వేచ్ఛనివ్వాలి. భావప్రకటనకు ఆటంకాలు కలిగించకూడదు. ప్రశ్నించేవారిని అణచి వేయడం, కేసులు పెట్టడం వంటి అమానుష చర్యల నుండి బయటపడి అందులోని అంశాల పట్ల నిర్మాణాత్మకంగా ఆలోచించాలి, సూచనలను స్వీకరించాలి. ఉద్యోగులను ప్రభుత్వ యంత్రాంగంలో భాగంగా పరి గణించి, వారితో స్నేహ పూర్వకంగా మెలగాలి. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలి. పౌర హక్కులకు రక్షణగా నిలవాలి. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజల కోసమే పని చేయాలి, ప్రజాస్వామ్యయుత ప్రభుత్వంగా కీర్తిని గడించాలి."ప్రజా తెలంగాణ" వైపు అడుగులు వేయాలి.

సెల్: 9493001171

మండుతున్న కూరగాయలు

బెంబేలెత్తుతున్న సామాన్య ప్రజలు

- టమాట మినహా ఆకాశాన్నంటిన అన్నింటి ధరలు
- రాష్ట్రంలో తగ్గిన సాగు విస్తీర్ణం
- దిగుమతితో తప్పని ఇక్కట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. టమాట మినహా అన్ని రకాల కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. నెల రోజుల క్రితం వరకు రిటైల్ మార్కెట్లో కిలో రూ.30 నుంచి రూ.40 పలుకగా, నేడు రూ.80 నుంచి 120కి చేరుకున్నాయి. డిమాండ్‌కు సప్లయికి మధ్య భారీ తేడా ఉండటం, ఇతర రాష్ట్రాల నుంచి అనుకున్న స్థాయిలో దిగుమతి కాకపోవడం వెరసి కూరగాయలకు భారీ డిమాండ్ ఏర్పడింది. దీంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు.

మార్కెట్‌లోకి వెళ్లాలంటేనే పేద, మధ్య తరగతి ప్రజలు ధైర్యం చేయలేని పరిస్థితి ఏర్పడింది. అయితే అతివృష్టి లేదా అనావృష్టి అన్న చందాన తయారైంది కూరగాయల పరిస్థితి. నిన్నటి వరకు నేల చూపులు చూసిన కూరగాయలు నేడు అమాంతం పెరిగాయి. ఏది కొందామన్న రూ.80 నుంచి రూ.120 వరకు తక్కువ ఎక్కడా దొరకడంలేదు. రిటైల్ మార్కెట్లో కేజీ రూ.40 ఉన్న పచ్చిమిర్చి ప్రస్తుతం రూ.80కు చేరింది. రూ. 40 ధర ఉన్న వంకాయలు రూ.100 పలుకుతుండగా, బీరకాయలు రూ.40 నుంచి రూ.120కి చేరాయి. కాకర, దొండ, బీన్స్, క్యారెట్, బీట్ రూట్, క్యాప్సికం రూ. 100 మార్కు దాటాయి. నలుగురు ఉన్న కుటుంబం వారం క్రితం రోజుకు అర కేజీ కూరగాయలు కొనగా, ప్రస్తుతం పావుకిలోతో సరిపెట్టుకునే పరిస్థితి నెలకొంది. దిగుబడి తగ్గడం, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి ఆశించినంతగా లేక పోవడం పెరుగుదలకు కారణమని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.

తగ్గిన సాగు విస్తీర్ణం

తెలంగాణలో కేవలం ఐదు లక్షల ఎకరాల్లో మాత్రమే కూరగాయలు సాగు చేస్తున్నారు. వాటిని సాగు చేసే రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం రాష్ట్రం ఏర్పడే సమయంలో కూరగాయల ఉత్పత్తి సంవత్సరానికి 32 లక్షల టన్నులు. ప్రస్తుతం అది19 లక్షల టన్నులకు తగ్గింది.

ప్రధాన నగరాలు, పట్టణాల డిమాండ్‌ను తీర్చడానికి 30 కిలోమీటర్ల వ్యాసార్థంలో ఉన్న గ్రామాల్లో కూరగాయల పంటలను విత్తడానికి రైతులను ప్రభుత్వాలు ప్రోత్సహించేవి. అయితే, గత తొమ్మిదేళ్లలో రియల్ ఎస్టేట్ బూమ్ కారణంగా, ఈ వ్యవసాయ క్షేత్రాలు రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారాయి. 2016లో రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌తో పాటు ఇతర టైర్-2 నగరాలను కలుపుకుని కూరగాయల పంట కాలనీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. స్వయంగా ప్రభుత్వమే రెండేళ్లపాటు రవాణా, మార్కెటింగ్‌తోపాటు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు కూడా సరఫరా చేసింది. అయితే ఎలాంటి కారణం చూపకుండా 2018 నుంచి సబ్సిడీలను నిలిపివేయడంతో కూరగాయల సాగుకు రైతులు దూరమయ్యారు.



డిమాండ్, సప్లయి మధ్య వ్యత్యాసం

రాష్ట్రానికి ఏటా దాదాపు 40 లక్షల టన్నుల కూరగాయలు అవసరమవుతాయి. అయితే మన రాష్ట్రంలో కేవలం 19 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయి. మిగతా కూరగాయలు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నాయి. డిమాండ్, సప్లయ్‌ల మధ్య భారీ అంతరం ఉండడంతో రవాణా చార్జీలు, లేబర్ చార్జీలు, ఇతర ఖర్చుల భారాన్ని వ్యాపారులు వినియోగదారులపై మోపుతున్నారు. ఫలితంగా ధరల పెరుగుదలకు దారి తీస్తోందని నిపుణులు అంటున్నారు.

ధరలను ప్రభుత్వం నియంత్రించాలి

ధరలు ఒక్కసారిగా పెరిగాయి. అన్యూహ్యంగా పెరిగిన కూరగాయల ధరలను ప్రభుత్వ నియంత్రించాలి. ఏది కొనాలన్నా రూ. 100పైనే ఉంది. ఇలాగైతే సామాన్యులు బతకడం కష్టం. ప్రభుత్వం కూరగాయలను సబ్సీడీ రూపంలో రైతు బజార్లలో విక్రయించాలి

రవీందర్, ఎల్బీనగర్, హైదరాబాద్.

ఏం కొనేటట్టు లేదు

కూరగాయల ధరలు బాగా పెరిగాయి. ఏ కూరగాయలైనా రూ. 80కి తక్కువగా లేవు. చిన్న చితక పనులు చేసుకునే మధ్యతరగతి కుటుంబాల వారికి చాలా కష్టంగాఉంది. అరకిలో పావుకిలోతో సరిపెట్టుకుంటున్నాం. కూరగా యల ధరలు అందరికీ అందుబాటులో ఉండాలి.

రామ్మూర్తి, పంజాగుట్ట, హైదరాబాద్

మతం వ్యక్తిగతం

- మత విశ్వాసాలను గౌరవిస్తాం
- మత రాజకీయాలను వ్యతిరేకిస్తాం
- మతపరమైన వేడుకను ప్రభుత్వకార్యక్రమంగా మార్చడం రాజ్యాంగ విరుద్ధం
- అయోధ్య ఆహ్వానానికి నో : సీపీఐ (ఎం)



న్యూఢిల్లీ : అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా అందిన ఆహ్వానాన్ని సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి ఆహ్వానం అందింది. అయితే ఆయన ఆ కార్యక్రమానికి హాజరు కావటంలేదు. ఈ విషయాన్ని మంగళవారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా పార్టీ తెలియజేసింది. మతం అనేది వ్యక్తిగత ఇష్టాఇష్టాలపై ఆధారపడి ఉంటుందన్న తన అభిప్రాయాన్ని సీపీఐ (ఎం) మరోసారి పునరుద్ఘాటించింది.

'మతపరమైన విశ్వాసాలను గౌరవించడం మా విధానం. ప్రతి వ్యక్తికీ తన విశ్వాసానికి అనుగుణంగా నడుచుకునే హక్కు ఉంది. మతం అనేది వ్యక్తిగతం. దానిని రాజకీయ ప్రయోజనాల కోసం ఓ సాధనంగా వాడుకోకూడదు. రామ మందిర ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానం అందినప్పటికీ ఏచూరి ఆ కార్యక్రమానికి వెళ్లడం లేదు' అని సీపీఐ (ఎం) తెలిపింది. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు మతపరమైన కార్యక్రమాన్ని ప్రభుత్వ వేడుకగా మార్చడం, ప్రధానిని, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని, ప్రభుత్వ అధికారులను భాగస్వాములను చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించింది. 'రాజ్యాంగం ప్రకారం ఏ ప్రభుత్వానికీ మతంతో సంబంధం ఉండరాదని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. ఇది మన దేశంలో పరిపాలనకు సంబంధించిన మౌలిక సూత్రం. కార్యక్రమ నిర్వహణలో పాలక పక్షం ఈ సూత్రాన్ని ఉల్లంఘించింది' అని సీపీఐ (ఎం) విమర్శించింది. అయోధ్యలో నిర్మించిన రామమందిరాన్ని జనవరి 22న ప్రారంభిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హాజరవుతున్నారు.

మాజీ ప్రియుడిని కేసులో ఇరికించేందుకు కుట్ర

- కారులో గంజాయి పెట్టి పోలీసులకు సమాచారం
- విచారణలో తేలిన అసలు విషయం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

తనను దూరం పెడుతున్నాడని మాజీ ప్రియుడిపై కోపం పెంచుకున్న యువతి అతన్ని గంజాయి కేసులో ఇరికించేందుకు కుట్ర పన్నింది. అతని కారులో గంజాయి పెట్టించి పోలీసులకు సమాచారం అందించింది. అయితే విచారణలో అసలు విషయం బయటకు రావడంతో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..

లా చదువుతున్న యువతి.. ఓ యువకుడిని కొన్నేండ్ల నుంచి ప్రేమిస్తోంది. కానీ అతను కొంతకాలం నుంచి ఆమెను దూరం పెడుతున్నాడు. దాంతో అతని మీద పగ తీర్చుకోవాలనుకున్న యువతి.. రూ. 4 వేలు పెట్టి 40 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసింది. ఆ తర్వాత తన స్నేహితులతో కలిసి మాజీ ప్రియుడిని పిలిపించి.. అతని కారులో గంజాయి పెట్టించింది. అనంతరం అందరూ కలిసి జూబ్లీహిల్స్‌లోని ఓ పబ్‌కు వెళ్లారు. అక్కడ యువతి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫోన్ చేసి మాజీ ప్రియుడు గంజాయి విక్రయిస్తున్నట్టు తెలిపింది. వెంటనే పబ్ వద్దకు చేరుకున్న పోలీసులు కారును తనిఖీ చేసి 40 గ్రాముల గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. కారును పోలీస్ స్టేషన్‌కు తరలించి యువకుడిని విచారించారు. అతను గంజాయి వాడినట్టు, అమ్మిన సమాచారం లేనందున.. యువతిని పిలిపించి విచారించారు. దాంతో అసలు విషయం బయటపడింది. యువతితోపాటు సహకరించిన ఆరుగురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ప్రజావాణిలో2,715 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 2,715 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగాలు, పెన్షన్లు , డబుల్ బెడ్రూమ్ కావాలంటూ ఎక్కువ మంది దరఖాస్తులు సమర్పించారని పేర్కొన్నారు. మిగిలినవి ఇతర సమస్యలు పరిష్కారం కోసం వచ్చిన అర్జీలని ప్రజాభవన్ అధికారులు తెలిపారు.

కొత్త పోస్టులను మంజూరు చేయండి

టీఎస్‌జీహెచ్‌ఎంఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో నూతన జిల్లా, జోన్, మల్టీ జోన్ల వర్గీకరణకు అనుగుణంగా అవసరమైన కొత్త పోస్టులను మంజూరు చేయాలనీ, కొత్త క్యాడర్లను సృష్టించాలని టీఎస్‌జీహెచ్‌ఎంఏ హైకోర్టును కోరింది. ఈ మేరకు హైకోర్టు ధర్మాసనాన్ని ఆ సంఘం మంగళవారం ఆశ్రయించింది. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, తత్సమాన క్యాడర్లుగా భావించే మండలి విద్యాధికారులు (ఎంఈవో), డైట్ లెక్చరర్ల పదోన్నతుల గురించి రెండు విధాలుగా ప్రతిపాదనలు సమర్పించామని వివరించింది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న డైట్ సీనియర్ లెక్చరర్లు, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు, లెక్చరర్స్ ఇన్ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ మొదలైన పోస్టులను అర్హులైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, డైట్ లెక్చరర్లు, ఎంఈవోల నుంచి పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని సూచించింది. ప్రస్తుతం ఈ పోస్టులను పదోన్నతుల ద్వారా నింపడానికి న్యాయపరమైన అడ్డంకులు ఏమీ లేవని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలివ్వాలని హైకోర్టును ఆ సంఘం కోరింది.

ఎవరినీ వదిలిపెట్టం

- త్వరలో 'బీఆర్ఎస్ దోపిడీ' పత్రం
- పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం : మంత్రులు తుమ్మల, ఉత్తమ్, కోమటిరెడ్డి



నవతెలంగాణ- నల్లగొండ టౌన్

ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదు.. అంతా కక్కిస్తాం.. ప్రజాపాలన అందిస్తాం.. గత పదేండ్లలో బీఆర్ఎస్ దోచుకున్నదానిపై త్వరలో 'దోపిడీ పత్రం' విడుదల చేస్తాం.." అని మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎమ్మెన్నార్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ మార్కెటింగ్ చేనేత శాఖ మంత్రి, నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు.

ఇటీవలి ఎన్నికల్లో ప్రజల తీర్పు కన్నా అధికారుల తీర్పు గొప్పదన్నారు. తాను ఏ ప్రభుత్వంలో ఉన్నా నల్లగొండ జిల్లా సమస్యలు పరిష్కరించానని చెప్పారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం లో వాటిని పూర్తి చేసి ప్రజల పాలన కొనసాగిస్తామని అన్నారు. అన్ని రంగాల్లోనూ రాష్ట్రం అగ్రగామిలో నిలిచిందని, కొత్త ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లోపల పూర్తి చేసి ఇందిరమ్మ పాలన అందిస్తామన్నారు. ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వచ్చిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు సమర్థవంతులు, పనిమంతులు ఉన్నారని చెప్పారు. గత పది సంవత్సరాలు తెలంగాణలో అహంకార రాజకీయం జరిగిందన్నారు.

ఎన్నికల్లో అవినీతికి, అధికార దుర్వినియోగానికి ప్రజలు మంచి బుద్ధి చెప్పారని తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రైస్ మాఫియా ముఠా వల్ల నిరుపేద ప్రజలకు సరైన బియ్యాన్ని అందించలేదని చెప్పారు. రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో తాము ముందుకు సాగుతున్నామన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ విధ్వంసానికి గురైందని, తాము గాడిన పెడుతున్నామని చెప్పారు. ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ నాయకులు కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేశానని చెప్పుకున్న కేసీఆర్ కనీసం ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదన్నారు. కనీసం కాలువలు తవ్వలేదన్నారు. మేడిగడ్డ కుంగిపోవటం తెలంగాణకే తలవంపులు అన్నారు. కాళేశ్వరం అవినీతిని వెలికి తీస్తామన్నారు. పదేండ్ల కాలంలో జరిగిన బీఆర్ఎస్ దోపిడీపై త్వరలో 'దోపిడీ పత్రం' విడుదల చేస్తామని చెప్పారు. పేదవాడి ఆత్మగౌరవం నిలబెడతామని, నిజాయితీతో కూడిన పాలన ప్రజలకు అందిస్తామని అన్నారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, వేముల వీరేశం, మందుల సామేల్, లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డి, నేనావత్ బాలునాయక్, పద్మ ఉత్తమ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాభవన్ వద్ద కారు బీభత్సం..

బారికేడ్లు ధ్వంసం.. కారులో మాజీ ఎమ్మెల్యే కుమారుడు..!

- సమగ్ర విచారణకు సీపీ ఆదేశం



నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్ పంజాగుట్టలోని ప్రజాభవన్ ముందు ఓ కారు బీభత్సం సృష్టించిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ నెల 24న తెల్లవారుజామున కారు అతి వేగంతో వచ్చి ప్రజాభవన్ బారికేడ్లను ఢీకొట్టింది. దాంతో బారికేడ్లు ధ్వంసం కాగా కారు ముందు భాగం కూడా దెబ్బతింది. ఈ మేరకు కారును నిర్లక్ష్యంగా నడిపినందున అబ్దుల్ ఆసిఫ్ అనే యువకుడిని పంజాగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో కారులో ముగ్గురు అమ్మాయిలు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ప్రమాదం సమయంలో బోధన్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే కుమారుడు కారు నడిపినట్టు ఆరోపణలు వస్తున్నాయి. కారు ఆగగానే అతను పారిపోయినట్టు తెలుస్తోంది. అయితే ఈ కేసులో అతన్ని తప్పించి మాజీ ఎమ్మెల్యే ఇంటి పనిమనిషి అబ్దుల్ ఆసిఫ్‌ను నిందితుడిగా చేర్చినట్టు పోలీసులపై విమర్శలు వస్తున్నాయి. దాంతో ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని పంజాగుట్ట పోలీసులను నగర సీపీ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. కాగా, అబ్దుల్ ఆసిఫ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు పేర్కొన్నట్టు తెలిసింది. కాగా, చివరకు ఈ కేసులో బోధన్ మాజీ ఎమ్మెల్యే కుమారుడు సోహెల్ అలియాస్ రహేలిని ప్రధాన నిందితుడిగా చేర్చినట్టు సమాచారం. ర్యాష్ డ్రైవింగ్ చేసి బారికెడ్లను ఢీకొట్టింది సోహెల్ అని పోలీసులు తేల్చారు. ఈ కేసు నుంచి తప్పించుకునేం దుకే అబ్దుల్ ఆసిఫ్‌ను లొంగిపోవాల్సిందిగా సోహెల్ మొదటగా ఆదేశించాడు. సోహెల్ ఆదేశాలతో పోలీస్ స్టేషన్‌లో అబ్దుల్ ఆసిఫ్ లొంగిపో యాడు. పంజాగుట్ట వద్ద ప్రమాదం జరగానే మరొక కారుని తెప్పించుకొని సోహెల్ అక్కడి నుంచి పారిపోయాడు. పారిపోయిన సోహెల్ కోసం పంజాగుట్ట పోలీసులు గాలిస్తున్నారు. సోహెల్‌పై కేసు నమోదు చేసినట్టు తెలిసింది.

పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్‌కు అస్వస్థత

ఇదిలా ఉండగా, పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గారావు అస్వస్థతకు గురికావడంతో అతన్ని బంజారాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్టు సమాచారం. మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకు కేసు వ్యవహారంలో సీఐ పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే అతను తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్టు తెలుస్తోంది.

హాస్టల్ విద్యార్థి సాయికుమార్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నల్లగొండ జిల్లా రాయినిగూడెం వద్ద సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థి అన్నిమల్ల సాయికుమార్ రైలు పట్టాలపై శవమై కనిపించిన ఘటనపై సమగ్ర విచారణ జరపాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సాయికుమార్ ఎస్సీ బాలుర వసతి గృహంలో గతేడాది నుంచి ఉంటూ కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ప్రభుత్వ ఒకేషనల్ కాలేజీలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నారని తెలిపారు. రాయినిగూడెం వద్ద ఈనెల 23న శవమై కనిపించాడని పేర్కొన్నారు. నల్లగొండ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం చేయించి శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారని తెలిపారు. ఎవరో ఫోన్ చేస్తే రాత్రిపూట హాస్టల్ నుంచి ఆ విద్యార్థి వెళ్లినట్టు తెలుస్తున్నదని పేర్కొన్నారు. ఆ హాస్టల్ వద్ద వాచ్‌మెన్ కూడా లేడని తెలుస్తున్నదని వివరించారు. అతని ఛాతి భాగంపై ఎస్ అనే అక్షరం ఉందని తెలిపారు. ప్రేమ వ్యవహారంలో ఎవరైనా చంపి ఉంటారా? అనే అనుమానాలను కుటుంబ సభ్యులకు తలెత్తుతున్నాయని వివరించారు. ఆ రాత్రి విద్యార్థి అక్కడ నుంచి ఎలా వెళ్లాడు?, ఎవరైనా తీసుకెళ్లారా? శవమై తేలడానికి గల కారణాలేంటో విచారణ జరపాలని కోరారు. అతని ఫోన్ డేటాను సమగ్ర పరిశీలించాలనీ, స్నేహితులను విచారించాలని సూచించారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పీఆర్టీయూ తెలంగాణ నుంచి పార్వతి సత్యనారాయణ బహిష్కరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఆర్టీయూ తెలంగాణ గౌరవాధ్యక్షుడిగా ఉన్న పార్వతి సత్యనారాయణ, మాజీ కోశాధికారి చంద్రశేఖర్‌ను ఆ సంఘం బహిష్కరించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ బిక్షంగౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున వారిని ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించామని తెలిపారు.

కారుమీదకు.. దూసుకొచ్చిన కంటైనర్

- ముగ్గురికి గాయాలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

టోల్‌ప్లాజా వద్ద టోల్ కడుతుండగా.. వెనుక నుంచి వేగంగా వచ్చిన కంటైనర్ కారును ఢీకొంది. దాంతో కారులో ఉన్న ఇద్దరితో పాటు టోల్‌ప్లాజా సిబ్బంది ఒకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి టోల్‌ప్లాజా వద్ద మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదారాబాద్ నుంచి ఆర్మూర్ వైపు వెళ్తున్న కారు టోల్ ప్లాజా వద్ద ఆగి టోల్ డబ్బులు చెల్లిస్తుండగా.. దాని వెనక నుంచి వేగంగా వచ్చిన కంటైనర్ కారును ఢీకొట్టింది. దాంతో కారు నుజ్జునుజ్జు అయింది. ప్రమాద సమయంలో పెద్ద శబ్దం రావడంతో అక్కడే ఉన్న కాంగ్రెస్ నాయకులు, టోల్ ప్లాజా సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని కారులో ముందు కూర్చున్న ఆనంద్‌రావు, శారదను కారులో నుంచి బయటకు తీశారు. వారికి తీవ్ర గాయాలయ్యాయి. అలాగే, టోల్ ప్లాజా వద్ద లేన్ సూపర్ వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న దేవి తండాకు చెందిన జైల్ సింగ్‌కు సైతం తీవ్ర గాయాలు కావడంతో ముగ్గురిని హుటాహుటిన టోల్ అంబులెన్స్‌లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. కంటైనర్ డ్రైవర్ సతీశ్‌కుమార్ మద్యం మత్తులో అతివేగంగా వాహనాన్ని నడపడంతోనే కారును ఢీకొట్టినట్టు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న డిచ్‌పల్లి సీఐ కృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద స్థలంలోని లారీ క్యాబిన్‌లో తనిఖీలు చేపట్టగా.. మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయి. కంటైనర్ డ్రైవర్ పరారయ్యేందుకు ప్రయత్నించగా.. సీఐ పట్టుకొని ఇతరులు దాడి చేయకుండా స్టేషన్‌కు తరలించారు.

గ్రూప్స్ పరీక్షలపై స్పష్టమైన ప్రకటన చేయాలి

- ఏఐఎస్ఎఫ్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్స్ పరీక్షల నిర్వహణ, జాబ్ క్యాలెండర్‌పై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిరుద్యోగులకు బాసటగా నిలవాలని మంగళవారం వారు ఒక ప్రకటనలో కోరారు. గ్రూప్-2 రాతపరీక్షలు రెండుసార్లు వాయిదా పడ్డాయని తెలిపారు. తిరిగి వచ్చేనెల ఆరు, ఏడు తేదీల్లో నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ ప్రకటించిందని పేర్కొన్నారు. అయితే చైర్మెన్, సభ్యులు రాజీనామా చేయడం వల్ల ఆ పరీక్ష జరుగుతుందా? లేదా? అన్న సందిగ్ధంలో అభ్యర్థులున్నారని వివరించారు. ఆ పరీక్ష నిర్వహణపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకపోవడం, ప్రశ్నాపత్రాల లీకేజీ వల్ల బీఆర్ఎస్ పాలన పట్ల నిరుద్యోగులు ఆగ్రహంతో ఉండి కాంగ్రెస్‌ను గెలిపించారని గుర్తు చేశారు. నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేలా నూతన ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. టీఎస్‌పీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఏయే శాఖల్లో ఎన్ని ఖాళీలున్నాయో వాటి భర్తీకి సంబంధించి జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని సూచించారు. ప్రశ్నాపత్రం లీకేజీపై విచారణను వేగవంతం చేసి నిందితులను శిక్షించాలని కోరారు.

ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొని ఇద్దరు మృతి

నవతెలంగాణ-ధర్మసాగర్

ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొని ఇద్దరు మృతి చెందిన ఘటన హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ శివారు బాహుపేట క్రాస్ వద్ద మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మసాగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు, ధర్మసాగర్ ఎంపీటీసీ-2 బొడ్డు శోభ భర్త బొడ్డు సోమయ్య(55), తన సోదరుడు బొడ్డు సుదర్శన్(58) బైక్‌పై వారి బంధువుల అంత్యక్రియలకు వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో బాహుపేట క్రాస్ వద్ద ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు.

వందల యేండ్ల దురాచారాన్ని ధిక్కరించారు..

చెప్పులు ధరించి వీధిలో నడిచారు!



తిరుప్పూర్ : స్వాతంత్ర్యానికి పూర్వం నుండీ ఉన్న ఆచారానికి ముగింపు పలుకుతూ, తమిళనాడులోని దళితులు అగ్రవర్ణాల వారిపై విధించిన అలిఖిత నిషేధాన్ని ధిక్కరించారు. తమిళనాడు తిరుప్పూర్ జిల్లాలోని మడతుకులం తాలూకాలోని రాజవూర్ గ్రామంలో కంబళ నైకెన్ వీధిలో మొదటిసారిగా 60 మంది దళితులు పాదరక్షలు ధరించి నడిచారు. అలా చేయడం ద్వారా దళితులు చెప్పులతో వీధిలో నడవకూడదన్న అగ్రవర్ణాల వారు విధించిన నిబంధనను ఉల్లంఘించారు. షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) సభ్యులకు వీధిలో సైకిల్ తొక్కడానికి కూడా అనుమతి లేదని ఆ ఊరి వాళ్లు పేర్కొన్నారు.

300 మీటర్ల పొడవైన వీధిలో 60 మంది నివాసితులు వెనుకబడిన కులాల వర్గానికి చెందిన నాయకర్లు. గ్రామంలోని దాదాపు 900 కుటుంబాలలో 800 మంది గౌండర్లు, నాయకర్లు వంటి ఆధిపత్య కులాలకు చెందినవారు.

ఆ వీధిలో నివాసముండే మురుగానందం (51) విలేకరులతో మాట్లాడుతూ, "అరుంధతియార్ కుల సభ్యులు వీధిలో చెప్పులతో నడవకుండా నిరోధించబడ్డారు. ఎస్సీ సభ్యులను చంపేస్తామని బెదిరింపులు మరియు దాడులు కూడా చేశారు. అగ్రవర్ణాల మహిళలు కూడా ఎస్సీ సభ్యులకు చెప్పులు తొడుక్కొని వీధిలో నడిస్తే స్థానిక దేవత మరణిస్తాడని బెదిరింపులకు దిగారు. మేం వీధికి దూరంగా ఉన్నాం. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్నాం. కొన్ని వారాల క్రితం, మేము సమస్యను దళిత సంఘాల దృష్టికి తీసుకెళ్లాం అని తెలిపాడు.

మరొక దళితుడు మాట్లాడుతూ.. "స్వాతంత్ర్యం తర్వాత అంటరానితనాన్ని నిషేధించినప్పుడు, ఆధిపత్య కులానికి చెందిన సభ్యులు ఆ ఆచారాన్ని కొనసాగించడానికి ఒక కథను అల్లారు. వీధిలో దిష్టి బొమ్మను పాతిపెట్టారు దళిత వర్గపు ప్రజలు చెప్పులతో నడిచినట్లయితే.. వారు మూడు నెలల్లో చనిపోతారంటూ కథలల్లారు. ఆ కథలను నమ్మిన అమాయకులు చెప్పులు లేకుండా నడవడం ప్రారంభించారు, ఆ పద్ధతి ఈనాటికీ కొనసాగింది.

తమిళనాడు అంటరానితనం నిర్మూలన ఫ్రంట్ (తిరుప్పూర్) కార్యదర్శి కనగరాజ్ గత వారం గ్రామాన్ని సందర్శించి ఆ దురాచారం గురించి తెలుసుకున్నారు. దళిత మహిళలకు ఆ వీధిలోకి ప్రవేశించడానికి కూడా అనుమతి లేదని కనుగొన్నారు.

ఆ సంస్థ వారు నిరసనను ప్రారంభించాలని ప్రయత్నిస్తే.. పోలీసులు అనుమతి నిరాకరించారు. ఆ తర్వాత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్), విడుతలై చిరుతైగల్ కచ్చి మరియు దళిత హక్కుల సంస్థ ఆతి తమిజర్ పేరవై వంటి రాజకీయ పార్టీల కార్యకర్తలతో పాటు ఫ్రంట్ సభ్యులు వీధిలో నడవాలని నిర్ణయించుకున్నారు. పెరియార్ వర్ధంతి రోజున (డిసెంబర్ 24) చెప్పులు వేసుకుని ఆ వీధిలో నడిచే కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు.

అక్కడితో ఆగకుండా ఆ 60 మంది సభ్యుల బృందం ఆ గ్రామంలోని రాజకాళిఅమ్మన్ దేవాలయంలోకి సైతం ప్రవేశించి.. వందలయేళ్ల మనుధర్మం ఇక చెల్లుబాటు కాదు అని తేల్చేసారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	63,710	▲ 220
22 క్యారెట్లు	58,400	▲ 200
కిలో వెండి	81,000	▲ 300



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	85
రిటైల్ (లైవ్)	రూ.	107
స్కిన్‌తో	రూ.	155
స్కిన్‌లెస్	రూ.	177

నా అవార్డూ ఇచ్చేస్తా..

ఖేల్ రత్న.. అర్జున పతకాలు వద్దు

- అవార్డులంటేనే అసహ్యం కలుగుతోంది
- రెజ్లర్ వినేశ్ ఫోగట్

న్యూఢిల్లీ : నిన్న రెజ్లర్ బజరంగ్ పునియా తన పద్మశ్రీ అవార్డు వెనక్కి ఇచ్చేశారు.. ఇప్పుడు వినేశ్ ఫోగట్ కూడా అవార్డులను ఇచ్చేస్తానంటూ ప్రకటన చేశారు. మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున్ అవార్డును వాపస్ చేయనున్నట్టు సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు.

ఇప్పటికే సాక్షి మాలిక్ కుస్తీకి గుడ్‌బై చెప్పగా, బజరంగ్ పునియా తన పద్మశ్రీని వాపస్ చేసిన విషయం విదితమే. తానూ అవార్డులను తిరిగి ఇచ్చేస్తున్నట్టు ప్రధాని మోడీకి వినేశ్ లేఖ రాశారు. ,,దేశం కోసం ఒలింపిక్ పతకాలు సాధించిన క్రీడాకారులను ఎందుకు హింసిస్తున్నారో.. దేశం మొత్తానికి తెలుసు. మీరు దేశానికి అధినేత, కాబట్టి ఈ విషయం మీకు(ప్రధాని మోడీ) కూడా తెలిసి ఉండాలి.గత ఏడాది కాలంగా ఉన్న పరిస్థితి గురించి తెలియజేయడానికే మీకు ఈ లేఖ రాస్తున్నాను.,,అని వినేశ్ పేర్కొన్నారు.

గత కొన్నేళ్లుగా మహిళా రెజ్లర్లు ఎలాంటి కష్టాలు పడ్డారన్న విషయాలను వినేశ్ లేఖలో పేర్కొన్నారు. మనం ఎంత మానసికంగా వేదన పడుతున్నామో.. అర్థం చేసుకోవాలి. ఇప్పుడు సాక్షి కూడా రిటైరైంది. అతను(రెజ్లర్ల సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్) తన ఆధిపత్యాన్ని కొనసాగించాలని ప్రకటించాడు. అతను చాలా క్రూరంగా నినాదాలు కూడా చేశాడు.

మీ జీవితంలోని ఐదు నిమిషాలు మాత్రమే తీసుకుని, మీడియాలో ఆ వ్యక్తి చెప్పే మాటలు వినండి. అతను ఏమి చేశాడో మీకే తెలుస్తుంది,, అని ఫోగట్ అన్నారు. అతను మహిళా రెజ్లర్లను 'మంత్ర' అని పిలిచాడు, మహిళా మల్లయోధులను అసౌకర్యానికి గురిచేస్తున్నట్టు టీవీల్లో బహిరంగంగా ఒప్పుకున్నాడు . మహిళలను కించపరిచే ఏ అవకాశాన్ని వదిలిపెట్టలేదు. అంతకంటే తీవ్రమైన విషయం ఏమిటంటే అది ఎంత మంది మహిళా రెజ్లర్ల జీవితాలతో ఆడుకున్నాడో..తలచుకుంటేనే ఒళ్లు జలదరిస్తోంది. భయమేస్తోందని వివరించారు.

,,ఈ సంఘటనలన్నీ మర్చిపోవడానికి చాలాసార్లు ప్రయత్నించాను. అయితే అది అంత సులభం కాదు. సార్, మిమ్మల్ని కలిసినప్పుడు కూడా ఇవన్నీ చెప్పాను. న్యాయం కోసం ఏడాది కాలంగా వీధిన పడుతున్నాం. మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. మా మెడల్స్, అవార్డుల విలువ రూ.15 అని చెబుతున్నారు. కానీ ఈ పతకాలు మా ప్రాణాల కంటే ప్రియమైనవి. మేం దేశానికి పతకాలు సాధించినప్పుడు దేశం మొత్తం మమ్మల్ని గర్వంగా భావించింది. ఇప్పుడు మా న్యాయం కోసం మేం గొంతు పెంచితే దేశద్రోహులంటున్నారు.

పద్మశ్రీ అవార్డు తిరిగి ఇచ్చే నిర్ణయాన్ని బజరంగ్ ఏ పరిస్థితిలో తీసుకున్నారో నాకు తెలియదని వినేశ్ అన్నారు. ,,ప్రస్తుత పరిస్థితుల్లో నా అవార్డులపై నాకూ అసహ్యం మొదలైంది. నాకు ఈ అవార్డులు వచ్చినప్పుడు మా అమ్మ మా ఇరుగుపొరుగున మిఠాయిలు పంచి, టీవీలో వినేశ్ వార్త వచ్చిందని, ఇరుగు పొరుగు వాళ్ళు చూడాలని చెప్పింది.

మా అత్త మా పరిస్థితిని టీవీలో చూసి మా అమ్మతో ఏం చెబుతుందో అని చాలా సార్లు భయపడిపోతుంటాను ,,అని వినేశ్ పేర్కొన్నారు. ,,భారతదేశంలోని ఏ తల్లీ తన కూతురు ఈ స్థితిలో ఉండాలని కోరుకోదు. ఇప్పుడు నేను అవార్డును అందుకున్నాననే ఇమేజ్‌ను వదిలించుకోవాలని అనుకుంటున్నాను, ఎందుకంటే అది ఒక కల, ఇప్పుడు జరుగుతున్నది వాస్తవం. నాకు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న , అర్జున్ అవార్డులు ఇచ్చారు..కానీ ఇప్పుడు నా జీవితంలో ఎలాంటి అర్థం లేదు. ప్రతి స్త్రీ గౌరవప్రదంగా జీవించాలని కోరుకుంటుంది. కాబట్టి, ప్రధానమంత్రి సార్, గౌరవంగా జీవించే మార్గంలో ఈ అవార్డులు మాకు భారంగా మారకుండా ఉండేందుకు నా మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున్ అవార్డులను మీకు తిరిగి ఇవ్వాలనుకుంటున్నాను.,,అని లేఖలో వినేశ్ ఫోగట్ పేర్కొన్నారు. వినేష్ ఫోగట్ 2016లో అర్జున్ అవార్డును, 2020లో మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును అందుకున్నారు. ఖేల్ రత్న అనేది భారత క్రీడారంగంలో అతిపెద్ద అవార్డు. ఇండియన్ రెజ్లింగ్ ఫెడరేషన్ ఎన్నికల్లో బ్రిజ్ భూషణ్ సింగ్‌కు సన్నిహితుడైన సంజయ్ సింగ్ గెలిచిన కొద్ది గంటల్లోనే, రెజ్లర్ సాక్షి మాలిక్ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం విదితమే. ఆ తర్వాత మరుసటి రోజు బజరంగ్ పునియా కూడా తన పద్మశ్రీని తిరిగి ఇచ్చారు. గత శుక్రవారం ప్రధాని నివాసం ఎదురుగా ఉన్న ఫుట్‌పాత్‌పై పతకాన్ని ఉంచి నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఇంతగా రెజ్లర్లు ఆందోళన చేస్తున్నా..కేంద్రం సార్వత్రికం వైపే చూస్తోందని క్రీడాపండితులు విశ్లేషిస్తున్నారు.

గ్రీన్ ఎనర్జీలో అదాని రూ.9,350 కోట్ల పెట్టుబడులు

ముంబయి : అదానీ గ్రీన్ ఎనర్జీ (ఏజీఎల్)లో అదాని గ్రూపు రూ.9,350 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఇందుకోసం డిసెంబర్ 26న ప్రమోటర్లకు ఒక్కో షేరు ధర రూ.1,480.75 చొప్పున రూ.9,350 కోట్ల విలువ చేసే ప్రిఫరెన్షియల్ వారెంట్ల జారీకి ఎజిఎల్ డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది. ఈ నిధులను డెలివరేజింగ్, వేగవంతమైన మూలధన వ్యయం కోసం ఉపయోగించబడతాయని పేర్కొంది. 2030 నాటికి 45 గిగావాట్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రకటనతో మంగళవారం బిఎస్ఇలో అదాని గ్రీన్ ఎనర్జీ షేర్ 5 శాతం పెరిగి రూ.1,617 వద్ద ముగిసింది.

మోడీ విమర్శకులే టార్గెట్

అమెరికాలో రహస్య ఆపరేషన్

- బీజేపీ నేతల అండదండలు
- బయటపెట్టిన వాషింగ్టన్ పోస్ట్

న్యూఢిల్లీ : అమెరికాలో ప్రధాని నరేంద్ర మోడీని విమర్శిస్తున్న వారిపై ఓ రహస్య ఆపరేషన్ నడుస్తోంది. డిస్ఇన్ఫో ల్యాబ్ అనే సంస్థ ఈ ఆపరేషన్‌ను చేపట్టింది. వాస్తవానికి 2020 నుండే ఈ సంస్థ మోడీ విమర్శకులను లక్ష్యంగా చేసుకొని వివిధ పత్రాల ద్వారా, సామాజిక మాధ్యమాలలో పోస్టుల ద్వారా దుష్ప్రచారం సాగిస్తోందని వాషింగ్టన్ పోస్ట్ పత్రిక తెలిపింది. అయితే ఈ సంస్థ తనను తాను నిస్పాక్షిక పరిశోధనా సంస్థగా చెప్పుకోవడం విశేషం.

భారత్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న అంతర్జాతీయ కుట్రలో అమెరికా ప్రభుత్వ అధికారులు, పరిశోధకులు, మానవ హక్కుల గ్రూపులు, భారతీయ అమెరికన్లు భాగస్వాములుగా ఉన్నారని ఈ సంస్థ నిందించింది. అయితే ఈ ఆరోపణలకు తగిన ఆధారాలేవీ అది చూపలేదు. మోడీ అనుకూలురు అమెరికాలోని భారతీయులపై అవాకులు చవాకులు పేలుతున్నారని, ఈ ఆరోపణలన్నీ భారత్‌లోని సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్నాయని వాషింగ్టన్ టైమ్స్ తెలిపింది.



ఎక్కడిదీ ల్యాబ్?

డిస్ఇన్ఫో ల్యాబ్‌కు లెఫ్టినెంట్ కల్నల్ దివ్య శథపతి వ్యవస్థాపకుడు. ప్రస్తుతం దానిని ఆయనే నడుపుతున్నారు. 39 సంవత్సరాల ఈ ఇంటెలిజెన్స్ అధికారికి మన దేశానికి చెందిన రిసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా) సంస్థతో సంబంధాలు ఉన్నాయి. ప్రారంభంలో ఈ సంస్థ సుమారు 12 మంది ప్రైవేటు కాంట్రాక్టర్లతో ఏర్పడింది. ఆ తర్వాత న్యూఢిల్లీ నుండి మకాం మార్చింది. మోడీ ప్రభుత్వాన్ని విమర్శించే విదేశీయుల పేరుప్రతిష్టలను దెబ్బతీసేందుకు రహస్య కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

బీజేపీ, దాని అనుబంధ సంస్థల విమర్శలు, ఆరోపణలకు ఆన్‌లైన్‌లో ప్రాచుర్యం కల్పించడమే డిస్ఇన్ఫో ల్యాబ్ ప్రధాన ఉద్దేశం. దీనికి హిందూ జాతీయతావాదులతో విస్తృత సంబంధాలు ఉన్నాయి. బీజేపీ సీనియర్ నేతలు, ఇంటెలిజెన్స్, సైనిక అధికారులతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తోంది. సామాజిక మాధ్యమం...ముఖ్యంగా 'ఎక్స్'పై దీని ప్రభావం ఎక్కువ.

ఇది కేజీబీ ఎత్తుగడ వంటిదే

భారత జాతీయ భద్రతా ప్రయోజనాలు, రాజకీయ లక్ష్యాల మధ్య ఉన్న అస్పష్ట రేఖపై వాషింగ్టన్ పోస్ట్ పత్రిక తరఫున పరిశోధనాత్మక నివేదికను రూపొందించిన విశ్లేషకులు అసహనం వ్యక్తం చేశారు. దీనిని ప్రచ్ఛన్న యుద్ధ కాలం నాటి కేజీబీ (రష్యా ఇంటెలిజెన్స్ సంస్థ) ఎత్తుగడతో పోల్చారు. భారతీయ ఇంటెలిజెన్స్ అధికారులు అమెరికా విమర్శకులను నిజంగానే అగౌరవపరుస్తుంటే అది అసమ్మతిపై మోడీ ప్రభుత్వ వైఖరిని ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు.

డిస్ఇన్ఫో ఆరోపణలు

డిస్ఇన్ఫో ల్యాబ్ 28 నివేదికలను ప్రచురించింది. భారత్ లక్ష్యంగా బిలియనీర్ జార్జ్ సొరోస్, ముస్లిం బ్రదర్‌హుడ్, పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ వంటి సంస్థలు ఆర్థిక సాయం చేస్తున్నాయని ఈ సంస్థ తరచుగా చెబుతోంది. ఈ నిధులకు, అమెరికాలో మోడీని విమర్శిస్తున్న వారికి మధ్య సంబంధం ఉన్నదని ఆరోపిస్తోంది. వీరిలో డెమొక్రటిక్ పార్టీ సభ్యురాలు, అమెరికా ప్రతినిధి ప్రమీలా జయపాల్, భారతీయ అమెరికన్లు కూడా ఉన్నారని నిందించింది. డిస్ఇన్ఫో ల్యాబ్ నివేదికలను ప్రజల్లోకి తీసికెళ్లడంలో తాజిందర్ బగ్గా, సంజు వర్మ, కపిల్ మిశ్రా వంటి బీజేపీ నేతలు కీలక పాత్ర పోషిస్తున్నారు.

డిస్ఇన్ఫో ల్యాబ్ నివేదికలు అమెరికా శాసనకర్తలపై ప్రభావం చూపాయని, ఈ నేపథ్యంలోనే కుల వివక్ష, విపత్తు నిర్వహణ వంటి వివిధ అంశాలపై అక్కడ చర్చలు జరిగాయని వాషింగ్టన్ పోస్ట్ పత్రిక తెలిపింది. అయితే ఈ ఆరోపణలన్నింటినీ డిస్ఇన్ఫో ల్యాబ్ తోసిపుచ్చింది. తనకు ప్రభుత్వ సంస్థలతో సంబంధమే లేదని స్పష్టం చేసింది. తనది స్వతంత్ర సంస్థ అని, దుష్ప్రచారాన్ని ఎండగట్టడమే తన పని అని చెప్పుకుంది.

'మీ-సేవ..' బతుక్కి లేదు భరోసా..



(మొదటిపేజీ తరువాయి)

ఇతర ప్రాంతాల్లో పనిచేసే మీసేవా ఆపరేటర్ల వేతనం రూ.8 నుంచి 10 వేల లోపే... గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 20 ఏండ్లుగా మీ-సేవా మేనేజర్ జీతం రూ.17వేలు. హౌస్‌కీపింగ్‌లో పనిచేసే ఉద్యోగి జీతం నెలకు రూ.5,305 మాత్రమే. జిల్లాల్లో వీరికిచ్చే వేతనాలు మరింత తక్కువ. 1998లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వంద ఈ-సేవా కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత వీటి పేరును 'మీ-సేవ'గా మార్చారు. దాదాపు 600 మందికి పైగా ఉద్యోగులు అప్పటి నుంచీ ఇక్కడ పనిచేస్తున్నారు. వీరికెవ్వరికీ కనీస వేతనాలు లేవు. జీతాలు పెంచాలని అనేకసార్లు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేసిన ఫలితంగా మూడేండ్ల క్రితం నుంచి ఏటా మూడు శాతం పెంచుతామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం కాస్తో కూస్తో వేతనాలు పెంచుతున్నది. మీ-సేవ కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎవర్నీ కనీసం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా కూడా గుర్తించకపోవడం గమనార్హం. ఐటీ శాఖ పరిధిలోని తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ (టీఎస్‌టీఎస్) ద్వారా మీసేవా కేంద్రాల నిర్వహణ కొనసాగుతున్నది. కానీ ఉద్యోగులకు జీతాలు ఇచ్చేందుకు మాత్రం ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య దళారీ వ్యవస్థను (ఏజెన్సీ) ఏర్పాటు చేశారు. ఈ దళారీ ఏజెన్సీలు రికార్డుల్లో చూపించే వేతనాలకు, ఉద్యోగులకు ఇస్తున్న జీతాలకు సంబంధం లేదు. పైపెచ్చు ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్)లో ఉద్యోగి జీతం నుంచే యాజమాన్య వాటా కూడా కట్ చేస్తున్నారు. రికార్డుల్లో ఎక్కువ జీతం ఇస్తూ, పీఎఫ్‌ను తామే చెల్లిస్తున్నట్టు చూపిస్తున్నారు. ఏడాది క్రితం ఉద్యోగులకు ప్రభుత్వానికి మధ్య దళారీ సంస్థగా వ్యవహరించిన 'కేటలాగ్ ఏజెన్సీ' పీఎఫ్ సొమ్మును స్వాహాచేసి, ఉద్యోగుల కడుపులు కొట్టింది. దీనిపై ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్‌రంజన్‌కు ఫిర్యాదు చేస్తే, సదరు సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి, మరో దళారీ సంస్థ గ్లోబస్ ప్రయివేట్ లిమిటెడ్‌కు బాధ్యతలు అప్పగించి చేతులు దులుపుకున్నారు. 'కేటలాగ్' స్వాహా చేసిన సొమ్మును మాత్రం ఉద్యోగుల పీఎఫ్ ఖాతాల్లో జమచేయలేదు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని ప్రకటించింది. ఈనెల 28వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలంటే 'మీ-సేవా' కేంద్రాలే వారధి. ఇప్పటికే సిబ్బంది సంఖ్య తక్కువగా ఉండటంతో పదిమంది చేయాల్సిన పనిని నలుగురు ఉద్యోగులే చేస్తున్నారు. అన్ని కార్యాలయాల్లో ఉద్యోగులు 12 గంటలకు పైగా పనిచేస్తున్నారు. తీవ్రమైన శారీరక, మానసిక ఒత్తిళ్లకు గురువుతున్నారు. గ్రేటర్ పరిధిలోని ఒక్కో మీసేవా కేంద్రంలో రోజుకు 500 నుంచి 700 ట్రాన్సాక్షన్స్ జరుగుతున్నాయి. కొన్ని చోట్ల మహిళా ఉద్యోగినులకు మరుగుదొడ్లు కూడా లేవు. ఫ్యాన్లు అలంకారం ప్రాయంగా మిగిలాయి. కంప్యూటర్ల కోసం అవసరమైన ఏసీల ఊసే లేదు. నిత్యం వందలాదిమంది ప్రజలు మీసేవా కేంద్రాలకు వస్తున్నారు. వారికోసం కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదు. తమ జీతాలు, సౌకర్యాల కోసం మీసేవా ఉద్యోగులు అనేకసార్లు ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్‌కు విన్నవించారు. వినతిపత్రాలు ఇచ్చారు. ఉద్యోగులు ఎప్పుడు వినతిపత్రాలు ఇచ్చినా 'డిస్కస్' అని రాసి పంపడం తప్ప, ఒక్క సమస్యా పరిష్కారమైన దాఖలాలు లేవు.

చాలా బాధగా ఉంది



20 ఏండ్ల సర్వీసు, వయసంతా ఇక్కడ సేవ చేయడంతోనే ఐపోయింది. భవిష్యత్‌పై ఆశతో ఇక్కడే కొనసాగుతున్నాం. ప్రభుత్వం మా సేవల్ని గుర్తించాలి. సర్వీసును రెగ్యులరైజ్ చేయాలి. కష్టాలతో మా కన్నీళ్లు ఇంకిపోయాయి.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాకు న్యాయం చేయాలి.

డీ ముత్యాలరావు, మీ-సేవ మేనేజర్

కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించాలి



ప్రజలకు ప్రభుత్వ పథకాలు మీసేవా కేంద్రాల ద్వారానే అమలవుతున్నాయి. ఇక్కడి ఉద్యోగులను మాత్రం సర్కారు పట్టించుకోవట్లేదు. వారిని కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించాలి. కనీస వేతనాలు ఇవ్వాలి. సిబ్బంది సంఖ్య పెంచాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి.

జే వెంకటేష్, గౌరవాధ్యక్షులు తెలంగాణ మీ-సేవా ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)

ఈ జీతాలతో ఎలా బ్రతకాలి?



చాలీచాలని జీతాలతో ఆర్థికంగా నానా అవస్థలు పడుతున్నాం. అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చాం. రోడ్లెక్కి ఆందోళనలు చేశాం. సర్దుకుపోవడమే తప్ప, సమస్యలు పరిష్కరించుకోలేకపోతున్నాం. కనీసం కొత్త ప్రభుత్వమైనా మా సమస్యల్ని పరిష్కరించాలి. మమ్మల్ని ఉద్యోగులుగా గుర్తిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలి.

ఆర్ సురేష్, అధ్యక్షులు తెలంగాణ మీ-సేవా ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)

20 ఏండ్ల సర్వీసు...



20 ఏండ్లుగా మీసేవలో పనిచేస్తున్నా. ఇప్పటికి నా జీతం కేవలం రూ.13వేలు. కుటుంబాలతో ఎలా బ్రతకాలి. ఈ తక్కువ జీతాలతో వీరెలా బ్రతుకుతారు అని కనీసం ప్రభుత్వాలు ఆలోచన చేయవా? తలుచుకుంటే కడపుతరుక్కు పోతుంది. ఏం చేయలేని నిస్సహాయులుగా ఉండిపోతున్నాం.

అరుంధతి, మీ-సేవా ఉద్యోగి

చట్టాలు లేవా సార్...



మేం ప్రభుత్వానికి పన్నులు వసూలు చేసి ఇస్తున్నాం. మా సేవల్ని గుర్తించడానికి ఉన్న అవరోధాలు ఏంటి? అనేక చట్టాలు ఉన్నాయి కదా...మాకు ఏ చట్టం వర్తించదా? ప్రభుత్వమే ఇలా వివక్షకు పాల్పడితే మేం ఎవరికి చెప్పుకోవాలి సార్. సీఎం రేవంత్‌రెడ్డి గారు తక్షణం మా సమస్యలు పరిష్కరించాలి. మమ్మల్ని ఉద్యోగులుగా గుర్తించాలి.

షాలినీ, మీ-సేవా ఉద్యోగి

సింగరేణి పరిరక్షించాలంటే

- ఏఐటీయూసీని గెలిపించాలి
- బీఆర్ఎస్ స్వేదంతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సింగరేణి కాలరీస్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని సింగరేణి వర్కర్స్ యూనియర్ గౌరవాధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. కొత్త గనుల్లేకుంటే 15, 20 ఏండ్లలో సింగరేణి మూతపడే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఐఎన్‌టీయూసీలో ఉన్న వాళ్లు బీఆర్ఎస్ అధికారంలో వచ్చాక టీబీజీకేఎస్‌లో చేరారని చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో టీజీబీకేఎస్ నుంచి మళ్లీ ఐఎన్‌టీయూసీలో చేరుతున్నారని అన్నారు. ఒకప్పుడు 1.19 లక్షల మంది కార్మికులున్న సింగరేణిలో ప్రస్తుతం ఆ సంఖ్య 39 వేలకు తగ్గిందని వివరించారు. సింగరేణి సీఎండీగా తొమ్మిదిన్నరేండ్లుగా ఒక్కరే కొనసాగుతున్నారని చెప్పారు. గుర్తింపు సంఘం, ఆయనకు మధ్య క్విడ్‌ప్రోకో జరిగిందన్నారు. సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్ మధ్య త్రిముఖ పోటీ ఉందని చెప్పారు. కాంగ్రెస్, సీపీఐకి మధ్య తగువుల్లేవని స్పష్టం చేశారు. అయితే సింగరేణి ఎన్నికలు రాజకీయ పార్టీలకు సంబంధం లేదన్నారు. బీఆర్ఎస్ స్వేదం చిందించి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఎద్దేవా చేశారు. చెమటలు చిందించి ఆస్తులను పెంచితే ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సృష్టించిన సంపద అంతా ఎటుపోయిందని అడిగారు. సింగరేణి, ఆర్టీసీ, ట్రాన్స్‌కో, జెన్‌కో, పౌరసరఫరాల సంస్థలను అప్పులపాలు చేసిందన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు రావాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఎన్ బాలమల్లేశ్ ఈటి.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 28న హైదరాబాద్‌కు అమిత్‌షా

- కొంగర కలాన్‌లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఈ నెల 28న హైదరాబాద్ రానున్నట్టు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో జరగనున్న బీజేపీ విస్తత స్థాయి సమావేశంలో అమిత్‌షా పాల్గొంటారని తెలిపారు. పార్టీ మండల అధ్యక్షులు, అసెంబ్లీ కన్వీనర్లు, ఇంచార్జులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు, మోర్చాల జాతీయ పదాధికారులు, రాష్ట్ర, జాతీయ కార్యవర్గ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, జాతీయ స్థాయి నాయకులు పాల్గొనే ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, రానున్న పార్లమెంట్ ఎన్నికలపై చర్చించనున్నట్టు తెలిపారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో అనుకున్న మేరకు ఫలితాలు రానప్పటికీ, పార్టీ ఓటింగ్ శాతంతో పాటు సీట్లు పెరిగాయని తెలిపారు. అవినీతి రహిత, కుటుంబ జోక్యం లేని, ప్రజా పరిపాలన దేశంలో మరోసారి రాబోతోందనీ. భారీ మెజార్టీతో మోడీ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో డబుల్ డిజిట్‌తో మెజారిటీ ఎంపీ స్థానాలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. పదో సిక్కు గురువు గురు గోవింద్ సింగ్ వారసుల పోరాటాలకు చిహ్నంగా దేశ వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన వీర బాల్ దివస్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించినట్టు తెలిపారు.

దేశ సమైక్యతే మా ధ్యేయం

రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న బీజేపీ

- ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అన్ని శక్తులూ ఏకం కావాలి
- సీపీఐ నేతల పిలుపు
- హైదరాబాద్‌లో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశ సమైక్యత, సమగ్రతను కాపాడటమే తమ ధ్యేయమని సీపీఐ నేతలు అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నదని విమర్శించారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు. మతోన్మాద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అరుణపతాకాన్ని ఎగురవేశారు. 'జోహార్ అమరవీరులకు, లాంగ్‌లీవ్ సీపీఐ. వర్ధిల్లాలి ప్రజాపోరాటాలు, లాంగ్‌లీవ్ మార్క్సిజం లెనినిజం' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అంతకుముందు హిమాయత్ నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ నుంచి మఖ్దూంభవన్ వరకు రెడ్ షర్ట్ వాలంటీర్లు భారీ కవాతు నిర్వహించారు.

మోడీ-షా క్రిమినల్ గ్యాంగ్ : నారాయణ

ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా క్రిమినల్ గ్యాంగ్ అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. రాజ్యాంగ వ్యవస్థలను మోడీ ప్రభుత్వం ధ్వంసం చేస్తున్నదనీ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియా కూటమిని బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. వామపక్షాల భాగస్వామ్యం లేకుండా అది బలపడడం సాధ్యం కాదన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో నాటకీయంగా పొగబాంబు కుట్ర చేసి అందరి దృష్టిని మళ్లించి విపక్ష ఎంపీలను బహిష్కరించడం ద్వారా బీజేపీ తాను కోరుకున్న బిల్లులను ఆమోదించుకున్నదని విమర్శించారు.

పొగబాంబు ఘటనను ముందస్తు నాటకంగా ఆయన అభివర్ణించారు. దేశాన్ని కాపాడుకోవాలంటే ముందు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. మోడీ సర్కారు అధికారంలో ఉంటే అది సాధ్యం కాదన్నారు. స్వాతంత్ర్యోద్యమం, సాయుధ పోరాటంలో ఆర్ఎస్ఎస్ పాల్గొనలేదనీ, బ్రిటీష్, నిజాం సర్కారుకు అనుకూలంగా వ్యవహరించిందని విమర్శించారు. దేశానికి వామపక్షాలు ప్రమాదమా?, సంఘ్‌పరివార్ శక్తులు ప్రమాదమా? తేల్చాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మంలో ప్రజలు పాటించే అంశాల్లేవన్నారు. హక్కుల కోసం రాజకీయ పోరాటం చేయాలనీ, గ్రామీణ, పట్టణాల వరకు కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సమస్యలపై పోరాడేది ఎర్రజెండా : కూనంనేని

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందంటూ కొందరు వ్యాఖ్యానిస్తున్నారనీ, సృష్టి, గాలి, భూమి, నీరు, ఆకాశం, విశ్వం ఉన్నంత వరకు ఎర్రజెండా అజరామరం అని స్పష్టం చేశారు. శ్రామికులకు మార్క్సిజం వెలుగురేఖలు అందించిందని చెప్పారు. దేశంలో రైతు ఆత్మహత్యలు, మహిళలపై లైంగిక దాడులు, దౌర్జన్యాలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లయినా ప్రజలు ఇంకా దుర్భర స్థితిలో బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో అడిగే వాడు లేకుంటే దోపిడీ యథావిధిగా కొనసాగుతుందని హెచ్చరించారు. కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు.



విప్లవం కోసం పుట్టిందే కమ్యూనిస్టు పార్టీ : సురవరం

కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల పుట్టింది కాదనీ, విప్లవం కోసం పుట్టిందని సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. డబ్బు, మద్యం, కులం ప్రభావం తీవ్రంగా ఉన్నందున ఎన్నికల్లో కమ్యూనిస్టులు అనుకున్న సీట్లు సాధించలేకపోతున్నారని చెప్పారు. దోపిడీని అంతమొందించడం కోసమే కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందన్నారు. ఉద్యమాల ద్వారానే వామపక్ష, లౌకిక, ప్రాంతీయ పార్టీల మధ్య ఐక్యత సాధ్యమవుతుందని చెప్పారు. వివక్ష, దోపిడీని ప్రతిఘటించాలని కోరారు. మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. హక్కుల కోసమే కాకుండా అధికారం కోసం కమ్యూనిస్టులు పోరాడాలని స్వాతంత్ర్య సమరయోధులు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు పి ప్రేంపావని మాట్లాడుతూ మనుధర్మం, సనాతన ధర్మం పేరుతో మహిళలను బీజేపీ ప్రభుత్వం మధ్యయుగాలనాటికి తీసుకెళ్తున్నదని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహ నాయకులను వేదికపైకి ఆహ్వానించగా, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్ వందన సమర్పణ చేశారు.

సీనియర్ నేతలకు సన్మానం

సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులను సన్మానించారు. సురవరం సుధాకర్ రెడ్డి, కందిమళ్ల ప్రతాప్ రెడ్డి, ఏటుకూరి ప్రసాద్, ఏటుకూరి కృష్ణమూర్తికి శాలువాలు కప్పి సన్మానించారు. డాక్టర్ బీవీ విజయలక్ష్మి సోదరి, అమెరికాలో ఉంటున్న రాజ్యలక్ష్మి మనవరాలు రీమ, మనవడు రోషన్ రూ.25 వేల విరాళాన్ని చెక్కు రూపంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు అందజేశారు. సురవరం సుధాకర్‌రెడ్డి, విజయలక్ష్మి దంపతులు మరో రూ.25 వేల విరాళాన్ని అందజేశారు. ప్రముఖ సాహితీవేత్త ఏటుకూరి ప్రసాద్ రూ.10 వేల విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీఎస్ బోస్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి, రావినారాయణ రెడ్డి మనవరాలు రావి ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -నాగోల్

సాయి శాంతి సహాయ సేవా సమితి, స్త్రీ హస్తిన మహిళా మండలి 2024 నూతన క్యాలెండర్‌ను మంగళవారం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసగుప్త ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నవీన్ గోరంట్ల సీతా రామయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు అభినందలు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగిరింత నర్సింహారెడ్డి మంగళవారం న్యూ ఎమ్మెల్యే క్వాటర్స్‌లో తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి, ప్రత్యేకంగా అభి నందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలనలో

ప్రతీ పేదవాడికి లబ్ది చేకూరుస్తాం

● మంత్రులు పొన్నం ప్రభాకర్, డి.శ్రీధర్ బాబు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి లబ్ది చేకూరుస్తామని మంత్రులు పొన్నం ప్రభాకర్, డి. శ్రీధర్ బాబులు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 150 వార్డులకు నియమించిన టీమ్ లీడర్లు, సర్కిళ్ల స్పెషల్ ఆఫీసర్లు, జోనల్, డిప్యూటీ కమిషనర్లతో ప్రజా పాలన పై ఏర్పాట్లను మంగళవారం బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మంత్రులు ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మంత్రి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా వచ్చి అధికారులకు సమస్యలను తెలియ జేస్తారన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఆరు జోన్లు, ముప్పై సర్కిళ్ల పరిధిలోని ప్రజల వద్దకు అధికారులు వెళ్లి డేటా కలెక్షన్ చేస్తారని తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలు వస్తారు కనుక ప్రతి డివిజన్‌లో నాలుగు ప్రాంతాలలో టీం లీడర్లను అందుబాటులో ఉంచామని, టీం లీడర్‌తో పాటుగా ఏడుగురు సభ్యులు ఉంటారని చెప్పారు.

మహిళలకు, దివ్యాంగులకు ప్రత్యేకమైన లైన్ ఉంటుందన్నారు. ప్రతి వార్డు కు టైం టేబుల్ ఇచ్చామని, డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు టైం టేబుల్ ఉంటుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ఆ వార్డులలో సమాచారం ఇస్తారని, ప్రతీ ఒక్క లబ్దిదారుడికి అవకాశం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతీ వార్డుకు ఇన్‌చార్జీలను కేటాయించామని, ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. బుధవారం స్పెషల్ ఆఫీసర్లు, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే ఎమ్మెల్సీలతో సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వార్డులో నాలుగు లొకేషన్లలో కౌంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రతీ దరఖాస్తుకు అధికారులు రిసిప్ట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు నాలుగు కోట్ల మంది మహిళలు ఉచిత బస్ ప్రయాణం చేశారని గుర్తు చేశారు. మరిన్ని కొత్త బస్సుల కొనుగోలకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డేటా కలెక్షన్ తర్వాతే గైడ్ లైన్స్ ఫ్రేమ్ చేస్తామని అన్నారు. ప్రస్తుతం పెన్షన్ తీసుకుంటున్న వారు అప్లికేషన్ పెట్టాల్సిన అవసరం లేదని, లేని వారు అప్లికేషన్ పెట్టుకోవాలని స్పష్టం చేశారు. ఈ నెల 27న ప్రజా పాలన కు సంబంధించిన దరఖాస్తు ఫారంను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న నేపథ్యంలో అందరి అనుమానాలు, సందేహాలు నివత్తి అవుతాయని తెలిపారు. పథకాలు అమలు కావాలంటే అధికారుల భాగస్వామ్యం, ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. మేయర్ గద్వాల్ విజలక్ష్మి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజల నుండి అందే ప్రతీ దరఖాస్తును తీసుకోవాలని కోరారు. గతంలో జీహెచ్ఎంసీ అనేక సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడంలో ఉద్యోగులు సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.

జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ఏర్పాట్లను మంత్రులకు జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ వివరించారు. కమిషనర్ మాట్లాడుతూ... 600 లొకేషన్లలో దరఖాస్తుల స్వీకారణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.ఆరు గ్యారంటీలు కాకుండా ఇతర సమస్యలకు సంబంధించిన దరఖాస్తుల కోసం ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసి స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు, జోనల్ అధికారులు, టీమ్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

'సీపీఐ పార్టీది

సువర్ణ అక్షరాలతో లిఖించిన చరిత్ర'



నవతెలంగాణ- నాగోల్

ఎంతోమంది అమరవీరుల త్యాగాలు, బలి దానాలు, అజయమైన పోరాటాలతో సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్రాచారి అన్నారు. నాగోల్ చౌరస్తా గాంధీ సెంటర్లో భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు బొడ్డుపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల కార్యదర్శి పి .రామనారాయణ, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి ఎస్. శేఖర్ రెడ్డిలతో కలిసి పార్టీ జెండా ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మికుల, కర్షకుల, కష్టజీవుల పక్షపాతిగా సీపీఐ ఎర్రజెండా పార్టీ పనిచేస్తుందని అన్నారు. తర్వాత ఎస్. శేఖర్‌రెడ్డి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కందుల. సుధాకర్, ఎం. ప్రవీణ్ కుమార్, బి. నరసింహ, బి. రాములు గౌడ్, సంజన, మల్లేష్, లలిత, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హయత్ నగర్

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హయత్ నగర్



మండల పరిధిలోని మండల కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, నాంచారమ్మ బస్తీలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ వద్ద కందుల సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి హాజరై మాట్లాడారు. ఈ దేశ స్వాతంత్రం కన్నా ముందు ఆవిర్భవించింది సీపీఐ పార్టీని గుర్తుచేశారు. దేశ స్వాతంత్రం తోపాటు బ్రిటిష్ ప్రభుత్వంలో కార్మికులు, కర్షకుల హక్కుల కోసం.. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల కోసం 99 సంవత్సరాలుగా కొట్లాడుతున్న ఏకైక పార్టీ సీపీఐ పార్టీ అని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తోపాటు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిందన్నారు. దున్నే వాడికే భూమి అని నినదిస్తూ వేల ఎకరాల భూమిని పెంచిన చరిత్ర కమ్యూనిస్టులదని గుర్తుచేశారు. మతోన్మాద బీజేపీ ప్రభుత్వం ఈదేశంలోని ప్రజానీకాన్ని కులాలు, మతాల వారీగా విభజించి, పాలించే విధానాన్ని కొనసాగిస్తుందని ఆరోపించారు. పేదలకు అందించాల్సిన పాలనను కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.వై.ఎఫ్.జిల్లా అధ్యక్షులు పోలోజు, లక్ష్మణాచారి, ఎ.ఐ.ఎస్.ఎఫ్. జిల్లా ఉపాధ్యక్షులు సామిడి, వంశీ వర్ధన్ రెడ్డి, మండల సహాయ కార్యదర్శి రమావత్ సక్రు, శ్రీదేవి, పార్టీ సీనియర్ నాయకులు సోమన్న, కార్యవర్గ సభ్యులు సరిత, అరుణ, కళ్యాణి, సుజాత, అనిత, పారిజాత సౌజన్య, శ్రీను, అరుణ్, క్రిష్ణ, నాగేష్, వినోదు, జాని, చంటి, వెంకట్, శోభన్

నవతెలంగాణ - సంతోష్ నగర్

99వ భారత కమ్యునిష్టు పార్టీ ఆవిర్భావం సందర్భంగా సింగరేణి కాలనీలో మహమూద్ డివిజన్ కార్యదర్శి అధ్యక్షతన సీపీఐ సీనియర్ నాయకులు ఆర్.శంకర్ నాయక్ మంగళవారం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భూమి ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని, కార్మిక, కర్షక, బడుగు, బలహీన ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. డివిజన్‌లోని గుడిసె వాసులకు పట్టాలు వచ్చే వరకూ సీపీఐ పోరాటం చేస్తుందని మహమూద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు శాఖ కార్యదర్శి అంజయ్య, దశరత్ నాయక్, మహిళా నాయకురాలు సక్రీ బాయి, రేష్మ, రాజునాయక్, వెంకటేష్, సల్మాన్ పాల్గొన్నారు.



నవతెలంగాణ - తుర్కయంజాల్

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను తుర్కయంజల్ మున్సిపాలిటీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తుర్కయంజాల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించే శక్తి ఎర్రజెండాకు మాత్రమే ఉందన్నారు. డిసెంబర్ 26, 1925లో కాన్పూర్లో ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) భారత స్వతంత్ర పోరాటంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాంకు వ్యతిరేకంగా పోరాడి 4000 మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజలకు పది లక్షల ఎకరాలను పంచిన చరిత్ర ఎర్ర జెండాది మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పి. శివకుమార్ గౌడ్, కాటంరాజు, అనురాధ, విజయ, పల్లపు శివకుమార్, భాస్కర్, సుందరమ్మ, ఆనంద్, గువ్వల రాజు, ప్రవీణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ - మీర్ పేట్

ప్రజలకు అండగా ఉండేది ఎర్రజెండా ఒక్కటే అని తెలంగాణ రాష్ట్ర సీపీఐ కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థపక దినోత్సవం సందర్భంగా మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలో లెనిన్ నగర్ లో పార్టీ కార్యాలయం ముందు బాలాపూర్ మండల సమితి ప్రధాన కార్యదర్శి అయోధ్య వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎం నరేందర్, లెనిన్ నగర్ శాఖ కార్యదర్శి పిచ్చి రాజు, అంజయ్య, దశరథం, శేఖర్ రెడ్డి, మహిళా సంఘం నాయకురాలు రజియా బేగం, మిర్యాల లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

● మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో 12వ డివిజన్ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్‌తో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మూడు సంవత్సరాలుగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ పరిశీలనలో కార్పొరేటర్ యాతం పవన్, మాజీ ఎంపీటీసీ జంగయ్య, నాయకులు సతీష్ గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

'ఓల్డ్ సిటీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి'



నవతెలంగాణ- సంతోష్ నగర్

ఓల్డ్ సిటీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సీపీఎం నాయకులు ఎం బాలు నాయక్ అన్నారు. యాకత్పురా నియోజకవర్గ పరిధిలోని రెయిన్ బజార్ డివిజన్ సీపీఎం శాఖ వార్షిక సభను మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా ఓల్డ్ సిటీ ప్రాంతం మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. మెట్రో రైలు ను సిబిఎస్ నుండి ఫలక్నామ వరకు నిర్మిస్తానని చెప్పి ఇప్పటికీ నిర్మించలేదన్నారు. రోడ్లు, డ్రైనేజీ, కరెంటు వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. హైదరాబాద్ మహానగరం అని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు ... హైటెక్ సిటీ, మాదాపూర్ చుట్టుపక్కల ప్రాంతాలను అభివృద్ధి చేయడం తప్ప, ఓల్డ్ సిటీని మాత్రం ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఓల్డ్ సిటీపై శ్రద్ధ పెట్టి, సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం సభలో ఏకగ్రీవంగా శాఖ కార్యదర్శిగా అలీ అబ్బాస్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ సభ్యులు అన్వర్ ఖాన్, అత్తర్ బేగం, జాఫర్, మిస్కిన్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

మహా పడి పూజలో ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ -నాగోల్

నాగోల్ డివిజన్‌లోని జైపూర్ కాలనీలో మంగళవారం జరిగిన అయ్యప్ప స్వామి మహా పడి పూజకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వహణ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త హాజరయ్యారు. దిల్‌సుఖ్‌నగర్‌లో మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్తా ఆధ్వర్యంలో, అదేవిధంగా ఎగ్ మల్లేశం గార్డెన్ జైపూర్ కాలనీలో పల్లె మహేష్ గౌడ్, ఎగ్గే భిక్షపతి గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరేష్ గుప్తా, మొగుళ్లపల్లి ఉపేందర్ గుప్తా, గురుస్వామి రమణ, జిన్నం వేణు బాలరాజు గుప్తా, వేణుగుప్త, కిషన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

పెద్ద అంబర్‌పేట మున్సిపల్, పసుమాములలోని గ్రీన్ సిటీ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ..కుల, మత, వర్గ, ప్రాంతాలు అనే భేదాలు లేకుండా అందరం సమానమనే అద్భుతమైన ఆలోచన విధానంతో క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. తర్వాత క్రిస్మస్‌ను విజవంతం చేయడానికి కృషి చేసిన కాలనీ పెద్దలకు, ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

'28న కొంగర కలాన్‌లో సమావేశం'



నవతెలంగాణ - బడంగ్‌పేట్

ఈ నెల 28న కొంగర కలాన్‌లోని స్లోకా కన్వెన్షన్ హాల్లో కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం బాలాపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి కేంద్ర హెూం మంత్రి అమీషాతో పాటు రాజ్యసభ సభ్యులు డా.కే. లక్ష్మణ్, డీకే అరుణ, బండి సంజయ్, జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షులు, ఆపై స్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో భూత్ కమిటీ నాయకులు బంద్యాల శంకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా నాయకులు శేఖర్ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, పి.సుధాకర్, సామల బాల్ రెడ్డి, ముఋగాల ప్రభాకర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

'కృతజ్ఞత సభను విజయవంతం చేయండి'

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం బీఆర్ఎస్ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జి.ఎస్.ఆర్ గార్డెన్స్ నందు నేడు జరిగే కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని మాజీ కార్పొరేటర్ ఆర్.పద్మ శ్రీనివాస్ నాయక్, డివిజన్ అధ్యక్షుడు అందోజ్ సత్యం చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ మే రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్త మొదలు..బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు విభాగాల చైర్మన్లు, ఆలయ ధర్మకర్తలు, కాలనీల ప్రతినిధులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న 'బ్యాంక్'

● చైర్మెన్ మర్రి నర్సింహా రెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామంలోని రైతు సహకార సంఘం బ్యాంకు రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని ఆ బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి అన్నారు. నాదర్‌గుల్ గ్రామంలోని భాగ్యనగర్ రైతు సేవ సహకార సంఘం బ్యాంకు కార్యాలయ సమావేశ మందిరంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం మాజీ చైర్మన్ పి.పుల్లారెడ్డి, బ్యాంకు డైరెక్టర్లతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి బ్యాంకు పెద్దపీట వేసిందన్నారు. రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, పంట రుణాలను ఇవ్వటంతో పాటు ఇతర రుణాలను అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ పెత్తుల్ల పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్, కౌన్సిలర్, డైరెక్టర్ ఎల్బల సుదర్శన్ రెడ్డి, డైరెక్టర్లు కందాడి జ్యోతి, తిరుపతి గిరిరాజ్, చిగురింత శ్రీరామ్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది సువర్ణ, కరుణాకర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | డిసెంబర్ 27, 2023 | www.navatelangana.com

ఎగ్జిబిషన్ ప్రారంభానికి అన్ని రకాల ఏర్పాట్లు

'నుమాయిష్' నిర్వహణకు 32 ఉప కమిటీలు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో జనవరి1 నుంచి 46 రోజుల పాటు నిర్వహించనున్న 'నుమాయిష్' నిర్వహణకు సొసైటీ ఆధ్వర్యంలో 32 ఉప కమిటీలు పనిచేయనున్నట్లు ఉపాధ్య క్షుడు వనం సత్యేందర్ తెలిపారు. సోమవారం మైదానంలో సొసైటీ పబ్లిసిటీ కమిటీ కన్వీనర్ జీవీ రంగారెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయాన్ని ప్రారంభించారు. నుమాయిష్ ప్రారంభోత్సవా నికి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తం గా విస్తృతంగా ప్రచార హెూర్డింగ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సొసైటీ కార్యదర్శి బి. హన్మంతరావు, కోశాధికారి ఏనుగుల రాజేందర్, సభ్యులు ఆదిత్యమార్గం, ధీరజ్ జైస్వాల్, ప్రేమ్ కుమార్ రెడ్డి, మంజిత్ రెడ్డి, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాస సందర్భంలో భక్తి గీత వాహిని



నవతెలంగాణ-కల్చరల్

శ్రీ కర కరుణాల వాలా, నమో భూత నాథా నమో భక్త పాలా వంటి భక్తి గీతాలు ముతేవి రాజ్య లక్ష్మి తన్మయంతో ఆలపించి శ్రోతలను ముగ్ధులను చేశారు. శ్రీ త్యాగరాయ గాన సభలోని ప్రధాన వేదిక పై గాయత్రీ యతీంద్ర కళా పీఠం నిర్వహణలో ధనుర్మాస సందర్భంగా భక్తి గీతాల విభావరి జరిగింది. రాజ్య లక్ష్మితో పాటు నాగ మణి శ్రీదేవి, అన్నపూర్ణ సౌభాగ్య లక్ష్మి,లక్ష్మీ దేవి తదితర గాయనీ మణులు పాల్గొన్నారు. గోవింద రావు సహ గళం అందించారు. సభలో సంస్థ అధ్యక్షుడు శ్రీ రామాచార్యులు సంస్థ లక్ష్యాలు వివరించారు. సంస్థ స్థాపకురాలు రాజ్యలక్ష్మి ముక్తేవిని ప్రముఖ గాయకుడు త్రినాథ రావు తదితర గాయనీ గాయకులు సత్కరించారు.

విద్యతోనే సమాజంలో మార్పు



నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని స్వామి శ్రద్ధానంద్ మనుమరాలు మంజుశ్రీ, డాక్టర్ విజయవీర్ విద్యాలంకర్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు పండిట్ గంగారామ్ మెమోరియల్ ఫోరం ఆధ్వర్యంలో స్వామి శ్రద్ధానంద్ 200వ జయంతి వేడుకను ఆర్య కన్యా విద్యాలయ స్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి శ్రద్ధానంద్ తన సంకల్పంలో దృఢంగా ఉండి మహర్షి దయానంద్‌ని కలుసుకోవడం ద్వారా సత్యం పట్ల ఆయనకున్న భక్తితో పాటు అతని జీవితం మారిపోయిందని చెప్పారు. తండ్రి ఆదేశాను సారం మహర్షి దయానంద్ ఉపన్యాసాలు వినడానికి స్వామి శ్రద్ధానంద్ వెళ్ళేవాడని, దీంతో అతను మున్షీరామ్ నుండి స్వామి శ్రద్ధానంద్ మారాడని తెలిపారు. కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుడు పండిట్ గంగారామ్ మెమోరియల్ ఫోరం అధ్యక్షుడు భక్తరామ్, తెలంగాణ గోషాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్, ప్రేమ్ చంద్ మునోత్, సోమనాథ్, దినేష్ సింగ్, రోజా, మనోహర్ సింగ్, రామలత, సవిత, పూజ, భగత్ సింగ్, భగీరథ్ శారద, సునీల్ సింగ్, రణధీర్ సింగ్, ఉమా తివారీ, చిత్ర, భారతి, మాలిని, కె.రాజన్న, డాక్టర్ ధర్మతేజ, ధరంపాల్. కెకె గుప్తా, డాక్టర్ ప్రతాప్ రుద్ర సుధా ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాంగ పరిషత్ డిమాండ్‌ను లేవనెత్తింది సీపీఐయే'

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలోని ప్రతి పౌరుడికి అధికారం కల్పించే భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి రాజ్యాంగ పరిషత్ డిమాండ్‌ను లేవనెత్తింది సీపీఐయేనని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవం సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్ నగర్, ఎన్.సత్యనారాయణరెడ్డి భవన్ లోని సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చాడ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్. బోస్, ఈ.టి.నరసింహ, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సీపీఐ సీనియర్ నాయకులు పి.ప్రేమ్ పావని, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.వెంకటేశం, సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి.స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.చంద్రమోహన్ గౌడ్, నేర్లకంటి శ్రీకాంత్, కంపల్లి శ్రీనివాస్, ఏం.వెంకటస్వామి, షంషుద్దీన్, ఎండి.సలీమ్, పడాల నళిని, సలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర అగ్రగామిగా ఉందని, స్వాతంత్ర్య పోరాటంలో ఏ పాత్రలేని ఆర్ఎస్ఎస్, బీజేపీలు నేడు భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. విభజన రాజకీయాలు, మతం పేరుతో దేశంలో విధ్వంసం సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. మోడీ పాలనలో రైతులు, కార్మికులు, విద్యా ర్థులు, యువత, మహిళలు, దళితులు, అణగారిన వర్గాల ప్రజలు దాడులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ వ్యవస్థలు, ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని రక్షించుకునే బాధ్యత కమ్యూనిస్టులపైనే ఉందని, వాటిని రక్షించుకునేందుకు దేశ వ్యాప్తంగా బలమైన పోరాటాలు నిర్వహించాలని చాడ పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ విజయం కోసం కృషి చేసిన వారికి పాధాన్యత లభిస్తుంది

- టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డా.మల్లు రవి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం కృషి చేసిన వారికి ఇందిరమ్మ రాజ్యంలో తగిన ప్రాధాన్యత లభిస్తుందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తోడ్పాటు అందించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండి యా, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రజా సం ఘాలకు చెందిన నాయకులకు ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి తగిన గుర్తింపు ఇస్తారని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ విజయం సాధించిన సందర్భంగా మంగళవారం పీపుల్స్ ఎడ్యుకేషన్ హాల్‌లో తనకు జరిగిన అభినందన సభలో మల్లు రవి ప్రసంగించారు. ఈ సభకు ఆర్పిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ చొప్పరి బాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగు తుం దని, ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిస్తుందన్నారు. అనంతరం ఆల్ ఇండియా రాష్ట్రీయ దళిత సేన జాతీయ చైర్మన్, సీనియర్ జర్నలిస్టు జె.బి.రాజు, ఆర్పిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.మహేష్ బాబు మాట్లాడుతూ నియంత పాలనపై యుద్ధభేరీ మ్రోగించిన ఆర్పిఐ ఇండియన్ ప్రజా కాంగ్రెస్‌ను అభినందించారు. ఐపీసీ అధ్యక్షులు డాక్టర్ కె.బి.శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోల్లపల్లి దయానందరావు, దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు గంటా మల్లేష్, మహిళా విమోచన సమితి అధ్యక్షురాలు చిత్రా శేఖరన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం మల్లు రవి అన్ని వర్గాలను, పార్టీలను, కార్మిక సంఘాలను ఏకం చేసి విజయపథంలో నడిపించారని కొనియాడారు. మల్లు రవి పిలుపు మేరకు తామ ంతా అన్ని సామాజిక వర్గాలను సమీకరించి నియంత పాలనకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం సిఎం ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్ భాషా, సుజీ గౌడ్, కె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా నాయకులు పనిచేయాలి

- నగర నేతలతో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందజేయడంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలకంగా పని చేయాలని, అర్హులకు పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మంగళవారం గాంధీ భవన్‌లో నగర కాంగ్రెస్ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్, పోటీ చేసిన అభ్యర్థులు, నగరంలోని వివిధ అనుబంధ సంఘాల చైర్మెన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరపాలని, పార్టీ క్యాడర్ పెద్దఎత్తున పాల్గొనాలని చెప్పారు. అదే రోజు నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమాలు జరుగుతాయని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజలకు సేవలందించాలని పిలుపనిచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విషయంలో పార్టీ నాయకులు దగ్గరుండి పని చేయాలని సూచించారు.

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి..

- సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ కె.ముత్తు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత ప్రశాంతంగా జరుపుకోవాలని సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ కె.ముత్తు అన్నారు. మంగళవారం సుల్తాన్ బజార్ పోలీస్‌స్టేషన్‌లోని ఆయన చాంబర్‌లో మాట్లాడుతూ.. పోలీస్ నిబంధనలు పాటిస్తూ కొత్త సంవత్సరం 2024 వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. త్రిబుల్ రైడింగ్, అతివేగంగా వాహనాలు నడిపితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. యువత మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని సూచించారు. యువత చెడు మార్గాల్లో వెళ్ళరాదన్నారు. యువత డ్రగ్స్ కు బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. రాష్ డ్రైవింగ్ చేయరాదన్నారు. తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని బార్లు, హెూటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చాయ్ దుకాణాలు, పాన్ షాప్‌లు, రెస్టారెంట్లు, వాణిజ్య సముదాయాలు నిర్దేశించిన సమయానికి మూసివేయాలని చెప్పారు. డీజే ఇతర శబ్ద కాలుష్యాన్ని ఏర్పరిచి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని తెలిపారు. ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు.

అయ్యప్ప స్వాములకు నిత్య అల్పాహారం



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్, ఎస్ఆర్‌టీ లోని శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ ఉప్పలమ్మ దేవాలయంలో బండారి భారత్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు నిత్య అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ విచ్చేసి స్వాములకు అల్పాహార వితరణ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ అల్పాహార వితరణ కార్యక్రమం 31వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రతి రోజు రాత్రి 8 : 30 గంటల నుండి 10 :30 గంటల వరకు స్వాములకు అల్పాహారం అందిసామన్నారు. స్వాములు అల్పాహారం స్వీకరించి అయ్యప్ప స్వామి దీవెనలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్ , సి హెచ్ యాదగిరి, బాల మురళి,వై.యాదగిరి,సిద్ధార్థ్, సాయి కృష్ణ, వెంకటేష్, సాయిరాం (స్వాములు)తో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ నాయకులు రాములు కన్నుమూత

- రాష్ట్ర కమిటీ సంతాపం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌యూటీఎఫ్ హైదరాబాద్ జిల్లా సీనియర్ నాయకులు, ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు ఎన్ రాములు మంగళవారం గుండె పోటుతో మృతి చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె. జంగయ్య, చావరవిలు రాష్ట్ర కమిటీ పక్షాన రాములుకు అశ్రునివాళులర్పించారు. అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అమెరికాలో ఉన్న రాములు చిన్న కుమారుడు రాగానే బుధవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహిస్తారని రాములు సన్నిహిత సహ ఉపాధ్యాయుడు వరప్రసాద్ తెలిపారు. రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ అయిన నారగోని రాములు యూటీఎఫ్ హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్స్ మోతుకూరు నరహరి, పెద్ది భొట్ల భాస్కర శర్మ, నేరెళ్ల రమణయ్య శాస్త్రి, దివంగత తాతినేని పుల్లారావు, ఇతరులతో కలిసి పనిచేశారు. రాములు స్వగ్రామం నల్లగొండ జిల్లా నకిరేకల్ సమీపంలోని మంగలపల్లి గ్రామం. ఎస్ఎఫ్ఐలో పనిచేసిన రాములు ఉపాధ్యాయుడిగా హైదరాబాద్‌లో చేరిన ప్పటి నుండి నరహరితో ఉన్న పరిచయం, సాన్నిహిత్యంతో యూటీఎఫ్‌లో చేరారు. ఉపాధ్యాయుడిగా, కార్యదక్షుడుగా, అధికారిగా, యూటీఎఫ్ కార్యకర్తగా మంచి పేరు తెచ్చుకున్నారు.

చిన్నారులు పట్టుదల, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి





నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఆశ్రిత హెూమ్ లో కమ్యూనిటీ కేర్ ప్రోగ్రామ్ లో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇన్‌స్పెక్టర్ కమల్ కుమార్ హాజరై ఈ సందర్భంగా 20 మంది చిన్నారుల తల్లిదండ్రులకు రేషన్ కిట్‌లు అందించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ కమల్ కుమార్ మాట్లాడుతూ.. గోల్ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకొనే వరకు కష్టపడాలని సూచించారు. తన యొక్క లక్ష్యాన్ని ఎలా చేరుకున్నారో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్యాంసుందర్. కమ్యూనిటీ బేస్డ్ కేర్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ పర్వతాలు, స్టేట్ కో ఆర్డినేటర్ క్రాంతి కిరణ్ అనిత మమత మొదలగు వారు పాల్గొన్నారు.

ప్రతిభావంత గాయకుడు అర్చన వేంకటేశ్వర రావు



నవతెలంగాణ-కల్చరల్

ఘంటసాల పాటలను అలాపనలో అర్చన వేంకటేశ్వర రావు అత్యంత ప్రతిభావంతుడు అని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు ప్రశంసించారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని ప్రధాన వేదిక పై శ్రీ శారద మ్యూజిక్ అకాడెమీ నిర్వహణ లో ఘంటసాల సుశీల లీల జిక్కి జానకి నేపథ్య గాయకుల పాటలను అర్చన వేంకటేశ్వర రావు, శారద, పవన్, అఖిల,శ్రీనివాస్ నాయుడు తదితరులు మధురం గా గానం చేశారు అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వంశీ రామరాజు పాల్గొని శారద ఇతర గాయనీ గాయకులతో కలసి అర్చన వేంకటేశ్వర రావును సత్కరించి మాట్లాడారు. గత నాలుగు దశాబ్దాలుగా అర్చన వేంకటేశ్వర రావు ఎంతో శ్రద్ధ భక్తి తో ఘంటసాల పాటలను వివిధ వేదిక ల పై ఆలపిస్తూ ప్రేక్షకులను రంజింప చేస్తున్నారని వివ రించారు. శారద స్వయంగా సంస్థను స్థాపించి సహ గాయకులకు వేదిక కల్పిస్తూ వారిని సత్కరించటం ఉత్తమ సంస్కారం అన్నారు.

'ప్రజాపాలనను పకడ్బందీగా నిర్వహించాలి'

- సికింద్రాబాద్ జోనల్ కమిషనర్, టీం లీడర్లతో కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సంసిద్ధంగా ఉంటూ తగిన ఏర్పాట్లు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌తో కలిసి సికింద్రాబాద్ సర్కిల్‌లోని అన్ని టీం లీడర్లతో ప్రజా పాలన కార్యక్రమ నిర్వహణపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వరకు ప్రజాపాలన గ్రామ, వార్డుసభలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించాలని కలెక్టర్ సూచించారు.

కార్పొరేట్‌ల ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు సిద్ధమవ్వాలి



సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు బి. వెంకటేశం

నవతెలంగాణ-అంబర్‌పేట:

ప్రజా వ్యతరేక కేంద్ర బీజేపీ కార్పొరేట్‌ల ప్రభుత్వాన్ని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తరిమికొట్టేందుకు సిద్ధమవ్వాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు బి. వెంకటేశం పిలుపునిచ్చారు. సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం సీపీఐ అంబర్‌పేట నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్, అంబర్‌పేట, డి మార్ట్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి. వెంకటేశం పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. సీపీఐ పార్టీ బడ గు, బలహీన వర్గాల పీడిత ప్రజల కోసం పుట్టిన పార్టీగా భారతదేశంలో గుర్తింపు తెచ్చుకుందని తెలిపారు. రైతులు, కార్మికులు, విద్యార్థి యువత, మహిళల హక్కుల సాధనకై అనేక పోరాటాలు నిర్వహించిందని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పోరాడే పార్టీ సీపీఐ పార్టీ మాత్రమేనని పార్టీ కోసం పార్టీ నిర్మాణం కోసం ఎంతోమంది ప్రాణాలు త్యాగం చేశారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో దగా పడ్డ ప్రజల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని బి. వెంకటేశం కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేతలు కృష్ణ మూర్తి, ఒమర్‌ఖాన్, ఏం. శ్రీను, కృష్ణ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్ధం సింగ్ స్మృతివనం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఓయూ

దేశ రాజధాని న్యూఢిల్లీలో గొప్ప స్వతంత్ర సమరయోధుడు ఉద్ధం సింగ్ స్మృతి వనం, ఇంటర్నేషనల్ స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ డిమాండ్ చేశారు. ఉద్ధం సింగ్ జయంతిని పురస్కరించుకొని ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట మంగళవారం సాయంత్రం బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఓయూ ఇన్‌చార్జి కల్వకుర్తి శ్రీశైలం ఆధ్వర్యంలో జరిగిన ఉద్ధం సింగ్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి బోరెల్లి సురేష్ ఉద్ధం సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోరెల్లి సురేష్ మాట్లాడుతూ "భారత స్వతంత్ర ఉద్యమంలో భారతీయులను అత్యంత కలిచివేసిన సంఘటన అయినా జలియన్వాలాబాగ్ సంఘటనకు కారణమైన జనరల్ డయ్యర్ ను లండన్ వెళ్లి అత్యంత కిరాతకంగా అది సమీప నుంచి కాల్చివేసిన గొప్ప ధైర్యశీలి గొప్ప స్వతంత్ర సమరయోధుడు ఉద్ధం సింగ్ అని అన్నారు. ఉద్ధం సింగ్ త్యాగానికి గుర్తింపుగా భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు అరెకంటి శ్రీకాంత్, అందుగుల సాయి, కరిగి సింహాద్రి, ఓయూ బీఎస్ఎఫ్ నేతలు ఏర్పుల విజయ్, మల్లేష్, సుమన్, సతీష్, విజయ్ పాల్గొన్నారు.

కన్నుల పండుగ వీనుల విందు సుమధుర వేడుక





నవతెలంగాణ-కల్చరల్

మూడువందల మంది పైగా నాట్య కళాకారిణిలు గాయనీ గాయకులు తమ నృత్య ప్రదర్శనతో పలు గీతాలతో ప్రేక్షకులకు కన్నుల పండుగ శ్రోతలకు వీనుల విందు చేశారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై ప్రముఖ కూచిపూడి నృత్య సంస్థ సుమధుర ఆర్ట్స్ అకాడమీ 18వ వార్షిక వేడుకలు నృత్య సంగీత భరితంగా జరిగాయి. నాట్య గురువు శ్రావ్య మానస భోగిరెడ్డి శిష్య బృందం శివుని నృత్య హేలను రసవత్తరంగా ప్రదర్శిస్తూ ఆనంద తాండవ మాడెనే శివుడు అంశాన్ని నర్తించి తదుపరి మండోదరి శబ్దం అది శంకరాచార్య శివాష్టకం అంతే స్ఫూర్తివంతంగా నర్తిం చారు. సంగీత గురువులు ఎల్ల మురళి, ప్రతాప్‌ల శిష్య బృందం అన్నమయ్య రామదాసు కీర్తనలు సుశ్రావ్యంగా గానం చేశారు. సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ప్రముఖ నాట్య గురువులు భాగవతుల సేతు రాం కళాకృష్ణలు మాట్లాడుతూ శ్రావ్య మనాస శిష్యులను శాస్త్రీయ నృత్య రీతులను అంకిత భావంతో బోధిస్తూ నృత్య సంప్రదాయం కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. సినీ నటులు హేమ రూప సభలో పాల్గొన్నారు. శ్రీనివాస్ భోగిరెడ్డి, శరత్, రవి కుమార్ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు .

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | డిసెంబర్ 27, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యేను కలిసిన నూతన సంక్షేమ సభ్యులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మంగళవారం 125 - గాజుల రామారం డివిజన్ లెనిన్ నగర్‌కు చెందిన నూతన సంక్షేమ సంఘం పాలకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ లెనిన్ నగర్ కాలనీ అభివృద్ధిలో తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం నూతన సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యేని సత్కరించారు. ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ కాలనీ నూతన అధ్యక్షులు తారా సింగ్ నాయక్, జనరల్ సెక్రెటరీ రాజారెడ్డి, కమిటీ సభ్యులు రామ్ రెడ్డి, వనం సాంబరాజు, బసవరాజ్ పటేల్, రామ్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

మౌలాలి మెయిన్ రోడ్డు పరిస్థితి దారుణం..



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి మౌలాలి డివిజన్ గత 6 నెలల నుంచి ఆర్టీసీ కాలనీ నుంచి మౌలాలి మెయిన్ రోడ్డు పరిస్థితి దారుణంగా మారింది. ఈ రోడ్డుపై వాహనదారులు ఇబ్బంది పడుతూ వాహనాలు నడపడం నరక ప్రాయమంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నోచుకోని ఈ రోడ్డు కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలో నైన రోడ్డు వస్తుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ రహదారిపై ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. కావున అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం



- మరణం లేని పార్టీ సీపీఐ
- మతోన్మాదానికి వ్యతిరేకంగా కథనరంగంలోకి దిగాలి
- సీపీఐ. జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్ దశరథ్

నవతెలంగాణ-మల్కాజిగిరి

భారత కమ్యూనిస్టు పార్టీ సి.పి.ఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో సీపీఐ మండల కార్యదర్శి టి.యాదియ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సభ్యులు సిహెచ్ దశరథ్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రానికి పూర్వమే పురుడు పూసుకుని ఇప్పటికీ కొనసాగుతున్న అతికొద్ది రాజకీయ పార్టీలలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రముఖమైంది అన్నారు. 1925 డిసెంబర్ 26వ తేదీ కాన్పూర్‌లో స్థాపించబడి ఇప్పటికీ 98 సంవత్సరాలు పూర్తి చేసుకుని 99వ ఏట అడుగుపెడుతుందని తెలిపారు. ప్రపంచ పరిణామాలను గమనిస్తే వామపక్ష పార్టీలకు ప్రత్యేకించి సీపీఐకి మంచి రోజులు రాబోతున్నాయన్నారు. మార్క్సిజం, లెనిన్ నేతృత్వంలో తొలి కమ్యూనిస్టు ప్రభుత్వం రష్యాలో ఏర్పడిందని సహజంగా మన దేశం పైన కూడా ఆ ప్రభావం పడి భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం దున్నేవానికి భూమి కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సీపీఐ అని కొనియాడారు. దేశంలో మతోన్మాదం విస్తరిస్తుందని మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించేందుకు సీపీఐ శ్రేణులకు కథనరంగంలోకి దిగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి, మండల సహాయ కార్యదర్శులు కాసర్ల నాగరాజు, ఏ అశోక్, ఏ.టి.యు.సి. మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె ఆజీత్, బి.యాదగిరి సీపీఐ నాయకులు ఏ.కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. వినాయక్ నగర్ సీపీఐ కార్యాలయం ముందు, నేరడిమెట్, ఐఎస్ నగర్, హిల్ టాప్ కాలనీలో కూడా నాయకులు సి.పి.ఐ జెండాలు ఆవిష్కరించారు.

జగద్గిరిగుట్ట: పేద ప్రజలకు అండ ఎర్రజెండా అని సీపీఐ కుత్బుల్లాపూర్ మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య అన్నారు. భారత కమ్యునిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సి.పి.ఐ) 99వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, రంగారెడ్డి నగర్ డివిజన్, గుబురుగుట్ట శాఖ ఆధ్వర్యంలో సీపీఐ పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ జెండాను, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రమజీవులు, కార్మికులు, కర్షకులు, ఎల్లవేళలా అండగా నిలిచే ఏకైక పార్టీ భారత కమ్యునిస్టు పార్టీ అన్నారు. నేడు ప్రజలందరూ అనుభవించే హక్కులకై నిరతం పోరాడే పార్టీ సీపీఐ అని కొనియాడారు. పార్టీ 99సంవత్సరాల నుంచి నిర్విరామంగా సమసమాజ నిర్మాణానికి కుల,మత బేధాలు లేని భావి భారత నిర్మాణం కోసం పనిచేస్తుం దన్నారు. ప్రజలందరూ ఎర్రజెండా చేతబూని కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సంతోష్, సి.పి.ఐ నాయకులు యాదగిరి, భాస్కర్, మల్లయ్య జాఫర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టు పార్టీతోనే సమానత్వం సిద్ధిస్తుంది



- సీపీఐ జాతీయ సమితి సభ్యులు ఎండీ. యూసుఫ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కమ్యూనిస్టు పార్టీతోనే సమానత్వం సిద్ధిస్తుందని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ఎండీ. యూసుఫ్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 99 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో షాపూర్ నగర్, బాచుపల్లి, గిరినగర్, జగద్గిరిగుట్ట, గాజులరామారం, శ్రీనివాస్ నగర్, అంజయ్య నగర్, లెనిన్ నగర్ తదితర ప్రాంతాల్లో ఎర్రజెండాలను నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం జగద్గిరిగుట్ట డివిజన్, మగ్దూం నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం పరిపాలనలో భారతదేశం అనగదొక్కపడుతుంటే ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్య కావాలనే ప్రధాన డిమాండ్‌తో 1925 డిసెంబర్ 26 న భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేశారని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం అనేక మంది నిర్బంధాలకు గురై అమరులను కూడా అందించిన చరిత్ర సీపీఐ దేనని వ్యాఖ్యానించారు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దేశ ప్రజలందరికి సంపదను సమానంగా పంచాలని, ఏ ఒక్కరి సొత్తు కాకూడదని దానికి మార్గం సోషలిస్టు వ్యవస్థ స్థాపన అవసరం అని చెప్పి ప్రజల కోసం తెలంగాణ సాయుధ పోరాటం, భూపోరాటం నిర్వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర సీపీఐ కె దక్కుతుందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు అసలు సమస్యలను తెలిపి రానున్న రోజుల్లో కమ్యూనిస్టు పార్టీలు అధికారం కోసం కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమా మహేష్ మాట్లాడుతూ భూమి లేని వారికి భూమి పంచాలనే డిమాండ్‌తో నాడు, నేడు పోరాటం నిర్వహిస్తున్నది కమ్యూనిస్టు పార్టీయేనని పేదలకు అండ ఎర్రజెండా అన్నారు. రానున్న రోజుల్లో భూమిలేని నిరుపేదలకు భూమి పంచె వరకు భూపోరాటం నిర్వహిస్తామని, పేద ప్రజలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, భూమి సమస్య తీర్చడానికి పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలసంఘం ఆధ్వర్యంలో పిల్లలు భారత నాట్యం కళలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, వి.హరినాథ్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ఆకుబత్తిని ప్రవీణ్, ఏఐటీయూసీ కార్యదర్శి వంగాల శ్రీనివాస్, బాచుపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్, మండల సహాయ కార్యదర్శులు రాము, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్ మెట్: సమసమాజం స్థాపన లక్ష్యంగా, దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎన్. బాలమల్లేష్ అన్నారు. మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో యాప్రాల్ బస్టాండ్‌లో సీపీఐ 99 వ వార్షికోత్స వానికి ఆయన ముఖ్య అతిథిగా ఆయన హజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత దేశంలో దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా ఎర్ర జెండా వీరోచితమైన పోరాటాలు నిర్వర్తించిందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాసిజాన్ని పెంపొందించి, ఫెడరల్ వ్యవస్థకు వ్యతిరేకంగా, విచ్చిన్న రాజకీయాలు కొనసాగించడంతో అణగారిన ప్రజల హక్కులు హరించ బడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా మనువాదాన్ని నిరసిస్తూ పోరాటాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అల్వాల్ మండల సీపీఐ కార్యదర్శి కే.ఈ.సహదేవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరేంద్ర చారి, సీపీఐ నాయకులు చంద్రయ్య, ఏ.బాబు మాట్లాడుతూ..భారతదేశంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం నిరంతరం సీపీఐ పోరాటాలు కొనసాగించిందని చెప్పారు. ఈ 99 సంవత్సరాలలో భారత దేశ ఫీడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా జమీందారు, జాగిర్, జాగిర్దారులకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల హక్కుల కోసం ఎర్ర జెండా అలుపెరుగని పోరాటాలు నిర్వహించిందని వెల్లడించారు.

దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజధాని స్కూల్ వద్ద మంగళవారం భారత కమ్యునిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం సీపీఐ బాచుపల్లి మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ పాలుగొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యునిస్టు పార్టీ 98 సంవత్సరాలు పూర్తి చేసుకొని 99వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు. దాదాపు ఒక శతాబ్దం పాటు సీపీఐ పార్టీ కొనసాగుతుంది అంటే ఎంత మంది కమ్యూనిస్టుల త్యాగాలు వున్నాయో వారిని ఒకసారి గుర్తుచేసుకోవాలి వారు కోరారు. అలాగే భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావలని కోరిన మెట్ట మొదటి రాజకీయ పార్టీ కేవలం భారత కమ్యునిస్టు పార్టీ అని గుర్తుచేశారు. భారత దేశ స్వాతంత్ర్యంలో కీలక పాత్ర పోషించింది అని అన్నారు .అలాగే త్వరలోనే సీపీఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయి. వాటిని ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, ఏఐటియుసి నిజాంపేట్ అధ్యక్షులు ఆశి యాదయ్య, మల్లయ్య, శేషయ్య, నారాయణ రెడ్డి, వెంకన్న , రోజా రమణి, తిరుపతమ్మ, నాగరాజు, శ్రీధర్, సానుభూతి పరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తా



- మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మంగళవారం 139 ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లోని అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించారు. Dodla Basthi, BJR Nagar ఈ సందర్భంగా అక్కడి సౌకర్యాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వసతుల కల్పనలో చొరవ తీసుకుని అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సౌకర్యాల కల్పన కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

డ్రయినేజీ వ్యవస్థను పరిశీరించిన ఎమ్మెల్యే

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్కాజిగిరి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని హనుమాన్ నగర్‌లో డ్రయినేజీ వ్యవస్థను పరిశీలించారు. స్థానిక అధికారులు రైల్వే అధికారులతో కలసి సమన్వయంతో పనిచేయాలని ఇటీవల తాను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ని కలిసి ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం సహకరించాలని కోరారు. అందువల్ల స్థానిక అధికారులు తక్షణం స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధముగా ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లోని తిరుమల నగర్ రిజర్వాయర్‌ను సందర్శించి అక్కడి నీటి లభ్యత, సరఫరా వ్యవస్థను పరిశీలించారు.



వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పది రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిసాయని ఆలయ వంశపారం పర్య చైర్మెన్ రాజా సంజయ్ గోపాల్ సెంచర్, కార్య నిర్వాహణాధికారి మఠం వీరేశంలు తెలిపారు. ఉదయం హవనము, మహా పూర్ణాహుతి, 108 అభిషేకాలు, చక్ర స్నానము తదితర కార్య క్రమాలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనము గావించారు. తదనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట రామి రెడ్డి, శివరామకృష్ణ, రాజ నరసింహారెడ్డి, రాము, నాగేష్, సుకన్య గౌడ్, యజ్ఞచార్యులు, విజయ సారథి, భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రజలకు హామీ ఇచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యేని కలిసి శుభకార్యాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేశారు. ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన ప్రతి ఒక్కరి సమస్యలను స్వీకరించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకొస్తే, నిరంతరం అందుబాటులో ఉంటూ పరిష్కారం కోసం పని చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారులు వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో దత్త జయంతి హెూమంలో పాల్గొన్న కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని రామాలయంలో మంగళ వారం దత్త జయంతి సందర్భంగా మురళి పంతులు ఆధ్వర్యంలో దత్త హెూమం నిర్వహించారు. ఆ హెూమంలో కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట రామ్ నర్సయ్య, ఉపేందర్, కరుణాకర్, రామారావు, వీరేశం, గుప్తా, పాల్గొన్నారు.

మేయర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో భాగంగా మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన, కమిషనర్ రామకృష్ణారావుతో కలిసి కార్పొరేటర్లతో, కో ఆప్షన్ సభ్యులతో, ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పాలనను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. రాష్ట్రంలో అర్హులైన, నిజమైన లబ్ధిదారులకు దశల వారీగా, నిర్దీత కాల వ్యవధిలో సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు, ఆరు గ్యారెంటీలను నెరవేర్చడం వంటి కార్యక్రమాల గురించి చర్చించారు. అదే విధంగా ఇట్టి పథకాలకు సంబంధించిన దరకాస్తుల స్వీకరణల కొరకు ప్రతీ డివిజన్ నందు అధికారులు, సిబ్బందితో ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ గిఫ్టుల పంపిణీ : కార్పొరేటర్



నవతెలంగాణ-మల్కాజిగిరి

గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ విభాగం నుంచి అందజేస్తున్న క్రిస్మస్ గిఫ్టలను స్థానిక గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని క్రిస్టియన్లకు మంగళవారం కార్పొరేటర్ కార్యాలయంలో పంపిణీ చేశారు. క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలుతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రెవ బక్కా ఏలీయా, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాము యాదవ్, పార్టీ నాయకులు బొమ్మకంటి ప్రదీప్ కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్

దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకొని ఆర్.కె నగర్ వినాయక టెంపుల్‌లో గల దత్తాత్రేయ స్వామికి మంగళవారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, ఆలయ చైర్మెన్ నర్సింగరావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ తదితరులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దత్తాత్రేయుని యొక్క అనుగ్రహం సంపూర్ణంగా కలగడం కోసం దత్త జయంతి అని స్వామివారిని దత్త జయంతి రోజు పూజిస్తే కార్య సాధన పనులలో అనుకూలన్నీ సమకూర్చే స్వామిని పూజిస్తే అన్ని కార్యాలు సక్రమంగా జరుగుతాయని వారు చెప్పారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం కూడా నిర్వహించారు.



ఘనంగా శ్రీ దత్తాత్రేయ జయంతి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణ వద్ద శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరంలో మంగళవారం కుత్బుల్లాపూర్ గ్రామ దత్త భక్తుల ఆధ్వర్యంలో, నిర్వహించిన " శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా జీడిమెట్ల డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి కూన పద్మ ప్రతాప్ గౌడ్ విచ్చేసి, పలు డివిజన్ నుండి తరలివచ్చిన భక్తులతో కలిసి శ్రీ దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నక్క ప్రకాష్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్ (కన్నా) కుంట వేణు, సుధాకర్, మాలగోని వెంకటేష్ గౌడ్, పోతరాజు మహేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మండల పూజా కార్యక్రమం



- కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ సాయి అయ్యప్ప దేవాలయంలో జరుగుతున్న మండల పూజా కార్యక్రమానికి ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగి రెడ్డి ఆహ్వానం మేరకు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసినారు. మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమ కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, భాను ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళి క్రిష్ణా, తూము మనోజ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అయ్యప్ప మండల పూజలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. దేవుని నామస్మరణ లోనే మనిషికి ముక్తి లభిస్తుందని, భగవంతుని ధ్యానంతో మనిషి ప్రశాంతత పొందుతాడన్నారు. హరిహర పుత్ర అయ్యప్ప స్వామి అందరిని చల్లగా చూస్తారన్నారు. ప్రభాకర్ రెడ్డి గురుస్వామి, నాగిరెడ్డి గురుస్వామి, రామకృష్ణ స్వామీ, నరేందర్ స్వామీ, సత్తయ్య , బాలు, పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ నేత ధర్మేందర్ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధర్మేందర్ నాయక్ (ధర్మా) జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్‌రెడ్డి, హబ్సి గూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్‌కుమార్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వాసు నాయక్, హబ్సిగూడా ఎస్సీ సెల్ అధ్యక్షులు విశాల్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



మంగళవారం బేగంపేట ప్రగతి భవన్, జ్యోతిరావుపూలే భవన్ ప్రజావాణిలో 2715 వినతులు, ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు.ఎక్కువగా టీఎస్‌పీఎస్సీ, పెన్షన్‌లు, డబుల్ బెడ్‌రూమ్‌లపై వినతులు అందినట్లు సమాచారం.
- నవతెలంగాణ-బంజారాహిల్స్

క్రీడాకారున్ని సన్మానించిన మాజీ ఉపాధ్యక్షుడు ప్రతాప్



నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలంగాణ కబడ్డీ ఆసోసియేషన్ స్పోర్ట్స్ అసోసియేషన్ అథారిటీ ఆధ్వర్యంలో నిజామాబాదు జిల్లాలో 70వ అంతర్ జిల్లా సీనియర్ విమెన్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో న్యూ బోయినపల్లి బాపూజీనగర్‌కు చెందిన సిరిగిరి శ్రీను కుమార్తె సిరిగిరి గౌతమీ రంగారెడ్డి జిల్లా జట్టు తరపున పోటీల్లో పాల్గొన్నారు. దీనిలో భాగంగా ఛాంపియన్‌షిప్ లో ద్వితీయ స్థానం సాధించింది. దీంతో కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబర్చిన గౌతమిని బాపూ జీనగర్‌లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఘనంగా సన్మానించారు. ట్రాక్‌సూట్, నగదు ప్రోత్సాహం అందజేశారు. జంపన ప్రతాప్ మాట్లాడుతూ క్రీడాకారులను తన వంతుగా ప్రోత్సహిస్తామన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీచ్చారు. ఈ కార్యక్రమంలో అజిత్ కళ్యాణ్, రామారావు, శ్రీను, శ్రీకాంత్, భాస్కర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

కుంటుపడిన కంటోన్మెంట్ అభివృద్ధి

- ఎన్నికలు లేవు..విలీనం జాప్యం..
- పట్టించుకోని మాజీలు..

నవతెలంగాణ-కంటోన్మెంట్

హైదరాబాద్ - సికింద్రాబాద్ జంట నగరాల పరిధిలో ఉన్న కంటోన్మెంట్ అభివద్ధికి ఆమడ దూరంలో ఉంది. పాలకమండలి లేకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకు పోతున్నాయి. కంటోన్మెంట్ బోర్డుకు ఓ పక్క ఎన్నికల లేకపోవడం మరో వైపు విలీనం అంశం ఉదాసీనగా సాగుతుండడంతో అభివృద్ధి కుంటుపడింది. 2021లో బోర్డు పాలకమండలి పదవి కాలం ముగిసిన ఇప్పటివరకు ఎన్నికల గురించి రక్షణ శాఖ అధికారులు చెప్పడం లేదు. మరోవైపు విలీనం చేస్తామంటూ ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికీ విలీనం నింపాదిగా జరుగుతుండడంతో ప్రజలు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు 2021కి పాలకమండలి ముగిసినా ఇప్పటివరకు నామినేటెడ్ అభ్యర్థిని నియమిస్తూ వస్తున్నారు కానీ పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారానికి రక్షణ శాఖ అధికారులు చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2023లో కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికల ప్రకటన చేసినప్పటికీ అధికారులు ఆ ప్రక్రియను మళ్లీ రద్దు చేశారు. ఆ తర్వాత విలీన అంశాన్ని తెరపైకి తెచ్చారు. అంతకుముందే విలీన అంశం కేంద్ర స్థాయిలో చర్చ జరుగుతున్నప్పటికీ రక్షణశాఖ అధికారులు విలీనం వద్దు ఎన్నికలు జరపాలని ఎన్నికల నోటిఫికేషన్ ఆగస్టులో జారీ చేసి వారం రోజులకే ఆ ప్రకటన విరమింప చేశారు. దీంతో విలీనం ముందుకు సాగుతుందని అందరూ అనుకున్నారు. కంటోన్మెంట్ బోర్డును సమీప మున్సిపల్ కార్పొరేషన్‌లో కల పాలని ఎప్పటినుంచో ప్రక్రియ ఉన్నప్పటికీ ఇప్పటివరకు ముందడుగు వేయకపోవడంతో ఇటు ఎన్నికలు లేకపోవడం అటు విలీనం కాక అభివద్ధి ముందుకు సాగటం లేదు. 2021 నుంచి ఎన్నికలు లేకపోవడంతో మాజీ సభ్యులు కూడా అభివద్ధి విషయంపై అంతగా పట్టించుకోవడం లేదు. స్థానికులు కూడా సమస్యలకు అలవాటైపోయి రోజులు గడుపుతున్నారు. రక్షణశాఖ అధికారులు మాత్రం ఎన్నికల నిర్వహణ లేదా మిగిలిన ప్రక్రియ పై నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారు. అయితే దేశంలో 63 కంటోన్మెంట్లు ఉండగా అందులో అంతకుముందే రెండు కంటోన్మెంట్లను స్థానిక మున్సిపల్ కార్పొరేషన్లు విలీనం చేశారు. ఇటీవల కాలంలో కచోటి కంటోన్మెంట్‌ను కూడా ఆ స్థానిక మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిపారు. అదే విధంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ కూడా విలీనం చేయాలని ప్రతిపాదన ఉన్నప్పటికీ ఆ ప్రక్రియ నింపాదిగా జరుగుతోంది.కాగా గత సంవత్సరం క్రితమే కేంద్ర ప్రభుత్వం విలీన అంశంపై పరిశీలించేందుకు ఆరుగురు సభ్యులతో ఒక కమిటీని కూడా వేశారు. ఆ కమిటీ కంటోన్మెంట్ ప్రాంతంలో పర్యటించి వీరిని ప్రత్యేక సంబంధించిన అంశాలను సేకరించారు. ఆ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి కూడా ఇచ్చినా ఇప్పటివరకు ఆ నివేదిక పైన కేంద్రం ఎలక్షన్ శాఖ ఎలాంటి ముందు అడుగు వేయడం లేదు. దీంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ తో పాటు పలు కంటోన్మెంట్‌లు అటు విలీనం కాక ఇటు ఎన్నికలకు నోచుకోక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నాయి.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చేరువలో ఉన్నప్పటికీ మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగే అభివద్ధి పనులు ఇక్కడ జరగవు. దీంతో స్థానికులు అనేక పథకాలు కూడా నోచు కోలేని పరిస్థితిలో ఉన్నారు. ఇప్పటికైనా రక్షణశాఖ అధికారులు కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు నిర్వహించడం, లేక మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయడం అంశంపై సత్వర చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



కంటోన్మెంట్ బోర్డు విలీనంలో జాప్యమెందుకో..

కంటోన్మెంట్ బోర్డు అటు జీహెచ్ఎంసీలో విలీనం కాకపోవటం ఇటు ఎన్నికలు లేకపోవడం కొంత ప్రజలకు ఇబ్బందిగానే ఉంది. విలీనం ప్రక్రియ మొదలైనప్పటికీ ఎందుకు జాప్యం ఎందుకో అర్థం కావట్లేదు. పార్లమెంట్ ఎన్నికలు జరిగినా తర్వాత కేంద్రం ఏమైనా విలీనం ప్రక్రియ వేగవంతం చేయవచ్చు.

-జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు

కంటోన్మెంట్ విలీనం తప్పకుండా అవుతుంది

కంటోన్మెంట్ జీహెచ్ఎంసీలో విలీనాన్ని కేంద్రం తప్పకుండా చేపడుతుంది. కంటో న్మెంట్ విలీనం కోసమే మంచ్ ఏర్పాటు చేశామని కేంద్రం నుండి సమాచారం ఎప్పటి కప్పుడు తమకు ఉంటుంది. ఇప్పటికే గత మూడు నెలల క్రితం ఓ కంటోన్మెంట్ అక్కడి కార్పొరేషన్‌లో వీలీనం చేశారు. అయితే ఇప్పటికే కేంద్రం విలీనానికి సంబంధించిన రిపోర్టులను పరిశీలించింది.

-ఎస్.రవీందర్, కంటోన్మెంట్ మంచ్ వికాస్ ప్రధాన కార్యదర్శి

ఘనంగా గణేష్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణఓయూ

జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం తార్నాక డివిజన్ పరిధిలోని లాలపేట్ రాం థియోటర్ ఎదుట ఘనంగా నిర్వహించారు. అయిన తన మిత్రుల,ఆత్మీయుల, బీజేపీ నేతల సమక్షంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అయిన గత కొన్ని సంవత్సరాలుగా వివిధ విపత్తుల పరిస్థితి, కారోనా సమయంలో ఎంతోమందికి అన్నదానం చేసిన వ్యక్తి అని, అయిన ప్రతి దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న స్వాములకు కూడా అన్నదానం చేస్తున్న గొప్ప అన్నదాత గణేష్ ముదిరాజ్ అన్నారు.ఆయన నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసి వారికి ఆహార పొట్లాలు అందజేశారు. పలువురు గణేష్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సారంగపాణి, నాగేశ్వర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, గణేష్ ముదిరాజ్ వెంకటేష్‌గౌడ్,పోచయ్యయాదవ్,రాముఎవర్మ, భిక్షపతి యాదవ్, రామకృష్ణ, శ్రీనివాస్ చారి, ఆకుల శ్రీనివాస్, వేణు, కృష్ణమూర్తి, అయ్యప్ప రెడ్డి, వేణు, అజయ్, గోవర్ధన్, మహేష్ ప్రమోద్, ఉపేందర్ యాదవ్, కరుణాకర్ పాల్గొన్నారు.



ఆలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-బేగంపేట్

ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చూడాల్సిన బాధ్యత పాలకమండలి పైనే ఉందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం సికింద్రాబాద్‌లో గణేష్ టెంపుల్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిందని, గణేష్ టెంపుల్‌ను కూడా ఎంతో అభివృద్ధి చేసి భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించిందని వివరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని కోరారు. తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ ఓదెల సత్యనారాయణ, సభ్యులు వజీర్ మోహన్, వినోద్, అశోక్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి వద్ద బెదిరించి డబ్బులు దోచుకున్న కిలేడి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఓ మహిళ బైకర్‌ని లిఫ్ట్ అడిగి, అతడిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఘటన హైదరాబాద్ నగరంలో చోటు చేసుకుంది. ఈ కిలేడిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో 45 ఏళ్ల బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. బేగంపేటకు చెందిన గుత్తి జంగయ్య ఆదివారం సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో బేగంపేట్ నుంచి గచ్చిబౌలికి బైక్‌పై వెళ్తున్నాడు. బంజారాహిల్స్‌లోని ఎన్ఎన్‌టి సిగ్నల్ దగ్గర మాస్కు పెట్టుకున్న 35 ఏళ్ల మహిళ అతన్ని లిఫ్ట్ అడిగింది. దానికి అతడు అయిష్టంగానే ఒప్పుకున్నాడు. ముగ్ధా సిగ్నల్ దగ్గర పరిస్థితి భయానక మలుపు తిరిగింది. బైక్‌పై ఎక్కిం చుకొని వెళ్తుండగా తన గదికి రావాలంటూ కోరింది.ముగ్ధ సిగ్నల్ వద్ద బైక్‌ని నిలపాలని కోరింది. బైక్‌ను నిలపగానే తనకు డబ్బులు కావాలంది. ఆమె అతని ఫోన్ తీసుకొని మరింత డబ్బు డిమాండ్ చేయడంతో పరిస్థితి తీవ్రమైంది. దీంతో అతను భయపడి ఏటీఎంలో నుంచి రూ.25 వేలు డ్రా చేసి ఇచ్చాడు. మరిన్ని డబ్బులు కావాలంటూ బైక్ కీస్‌ని లాక్కుంది. డబ్బులు ఇవ్వకుంటే తన ఒంటి మీద దుస్తులను విప్పేసి గొడవ పెడుతానంటూ బెదిరింపులకు దిగింది. ఇంకా తన దగ్గర డబ్బులు లేవంటే లేవనడంతో ఎన్ఎన్‌టీ కూడలి వద్ద వదిలేయాలంది. అతను అలాగే ఆమెను తీసుకెళ్లి అక్కడ వదిలేశాడు. అనంతరం బాధితుడి ఫిర్యాదు మేరకు స్పందించిన బంజారాహిల్స్ పోలీసులు గుర్తు తెలియని మహిళపై 384 ఐపీసీ సెక్షన్ కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మాదిగ ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు



నవతెలంగాణ-ఓయూ

మాదిగ సామాజిక వర్గం నుంచి 2023 అసెంబ్లీ ఎన్నికలలో గెలిచిన మాదిగ ప్రజాప్రతి నిధులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు టీఎస్పీ జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ ఓయూ పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ మంగళవారం ఓయూలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్రభారతిలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ముఖ్య అతిథులుగా, మాదిగ విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, ప్రొఫెసర్స్,ఉద్యోగులు, జర్నలిస్టులు, కవులు కళాకారులు, ప్రజా ఉద్యమకారులు, మేధావుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె అర్జున్, కొండారెడ్డిపల్లిశేఖర్, మాజిద్, సాయి, ఆదిత్య, చంద్రకిరణ్ విద్యార్థులు పాల్గొన్నారు. మాదిగ విద్యార్థులు, ప్రొఫెసర్స్, ఉద్యోగులు, కవులు కళాకారులు జర్నలిస్టులు ప్రజా ఉద్యమ కారులు పాల్గొనున్నట్లు చెప్పారు.

నేటి నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



నవతెలంగాణ-ఓయూ

బీజేపీ సికింద్రాబాద్ అసెంబ్లీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం బుధవారం ఉదయం 9గంటలకు లాలపెట్ జీహెచ్ఎంసీ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్నట్లు బీజేపీ నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం లాలపెట్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అందే విధంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఉచిత గ్యాస్ కనెక్షన్, అప్పటికప్పుడు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మేకల సారంగపాణి, నాగేశ్వర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, గణేష్ ముది రాజ్, వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, రాముఎవర్మ, భిక్షపతి యాదవ్, రామకృష్ణ, శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 6 గ్యారంటీలను అమలు చేయటానికి ప్రజాపాలన కార్యక్రమాన్ని 27వ తేదీ నుంచి నుంచి జనవరి-06, 2024 వరకు నిర్వహించినున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గురించి గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించాలని ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయరెడ్డి మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్

మూడో తరగతి విద్యార్థి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మోతీనగర్‌లోని షైనింగ్ సీడ్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి, ఎలిచెర్ల జాషువా తన అపారమైన మేధస్సుతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మిస్సెస్ సాహిజాన్ విద్యార్థిని వారి తల్లిదండ్రులు విద్య, శాంతలను అభినందించారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ, 2017 సంవత్సరంలో షైనింగ్ సీడ్ స్కూల్లోడే కేర్‌లో జాయిన్ అయినప్పటి నుండి, ప్రతి ఒక్క యాక్టివిటీని క్షుణ్ణంగా గ్రహించే వాడని, చాలా తెలివైన వాడని షార్ప్‌గా ఆలోచిస్తాడని, మంచి మెమరీతో ఉండేవాడని తెలిపారు. డేట్ అఫ్ బర్త్ చెప్తే అది ఏ వారం అనేది సెకండ్స్ లో చెప్పగలిగే నైపుణ్యం కలవాడని అన్నారు. ఎవరైనా వారి వయస్సు చెప్పగానే, వారు ఏ సంవత్సరంలో పుట్టారో కంప్యూటర్ కన్నా వేగంగా చెప్పగలడని, ఈ విధంగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించినందుకు స్కూల్ యాజమాన్యం సిబ్బంది, తల్లిదండ్రులు జాషువాను అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి ఎన్నో అద్భుతాలు సాధించటానికి స్కూల్ యాజమాన్యంగా తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

'బసవతారకం' నూతన సీఈఓగా డా.కూరపాటి కృష్ణయ్య



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఆస్పత్రి నూతన ముఖ్య కార్యనిర్వహణాధికారి(సీఈఓ)గా డా.కూరపాటి కృష్ణయ్య నియామక మయ్యారు.ఈ సందర్భంగా మంగళవారం హాస్పిటల్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ చాంబర్‌లో చైర్మెన్ నందమూరి బాలకృష్ణ, ట్రస్ట్ బోర్డ్ సభ్యుల ఆధ్వర్యంలో ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మెన్ బాలకృష్ణ మాట్లాడుతూ గత 40 సంవత్సరాల పాటు వైద్య రంగంలో ఎంతో అనుభవజ్ఞుడుగా పేరెన్ని కగలిగిన ఆర్థోపెడిక్ సర్జన్ అయిన డా.కె కృష్ణయ్య గతంలో మెడిసిటీ ఆస్పత్రిలో పని చేశారని, తన సుదీర్ఘ అనుభవజ్ఞుడైన ఆయన నియామకం అత్యున్నత శ్రేణి వైద్య సేవలు క్యాన్సర్‌పై పోరాటంలో పరిశోధనలకు నెలవుగా నిలిచిన చరిత్రలో మరో మైలు రాయి కానుందన్నారు. టోటల్ జాయింట్ రీప్లేస్మెంట్, ప్రైమరీ రివిజన్ కాంప్లెక్స్ ట్రామా ఇంటర్ లాకింగ్ నెయిలింగ్ లాంటి అత్యాధునిక శస్త్ర చికిత్సలలో ఎంతో గుర్తింపు పొందిన వైద్యులు డా. కృష్ణయ్యని, విలువలతో కూడిన వైద్య విధానాలకు కట్టుబడిన వ్యక్తిగా, ఆరోగ్య సేవలలో కరుణ, జాలి, దయలకు కచ్చితమైన స్థానం ఉండాలని భావించే డా. కృష్ణయ్యని వారు అన్నారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి, రీసెర్చి ఇన్స్టిట్యూట్ విలువలలో ఖచ్చితంగా ఇమిడిపోయే వ్యక్తి నూతన సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన డా.కృష్ణయ్యని, చైర్మెన్ నందమూరి బాలకృష్ణ నేతృత్వంలోని ట్రస్టు బోర్డు సభ్యులు ఆహ్వానిస్తూ ఆరోగ్య సేవల విభాగంలో అత్యున్నత శ్రేణి నాణ్యతా ప్రామాణాలను స్థాపించడంలో ఆయన ట్రాక్ రికార్డును గుర్తు చేసుకొన్నారు. గతంలో మల్టీ స్పెషాలటీ హాస్పిటల్ సేవలకు పేరు గడించిన మెడిసిటీ హాస్పిటల్ యొక్క సీఈ ఓగా వైద్య సేవలతో పాటూ విద్యా సంబంధమైన అంశాలను మేళవిస్తూ ఎంతో విజయవంతంగా సాగిన ప్రయాణాన్ని ప్రశంసించారు. పైన పేర్కొన్న వృత్తిపరమైన విజయాలతో పాటూ గత 30 సంవత్సరాలుగా సెరెబ్రల్ పాల్సీ (మస్తిష్క పక్షవాతం) తో బాధ పడే చిన్నారులకు ఉచిత వైద్య సేవలును అందిస్తూ సమాజ సేవపట్ల తనకున్న నిబద్ధతను చాటుకొన్న వారు డా. కృష్ణయ్య అని వారు అన్నారు. ఆయన ఉగాది విశిష్ట పురస్కారం అవార్డు, స్వర్ణ కంకణం అవార్డు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి నుండి ఆర్థోపెడిక్ విభాగంలో అందించిన సేవలకు గాను ప్రత్యేక అవార్డును డా.కృష్ణయ్య అందుకొన్నారు. నూతన సీఈఓగా చేరడం పట్ల ఎంతో ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ క్యాన్సర్ చికిత్సా విభాగంతో ఎంతో పేరెన్నిక కలిగిన సంస్థలో చేరడాన్ని గౌరవంగా భావిస్తు న్నానని డా.కూరపాటి కృష్ణయ్య అన్నారు. ఎంతో నైపుణ్యతతో కూడిన హాస్పిటల్ సిబ్బందితో కలసి పని చేయడంతో పాటుగత వైభవాన్ని కొనసాగిస్తూ రోగులకు అందించే సేవలు, అత్యాధునిక పరిశోధనలలో మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు. ట్రస్టు బోర్డు సభ్యులు జేఎస్ఆర్ ప్రసాద్, ఎం.భరత్, డా.నోరి దత్తాత్రేయ, డా.పోలవరపు రాఘవరావులతో ఆస్పత్రికి చెందిన మెడికల్, నాన్ మెడికల్ హెచ్ఓడీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నమస్తే వరల్డ్ బ్రాండ్ టాయ్స్ మార్కెట్‌లో విడుదల



● మంచు భూమామౌనిక-మనోజ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

నమస్తే వరల్డ్ బ్రాండ్‌తో చిన్నారుల బొమ్మలు కార్టూన్, యానిమేషన్ రూపంలో తీసుకు వచ్చేందుకు మంచు మనోజ్-భూమామౌనికలు సిద్ధమయ్యారు. ఈ మేరకు నగరంలోని ప్రసాద్ ఐమ్యాక్స్ థియేటర్‌లో నమస్తే వరల్డ్ బ్రాండ్ టాయ్స్ ఔట్ లెట్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ ప్రస్తుతం మన ఇంట్లో ఇప్పటి వరకు విదేశీ కల్చర్‌ను అలవాటు చేసుకున్నామని. ఇప్పుడు ఇండియన్ కల్చర్‌ను ప్రమోట్ చేసేందుకు తనవంతుగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు, కళలను వెలికి తీసేందుకు ఇది చక్కటి ఫ్లాట్‌ఫాంగా నిలుస్తుందని, తనకు చిన్నప్పటి నుండి బొమ్మలు వేయడం అలవాటైందని.. అదే అలవాటు మౌనికకు ఉందని.. ఇద్దరం కలిసి నమస్తే వరల్డ్ బ్రాండ్ పేరుతో ముందుకు వస్తున్నామన్నారు. నమస్తే వరల్డ్ ఆవిష్కరణలకు సజీవ చిహ్నమైన తమ కొడుకు ధైరవ్ మూల కారణమని ఆయన తెలిపారు. అతని ప్రత్యేక దృక్పథం ప్రతి బిడ్డలోని వ్యక్తిత్వాన్ని సామర్థ్యాన్ని గౌరవించడం పెంపొందించే బొమ్మలను రూపొందించాలనే మా సంకల్పాన్ని బలపరుస్తుందని మనోజ్ తెలియజేశారు. నమస్తే బ్రాండ్ టాయ్స్ దేశంలోని అన్ని జియో ఔట్‌లెట్స్‌లో లభిస్తున్నాయని..రిలయన్స్ జియోమార్టలతో పాటు అన్ని షోరూంలలో అందుబాటులో ఉంచామన్నారు. వారు రిలయన్స్ ఎలాట్రనిక్ (బ్రాండ్స్) వైస్ ప్రెసిడెంట్ మను శర్మకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

పూజలో పాల్గొన్న మాజీ మేయర్



నవ తెలంగాణ-ఓయూ

దత్తాత్రేయ స్వామి పూజలో పాల్గొన్న మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి పాల్గొన్నారు. మంగళవారందత్తాత్రేయ స్వామి జయంతిని పురస్కరించుకుని సీతాఫల్ మండిలోని దత్తాత్రేయ స్వామి దేవాలయం లో స్వామిని మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మాజీ మేయర్ కు ఆలయ మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు రవి కాంత్,నేతలు రాము, వీరన్న, సాయి, లడ్డు, కృష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | డిసెంబర్ 27, 2023 | www.navatelangana.com

మత్తులో ఆటో నడిపితే కఠిన చర్యలు : సీఐ గురునాథ్

● ఆటో డ్రైవర్లకు, ఓనర్లకు, యూనియన్‌నాయకులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని మెజ్బాన్ ఫంక్షన్ హాల్‌లో ఆటో డ్రైవర్లకు, ఆటో ఓనర్లకు బండ్లగూడ పోలీస్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ గురునాథ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..ఈనెల 25 కేశవ గిరి చౌరస్తా వద్ద పదో తరగతి చదువుతున్న ఒక అమ్మాయిని ఆటోలో తీసుకొని కిడ్నాప్ చేశారని, ఆ కిడ్నాప్ చేసిన ఆటో డ్రైవర్ మత్తులో ఉన్నాడని తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఆటో డ్రైవర్లు ఆటో ఓనర్లు, యూనియన్ నాయకులు సహకరించాలని కోరారు. ఈ లాంటి ఘటనలకు పాల్పడిన ఆటో డ్రైవర్లపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాంటి సంఘటనలు ఏమైనా ఉన్న పోలీసులకు ముందుగానే సమాచారం అందించి సహకరించాలన్నారు. లేని పక్షంలో వారిపై పీడియా రౌడీ షీట్ లాంటి కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ సీఐ గురునాథ్‌తో పాటు ఎస్సైలు కానిస్టేబుల్‌లో తదితరులు పాల్గొన్నారు.

మిలాద్ కమిటీ దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయం



నవతెలంగాణ-సంతోష్‌నగర్

చలికి వణికిపోతున్న నిరుపేదలకు మిలాద్ కమిటీ దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని యకుత్ పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్ అన్నారు. మంగళవారం సంతోష్ నగర్ డివిజన్ పరిధిలో నెహ్రూ నగర్‌లోని పేదలకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిలాద్ కమిటీ ప్రతి ఏడాది మంచి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సంతోష్ నగర్ కార్పొరేటర్ ఎండీ. ముజాఫర్ హుస్సేన్, స్థానిక నాయకులు ఎంఐఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పద్మశాలీ సంక్షేమ సంఘం వార్షికోత్సవం



నవతెలంగాణ-కాప్రా

ఏ ఎస్ రావు నగర్ డివిజన్ మార్కండేయనగర్ లో కాప్రా పద్మశాలి సంక్షేమ సంఘం వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసీఐఎల్ ఏరియాలోని వివిధ కాలనీలకు చెందిన పద్మశాలీలు సమావేశానికి హాజరయ్యారు. సంఘం అధ్యక్షులు బింగి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావే శంలో పలువురు ప్రముఖులు పాల్గొని పద్మశాలీల ఐక్యత, సామాజిక వర్గం వారిలో క్రమశిక్షణ గురించి ప్రసంగించారు. విశిష్ట అతిథిగా హాజరైన సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ కుటుంబ వ్యవస్థ, పిల్లల పెంపకం, తల్లిదండ్రుల పాత్రపై తన రచనలైన పాటల ద్వారా వివరించారు. అఖిల భారత పద్మశాలీ సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి మాట్లాడుతూ.. సంఘం సాధించిన ప్రగతిని ప్రశంసించారు. సంఘం కార్యకలాపాలను క్రమశిక్షణతో నిర్వహించడ ం ద్వారానే అభివృద్ధి పథంలో దూసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో 2024 సంవత్సరం క్యాలండర్ ఆవిష్కరించారు. సంఘం కార్యదర్శి వనం సత్య నారాయణ, కోశాధికారి తడుక నరసింహ తదిత రులు సంఘం కార్యకలాపాల గురించి వివరిం చారు. మహిళా డైరెక్టర్లు రాపోలు హేమలత, నక్కా శాంత ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. అఖిలభారత పద్మశాలి ఇంజనీర్ల విభాగం అధ్యక్షుడు డాక్టర్ పుట్టా పాండురంగయ్య, తెలంగాణ పద్మశాలి సంఘం కన్వీనర్ బూర మల్లేశం , సీబీటీడీ మాజీ ప్రిన్సిపల్ డైరెక్టర్ సీరం సత్యనారాయణ, సంఘ సేవకుడు డాక్టర్ తాటికొండ పట్టాభి, పద్మశాలి మహిళా మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు ప్రవల్లిక తదితర ప్రముఖులు పాల్గొన్నారు. 2022-23 సంవత్సర పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మెరిటోరియల్ అవార్డులు అందజేశారు. చిన్నారులచే నృత్య ప్రదర్శన, దాండియా, తంబోలా, లక్కీడిప్ నిర్వహించారు.

వైభవంగా అయ్యప్ప స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీలోని శ్రీ విజయ దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. సోమవారం రాత్రి ఆలయ అర్చకుడు సాయికిరణ్ శర్మ ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి పాటలతో భజనలు చేస్తూ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి నామస్మరణలతో అభిషేకాలను నిర్వహించారు. మౌలాలి సాయి బృందం చేసిన భజనలతో భక్తులు తన్మయంతో అయ్యప్ప స్వామి నామస్మరణ చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని ఆలయంలో ఊరేగించి పూజా మహోత్సవాలను సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అల్పాహారాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ విజయదుర్గ మల్లేశ్వరాలయం ఆలయ కమిటీ అధ్యక్షులు రంగస్వామి, ప్రతినిధులు శ్రీనాథ్, మహిళా భక్తులు కామేశ్వరి, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వార్డు సభల నిర్వహణపై సమావేశం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ స్పెషల్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ (ఫైనాన్స్) జాన్ కెన్నడి ప్రజాపాలన, అభయహస్తంపై అధికారులతో సన్నాహక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఆరు డివిజన్లలో ఈ నెల 28 నుంచి వచ్చే జనవరి 6 వరకు నిర్వహించనున్న వార్డు సభల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. సంక్షేమ ఫలాలు పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డీసీ ముకుందారెడ్డి మాట్లాడుతూ.. కాప్రా సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్ల పరిధిలో 24 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పీఓ బి. శ్రీనివాస్, ఏఎంసీ షానవాజ్, ఏఎంఓహెచ్ వెంకటరమణ, ఈఈ హీరాలాల్, వార్డు కార్యనిర్వాహక అధికారులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నవతెలంగాణ-శామీర్‌పేట

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందాడు. ఈ ఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 22న శామీర్‌పేట కట్ట మైసమ్మ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తిని ఓ వాహనం ఢీ కొట్టడంతో అతడి తల, ముక్కుకు తీవ్ర గాయాలై రక్త స్రావం అయ్యింది. దీన్ని గమనించిన అక్కడున్న స్థానికులు చికిత్స నిమిత్తం అతడిని శామీర్ పేట గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు. సమాచారం అందుకున్న శామీర్‌పేట పోలీసులు గాయపడిన వ్యక్తిని మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ సికింద్రాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం ఉదయం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు బ్ల్యూ కలర్ షర్ట్, బ్ల్యూ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



నవతెలంగాణ-శామీర్‌పేట

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ పరి స్థితి విషమించి మృతి చెందిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 23న ఉదయం 7:30 గంటల ప్రాంతంలో జవహర్ నగర్‌కు చెందిన కృష్ణాచారి తన స్కూటీపై తన సొంత ఊరు లాలగడి మలకపేట్‌కు వెళ్లి పని ముగించుకొని తిరిగి జవహర్ నగర్‌కు వెళు తుండగా మార్గ మధ్యలో అలియాబాద్ బీసీ వెల్ఫేర్ హాస్టల్ వద్దకి రాగానే గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో కృష్ణాచారి తలకు గాయం కాగా, అక్కడున్న వారు చికిత్స నిమిత్తం తిరుమలగిరిలోని ఒక ప్రయివేట్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం నగరంలోని గాంధీ హాస్పిటల్ కి తరలించారు. పరిస్థితి విషమించడంతో కృష్ణాచారి చికిత్స పొందుతూ ఈ నెల 25న రాత్రి మృతి చెందారు. మంగళవారం మృతుడి కొడుకు అరుణ్‌చారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRL.DISTRICT JUDGE AT ;MAHABUBNAGAR
O.P.No. 149 of 2021

Between:
Isunathi Suresh ...**Petitioner**
And
Nethi Prabhulingam & Another ...**Respondents**

To,
Nethi Prabhulingam S/o Mrithinjaya,aged 46 years,Occupation Driver Cum Owner of the Car bearing No.AP22BY201 Resident of H.No 7-1-395/38/1,Plot No.38/A,S.R. Nagar,Ameerpet,Hyderabad.
Take notice in the above case the notice sent through process of the court and Regd.Post returned as unserved.Therefore you are hereby informed through this publication that you have to appear before the above said court in person or through an Advocate on behal of you an 08-01-2024 at 10;30 a.m Filling which the matter will be desided on the material available on the record.

//By order the Court//
B.BALASWAMY
B.Com.,LL.B.,
Advocate
H.No.5-4-1/E18, Shiva Shakthi Nagar, Mahabubnagar-508001, Mobile;9885854141.

IN THE COURT OF THE HON'BLE PRL.DISTRICT JUDGE AT ;MAHABUBNAGAR
O.P.No. 139 of 2021

Between:
Isunathi Amarender ...**Petitioner**
And
Nethi Prabhulingam& Another ...**Respondents**

To,
Nethi Prabhulingam S/o Mrithinjaya,aged 46 years,Occupation Driver Cum Owner of the Car bearing No.AP22BY201 Resident of H.No 7-1-395/38/1,Plot No.38/A,S.R.Nagar,Ameerpet,Hyderabad.
Take notice in the above case the notice sent through process of the court and Regd.Post returned as unserved.Therefore you are hereby informed through this publication that you have to appear before the above said court in person or through an Advocate on behal of you an 08-01-2024 at 10;30 a.m Failing which the matter will be desided on the material available on the record.

//By order the Court//
B.BALASWAMY
B.Com.,LL.B.,
Advocate
H.No.5-4-1/E18, Shiva Shakthi Nagar, Mahabubnagar-508001, Mobile;9885854141.

IN THE COURT OF THE HON'BLE PRL.DISTRICT JUDGE AT ;MAHABUBNAGAR
O.P.No. 141 of 2021

Between:
Smt.Isunathi Venkatamma ...**Petitioner**
And
Nethi Prabhulingam & Another ...**Respondents**

To,
Nethi Prabhulingam S/o Mrithinjaya,aged 46 years,Occupation Driver Cum Owner of the Car bearing No.AP22BY201 Resident of H.No 7-1-395/38/1,Plot No.38/A,S.R.Nagar,Ameerpet,Hyderabad.
Take notice in the above case the notice sent through process of the court and Regd.Post returned as unserved.Therefore you are hereby informed through this publication that you have to appear before the above said court in person or through an Advocate on behal of you an 08-01-2024 at 10;30 a.m Filling which the matter will be desided on the material available on the record.

//By order the Court//
B.BALASWAMY
B.Com.,LL.B.,
Advocate
H.No.5-4-1/E18, Shiva Shakthi Nagar, Mahabubnagar-508001, Mobile;9885854141.

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
MVOP NO.1845 OF 2023

Between:-
Ruheen Hameed .....Petitioner
AND
TSRTC and others. .....Respondents

NOTICE

To,
S.Mohan Reddy, S/o.S.Channa reddy, Aged 54 years, Occ: RTC Driver, R/o.H.No.17-2-745/A Madannapet, Saidabad, Hyderabad-500059.

Please take notice that the in M.V.O.P. No.1845 of 2023 on the file of the Hon'ble Chief Judge, City Civil Court, Hyderabad is filed by the petitioner against you for claiming compensation in a motor accident. The said matter is posted on **29-01-2023 at 10-30 A.M.** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Chief Judge, City Civil Court at Hyderabad in person or through pleader on the above date. On your absence you will be set exparte and the matter will be decided against you.

// BY ORDER //
MOHAMMED ISMAIL
ADVOCATE
No.13 II FLOOR, TWIN CITY COMPLEX, M.J.MARKET, HYDERABAD, Mobile:9246157595

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE IX ADDL DISTRICT JUDGE; RANGA REDDY DISTRICT: AT L.B.NAGAR
IA.NO 741 OF 2022
IN
OS.NO 1422 OF 2022

Between :
J.Balamani and others .....Plaintiffs
AND
Jellela Chandraiah and others .....Defendant No 7

To,
7, Pinnapu Reddy Harigpoal Reddy, S/o Chandra Reddy, Aged about 50 years, Occ: Business, R/o H.No 2-1-294, Nallakunta, Hyderabad.

Place take notice in the above case was filed against you for Suit for partition and separate In respect of suit schedule property along with IA 742/ 22 Under Order 22 Rule CPC and the case is pending before the above said court, the matter stands posted on 12.01.2024 at 10.30 A.M for your appearance. If you failed to appear on 12.01.2024 at 10.30 A.M either in person or through your counsel other wise the case will be decided against you.

(By Order of the Court)
HARIGOPAL NEELA,
B.Shirisha
ADVOCATE,
3-8-341, ROAD NO IV, CHANDRAPURI COLONY, L.B.NAGAR, HYDERABAD. PH 9959322088

IN THE COURT OF THE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.5546 of 2023

BETWEEN:
Pramod Tandon & Others .....Plaintiffs
AND
The Tahsildar, Himayatnagar Mandal & Another .....Defendants

NOTICE

To,
All concerned

Please take notice that the Plaintiffs have filed the suit for Declaration to declare them as legal heirs of late Gyaneshwar Rai Tandon against the defendants, the case is posted on 10.01.2024 for your appearance if any, hence you are hereby directed to appear before the Hon'ble Court on **10.01.2024** at **10:30** AM, either in person or through advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

///BY THE ORDER OF THE HON'BLE COURT///
Mr. Deepesh Bahadur
Mr. Mohammed Asif
Advocates
Office at : H.No. 2-2-1109/BK/LIG/28&29, Bathkammakunta, BaghAmberpet, Hyderabad - 500013. Ph. 9573227757

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No: 5883/2023

M. Aruna & Others .....Plaintiff
Vs
All concerned & another .....Defendants

To,
All Concerned

Please take notice that the above mentioned Plaintiff and her children **Smt.Swetha Mohan and Rohit Mohan** have filed the above suit for declaration as legal heirs of late **V. Mohan** R/o.H.No.10-3-3/11/2/301, Hill View Residency. East Marredpally, Secunderabad and pass such other orders as are deemed fit and proper. If anyone has any objection to the same may appear in person or through their Advocate on **8 January 2024**, before the above mentioned Court **at 10.30 A.M,** else necessary orders will be passed.

// By order of the Court//
Sd/-
S.NYAYA MURTY
Advocate
Ph.No: 9849024742

BEFORE THE HON'BLE R.R.DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT: L.B.NAGAR
C.C.NO.263 OF 2023

BETWEEN:
K.Narasimha
R/o Sec-Bad ...Complainant
AND
M/s Ganesh Motors.
R/o Nagole, Hyderabad
and another ...Opposite Parties

To,
Sree Ganesh Motors, H.No.11-13-356, First Floor, Alakapuri X Roads Nagole, Hyderabad-35, R.R.Dist
Rep by its Prop: Surender
Cell: 9000203017

Please take notice that the above named Complainant filed the case against you and the same is posted to **12/01/2024** for your appearance either yourself or through an advocate **at 10.30 am** before The Hon'ble Ranga Reddy District Consumer Disputes Redressal Commission, At L.B.Nagar, failing which the matter will be decided in your absence according to law.

//By the orders of the Hon'ble Ranga Reddy District Consumer Disputes Redressal Commission, At L.B.Nagar//
Nerusu Sinivasa Rao
Advocate
DSNR, Hyderabad
Cell: 98480 30913

IN THE COURT OF HON'BLE VI ADDL.DISTRICT AND SESSIONS JUDGE-CUM-VI ADDL. MSJ-CUM-FAMILY COURT, RANGAREDDY DISTRICT AT: KUKATPALLY
E.P.No.1 OF 2020
IN
O.S.NO.1528 OF 2013

Between:
G.V.H.Prasad ...DHR/Plaintiff
AND
N.Pool Singh & 17 Others ....JDR/Defendants

To,
10.Sri.N.Laxman, S/o.Late Sheetal Singh, A/a 48 yrs, Occ: Business, R/o.H.NO.2-24/1, Gopanapally Village, Serilingampally Mandal, Ranga Reddy District.
11.Sri.Mohan Naik, S/o.Laxman, A/a 23 yrs, Occ: Student R/o.H.No. 2-24/1, Gopanapally village, Serilingampally Mandal, Ranga Reddy District.
12.Smt.M.Madhuri W/o.Srinivas, A/a 23 yrs, Occ: House wife R/o. H.No.2-24/1, Gopanapally Village, Serilingampally Mandal, Ranga Reddy District.
14.N.Sumalatha, D/o.Laxman, A/a 19 yrs, Occ: Student, R/o.H.No.2-24/1, Gopanapally Village, Serilingampally Mandal, Ranga Reddy District. Dist
15.Smt.M.Neela Bai, W/o. M.Ramulu D/o.Late Sheetal Singh @Sheethla, A/a 35 yrs, Occ:House wife, R/o.7-1- 632/122/12/A, Bapu nagar, S.R.Nagar, Hyderabad.

Please take notice that the above mentioned DHR/Plaintiff has field the above EP No.1 OF 2020 IN O.S.No.1528 OF 2013 before Hon'ble VI Addl District and Sessions Judge, Ranga Reddy, At Kukatpally for execute the Order passed on **27.02.2019** for Specific Performance against the Defendants. The Hon'ble Court was pleased to Order service of Notice to Defendant No.10,11,12,14, and 15 (addressed above) and posted the above Execution Petition to **04.01.2024** for your appearance. You are hereby directed to appear before this Hon'ble Court in person or through an Advocate on **04.01.2024 at 10.30 A.M.,** failing which the matter will be heard and decided you set exparte.

//BY THE ORDER OF THE HON'BLE COURT//
M/s.HARI HARA KUMAR
V.LAXMI NARSIMHA RAO
Y.A.BHARADWAJ
Advocates
H.No.1-9-319/1/A, Vidyanagar, Hyderabad-44

"COURT NOTICE"
IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT L.B. NAGAR.
O.S.No. 1358 of 2014

Between:
C. Mahesh Kumar .....Plaintiff
And
Kacham Vijaya Vani (died) as per L.Rs .....Defendants

To
Kacham Srinivas S/o. K. Narsimhulu Aged about 48 years, Occ: Business, R/o. Flat No.203, H.No. 16-2-146/5/1/C/103, Swathi Apartments, Sarfekhas Palton, Malakpet, Hyderabad ... Defendant No.2

Take notice that the above suit is filed by the Plaintiff for recovery of amount against you and the same is posted on 04-01-2024 for your appearance and Written Statement if any. Hence you are hereby directed to appear before the aforesaid Court on **04-01-2024** at **10.30 AM** either in person or through an advocate duly authorized. Otherwise, the matter will be decided on the material available on the record, in your absence.

// BY ORDER OF THE COURT //
Sd/-
M.RAGHUNANDAN REDDY AND ASSOCIATES
Advocates,
H.No. 16-2-669/C/14, G-2, Laxmi Aprts, Nalgonda 'X' Roads, Malakpet, Hyderabad-36.

IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT AND SESSIONS JUDGE AT: BHONGIR
I.A NO 132 OF 2023
IN
O.S NO 132 OF 2017

Between:
Kilaru Amareswari .....*Petitioner/Plaintiff*
And
Kureti Ravindra Prasad .....*Respondant / Defendant*

NOTICE

To,
5) Aenugu Bal Reddy S/o Late A.Chandra Reddy, R/o H.No: 1-48, Nadargull (Vi) Saroornagar (M) (R.R)
26) Dapalli Srinivas S/o D.Somaiah, R/o H.No: 4-82, Ambedkar Nagar, Nacharam, Uppal, R.R
29) Gajula Yadagiri S/o G.Sailu, R/o H.No: 43-243/1 hanuman Nagar, MoulaAli, Hyd
33) Vanamala Ravi Babu S/o V.Yellaiah, R/o 150 B Pleasant viw Drive, Piscataway NJ-08854
41) Jenige Krishna S/o Jenige Venkataiah, R/o H.No: 6-32 Ragannaguda Cross Roads Nadergul (R.R)
42) Anugu Ram Reddy S/o Veera Reddy, R/o H.No: 1-61, Nadergul Saroornagar, (R.R)
45) Kaidapu Raghunath S/o K.S Murthy, R/o H.No: 1-9-252/7/1/A Ramnagar Hyd
48) Pitta Madhavi W/o P.Balaji Rao, R/o H.No: 3-138/1 Prashanthi Hills, Meerpet, Saroornagar, (R.R)
56) Tekula Malla Reddy S/o T.Yella Reddy R/o H.No: 2-91, Kurmalaguda, Saroornagar, (R.R)
57) Gonugula Shiva Shetty S/o Late G.Vittal R/o H.No: 16-81/4 Sukkamma Basti, Near Maharshi Vidyanikethan, Shameerpet (R.R)
69) Godishala Premsagar S/o G.Raja Goud R/o H.No: 1-5-250/1 New Maruthi Nagar, Kothapet, Hyd
70) Manthena Kavitha W/o M.Sai Krishna R/o H.No: 14-61, Plot No.61 V.R.R Enclave, Dammaiguda Hyd
72) Daram Ganesh S/o Late Sangaiah, R/o Sankepally (Vi) Shankarpally (M),(R.R)
73) Uppari Chandraiah S/o U.Narayana R/o, 2-97 Sankapally Sankepally, Tangadpalli (R.R)
75) Uppari Ramesh S/o U.Badraiah, R/o H.No: 310, Gulmohar Pork Colony, Serilingampally, Lingampelly (Po) (R.R)
77) Sudini Sivaram Reddy S/o Veera Reddy R/o H.No: 9-7-118/1 Maruthi Nagar, Street No.5 Champapet, Saidabad, Hyd
80) M.Ravindra Nayak S/o M.Mathre Nayak, R/o Jangaonpalli Gorantlapally, Kambhamvaripalle, Chittor
81) Shik Lal Bena Zeer Haseena W/o Mohammed Shaikshavali R/o H.No: 81-125A, Sri Venkateswara Nagar,Near Shareen Nagar, Kurnool
88) Usha Kumari Yegateela W/o Y.Subhaiah R/o H.No: A1/15 Tristar Residency 6th Main Road, Mogappair, Erischeme, Mogappair West, Moggappair Tiruvallur (T.M)
90) L.Purna Chandrika W/o Praveen Kumar R/o H.No: 7-2-1374 SRT-1119 Health Centre Lane, Sanathnagar, Hyd
93) Bollineni Venkateshwarlu S/o Sundraiah R/o H.No: 3-199/7/2/2, Plot No. 900, Nandi Hills Meerpet, Balapur (M) (R.R)

Please take notice that the above named petitioner/plaintiff filed above suit against the Respondent No.5,26,29,33,41,42,45,48,56,57,69,70,72,73,75,77,80,81,88,90,93, In IA No: 132 of 2023 and the said suit is posted to 22-01-2024 for appeare at Respondents, inspite of this notice if you the above named Respondent Fails to appeair before the above mentioned court on 22-01-2024 at 10:30 A.M either in personal (or) through an Advocate, otherwise you will be set experte and the Hon'ble court will be passed appropriate Orders on Marites

//BY ORDER OF THE COURT//
CH.NarendraPrasad
P.Sreedhar
I.Kistaiah
N.Mahendra
Advocates, Bhongir
Cell: 9247121003

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, C.C.C AT: HYDERABAD
O.S.No. 5374 OF 2023

Between:
Nawab Mir Najaf Ali Khan & Another ...Plaintiffs
And
Kamran Mirza & others. ...Respondents/Defendants

To,
Surendernath Singh S/o.Ranjeeth Singh, Age 71 yrs, Occ: Landlord, R/o.H.No.1-22, Feerzadiguda, Uppal Municipality, Ranga Reddy dist
B.Rajaiah S/o.Narasimha, age 82 yrs, Occ:Agriculture, R/o.1-24, Medipally Village, Uppal Mandal, Ranga Reddy Dist
P.N.Yadav S/o.Marchu Yadav, age 82 yrs, Occ:Agriculture, R/o.21-180, Chilkanagar, Uppal Mandal, Ranga Reddy Dist
Chama Pratap Reddy S/o.Yadagiri Reddy, Age 81 yrs,Occ:Agriculture, R/o.H.No.2-72, Kuntluru village, Hayathnagar Mandal, Ranga Reddy District.
G.Narasimha Reddy S/o.Raju Reddy, Age79 yrs, Occ:Contractor R/o.6-3-27, Shivarampally village, Rajendranagar Mandal, Ranga Reddy District.
K.Sreeramreddy S/o.Raju Reddy, Age 69 yrs. Occ:Contractor, R/o.6-3-27, Shivarampally village, Rajendaranagar Mandal, Ranga Reddy District

Please take notice that the above named Plaintiff has filed a suit for cancellation of decree passed in O.S.No.1161 of 2007 dated **17th July 2019** against you and the same is posted for your appearance **on 11th January, 2024 at 10:30 AM** before the aforementioned court. If you failed to appear, the court will proceed to determine the matter on merits.

//By the order of the Hon'ble court//
MOHO OSMAN SHAHEED
HOHAMMAD ADNAN
ADVOCATES
off: YWCA LANE BOGULAKUNTA ABIDS. Hyderabad-500001
M-9849302011

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE IX ADDL DISTRICT JUDGE; RANGA REDDY DISTRICT: AT L.B.NAGAR
OS.NO 1422 OF 2022

Between :
J.Balamani and others .....Plaintiffs
AND
Jellela Chandraiah and others .....Defendant No 7

To,
7, Pinnapu Reddy Harigpoal Reddy, S/o Chandra Reddy, Aged about 50 years, Occ: Business, R/o H.No 2-1-294, Nallakunta, Hyderabad.

Place take notice in the above case was filed against you for Suit for partition and separate In respect of suit schedule property and the case is pending before the above said court, the matter stands posted on 12.01.2024 at 10.30 A.M for your appearance. If you failed to appear on **12.01.2024** at **10.30 A.M** either in person or through your counsel other wise the case will be decided against you.

(By Order of the Court)
HARIGOPAL NEELA,
B.Shirisha
ADVOCATE,
3-8-341, ROAD NO IV, CHANDRAPURI COLONY, L.B.NAGAR, HYDERABAD. PH 9959322088

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE IX ADDL DISTRICT JUDGE; RANGA REDDY DISTRICT: AT L.B.NAGAR
IA.NO 739 OF 2022
IN
OS.NO 1422 OF 2022

Between :
J.Balamani and others .....Plaintiffs
AND
Jellela Chandraiah and others .....Defendant No 7

To,
7, Pinnapu Reddy Harigpoal Reddy, S/o Chandra Reddy, Aged about 50 years, Occ: Business, R/o H.No 2-1-294, Nallakunta, Hyderabad.

Place take notice in the above case was filed against you for Suit for partition and separate In respect of suit schedule property along with IA for not to alienating the suit schedule property to third parties and the case is pending before the above said court, the matter stands posted on 12.01.2024 at 10.30 A.M for your appearance. If you failed to appear on **12.01.2024** at **10.30 A.M** either in person or through your counsel other wise the case will be decided against you.

(By Order of the Court)
HARIGOPAL NEELA,
B.Shirisha
ADVOCATE,
3-8-341, ROAD NO IV, CHANDRAPURI COLONY, L.B.NAGAR, HYDERABAD. PH 9959322088

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE -CUM–VI ADDL. METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT:: AT L.B. NAGAR
O.S.No. 2654 of 2022

Between:-
Bondada Perayya Gupta, S/o. Sri. B. Peddiraju, Age: 55 Years, Occupation: Business, R/o. H.No.3-41-6/1, Gollapeta Seshamahal Road, Tadepalligudem, West Godavari District., Presently R/o. Flat No.403, Elements Apartments, Road No.15, 4th Floor, Alkapuri Colony, Hyderabad. .....Plaintiff
And
Smt. GANDAM AMBICA, W/o. Sri. GANDAM KRISHNA, Occupation: Govt. Employee, R/o. Flat No.202, Pavandeep Residency, Road No.3, Near DSNR Public School, Green Hills Colony, Saroor Nagar, Ranga Reddy District. ......Defendant

That the Defendant take notice that the Plaintiff filed the above suit against Defendant for specific performance of contract against the defendant in respect of suit schedule property and consequential injunction in the said suit the defendant made appearance through advocate and that the summons for you is returned un served, as such this Hon'ble Court directed to serve the summons through publication and posted the suit along with I.A on **10-01-2024** at 10:30 A.M. for your appearance in person or through an advocate to proceed with the matter. If neither you nor any representation on your behalf in the above said matter, is made the matter will be decided on merits in your absence.

// By Order of the Hon'ble Court//
M.V.GIRI PRASAD (TS/2494/2006),
Y.S.S.RAO, (TS/2500/2006),
M. SREENIVAS, Advocates,
Plot No.2, Sri Balaji Nagar Colony, Beside CRIDA, Hayath Nagar, R.R.District.
Ph: 9441924441
9441934441

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE IX ADDL DISTRICT JUDGE; RANGA REDDY DISTRICT: AT L.B.NAGAR
OS.NO 1415 OF 2022

Between :
D.Amrutha and others ......Plaintiffs
AND
Nyalata Narayana and others .....Defendant No 10

To,
10 , Pottapu Jagada W/o Late P.Ramananda Reddy, aged about 65 Years, Occ: House wife, R/o H.No 10-3-311/11, Gound Floor, Castle Hills Colony, Hyderabad

Place take notice in the above case was filed against you for Suit for partition and separate In respect of suit schedule property and the case is pending before the above said court, the matter stands posted on 28.12.2023 at 10.30 A.M for your appearance. If you failed to appear on **28.12.2023** at **10.30 A.M** either in person or through your counsel other wise the case will be decided against you.

(By Order of the Court)
HARIGOPAL NEELA,
B.Shirisha
ADVOCATE,
3-8-341, ROAD NO IV, CHANDRAPURI COLONY, L.B.NAGAR, HYDERABAD. PH 9959322088

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE IX ADDL DISTRICT JUDGE; RANGA REDDY DISTRICT: AT L.B.NAGAR
IA.NO 716 OF 2022
IN
OS.NO 1415 OF 2022

Between :
D.Amrutha and others ......Plaintiffs
AND
Nyalata Narayana and others ..... Defendants 10

To,
10 , Pottapu Jagada W/o Late P.Ramananda Reddy, aged about 65 Years, Occ: House wife, R/o H.No 10-3-311/11, Gound Floor, Castle Hills Colony, Hyderabad

Place take notice in the above case was filed against you for Suit for partition and separate In respect of suit schedule property along with IA for not to alienating the suit schedule property to third parties and the case is pending before the above said court, the matter stands posted on 28.12.2023 at 10.30 A.M for your appearance. If you failed to appear on **28.12.2023** at **10.30 A.M** either in person or through your counsel other wise the case will be decided against you.

(By Order of the Court)
HARIGOPAL NEELA,
B.Shirisha
ADVOCATE,
3-8-341, ROAD NO IV, CHANDRAPURI COLONY, L.B.NAGAR, HYDERABAD. PH 9959322088

12

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

బుధవారం | డిసెంబర్ 27, 2023 | www.navatelangana.com

కుమ్మరి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ మంగళవారం బీరప్ప గడ్డ కుమ్మరి సంఘం 2024 నూతన క్యాలెండర్‌ను వార్డు కార్యాలయంలో సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏదుల కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, శ్యామ్, బాలు, సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి సహకరిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం రామంతపూర్ డివిజన్ కేసీఆర్ నగర్‌లో ఎల్లమ్మ తల్లి టెంపుల్ భూమి పూజ కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గంధం నాగేశ్వరరావు, గడ్డం రవి, రామంతపూర్ డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ ముస్తాక్, జహంగీర్, శ్రీకాంత్ గౌడ్, సూరం శంకర్, చాంద్ పాషా, నరేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

షిరిడీ సాయిబాబా ఆలయంలో అన్నదానం



- ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- ఎమ్మెల్యేను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ షిరిడీ సాయిబాబా ఆలయంలో షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీదత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. అంతకుముందు కాగడ హారతి నిర్వహించి శ్రీ దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక అభిషేకం, ధునిపూజ, గురు చరిత్ర పారాయణం చేశారు. ఈ సందర్భంగా సంస్థాన్ ట్రస్ట్ వారు దాదాపుగా 2000 మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థాన్ ట్రస్టు చైర్మెన్ బండారి రాజిరెడ్డి సంస్థాన్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులుగా కె.నాథంచారి, సెక్రటరీగా పీవీజీ రాజారావు, కోశాధికారిగా పి.వీరభద్రరావును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, ట్రస్ట్ అధ్యక్షులు బేతి పాండు, సెక్రటరీ వసంతరావు, వీరభద్ర రావు, శ్రీపతి, పీవీజీ.రాజారావు, నాథంచారి, మాలద్రి, రమాదేవి, నాగయ్య, విఠల్, సురేష్ గౌడ్, భరత్ సింగ్, సుబ్బలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బండారి



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్‌లోని హెచ్‌బీ కాలనీ ఫేజ్-2 శ్రీ నాగ పోచమ్మ దేవాలయం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు మంగళవారం ఆవిష్కరించారు. మొదటగా అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పుల్లూరు సదానందం, సెక్రటరీ వంజరి ప్రవీణ్, కోశాధికారి కొండా పరశురామ్, కాలనీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, డీ.రాజు, సాయి పవన్, వీరారెడ్డి, రాజిరెడ్డి, విజయలక్ష్మి, సంతోషి, లక్ష్మీ, బీఆర్ఎస్ నాయకులు జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, నిస్సార్ అహ్మద్ ఘోరి, శేఖర్ గౌడ్ సలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూజలు



నవతెలంగాణ-కాప్రా

నాచారం డివిజన్ పరిధిలోని సావర్కర్ నగర్‌లో ఉన్న అయ్యప్ప దేవాలయం 16వ వార్షికోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ సీఎస్. మల్లేష్, ప్రధాన కార్యదర్శి బండా శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, భూపాల్‌రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి, కట్ట బుచ్చన్నగౌడ్, రాజేష్ గౌడ్, శివ, విఠల్ యాదవ్, కొరపాక అంజి, మహేష్, నరసింహ, అర్జున్, చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులను ప్రోత్సహిస్తాం : బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.
రామంతాపూర్ ఇందిరా ఇంపీరియల్‌లోని సిమ్ లైన్ ఫిట్‌నెస్ జిమ్ అధినేత కే జయసింహ గౌడ్ సౌత్ ఆఫ్రికాలోని 19341 అడుగుల ఎత్తుగల కిలిమంజారో పర్వతాన్ని ఎక్కడానికి ఈనెల 27న బయలుదేరుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై జయసింహను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో జయసింహ టాంజానియాలోని ఎత్తైన పర్వతాన్ని ఎక్కి రికార్డు నెలకొల్పాడని తెలిపారు. ప్రపంచంలోని ఎత్తైన కిలిమంజారో పర్వతాన్ని కూడా ఎక్కడానికి వెళ్లడం ప్రశంసనీయమన్నారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు గంధం నాగేశ్వరరావు, పాలకూరి శ్రీకాంత్‌గౌడ్, డాక్టర్ బి.వి చారి సోమిరెడ్డి పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ పున : నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో శ్రీ సాయిబాబా ఆలయ పున:నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా పూర్ణాహుతి హెూమం, శంఖుయంత్ర ప్రతిష్టాపన డప్పుచప్పుడ్లతో సాంప్రదాయబద్ధంగా చేశారు. అనంతరం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. దాతలు, గ్రామస్తుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాబూ యాదవ్, ఎంపీటీసీ రఘు, ఉప సర్పంచ్ మానేపల్లి వెంకటేష్, గ్రామ పెద్దలు ఆర్.మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, సింగరేణి పోచయ్య, కోలా వెంకటేష్, శశికుమార్, కృష్ణ, డప్పు కృష్ణ, నిమ్మల కృష్ణ, నర్సింహ, పరమేష్, వార్డు సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

విభజన రాజకీయాలు చేస్తున్న బీజేపీని ఓడించాలి

- పార్లమెంట్ ఎన్నికల్లో ఘోరి కట్టాలి
- మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బోస్



నవతెలంగాణ-కాప్రా

దేశంలో విభజన రాజకీయాలను సమర్థిస్తూ, ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచి పోషిస్తున్న బీజేపీని ఓడించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీ.ఎస్. బోస్ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీపీఐ కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్ ఎదుట ఏర్పాటు చేసిన జెండాను సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్‌రెడ్డి ఎగురవేశారు. ఈసీఐఎల్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ఎర్రజెండాను సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీ.ఎస్. బోస్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలను నిర్మించి విజయం సాధించి వాటి ప్రతిఫలాలను ప్రజలకు అందించడంలో సీపీఐ ఎనలేని కృషి చేసిందన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు నిర్వహించిన ఘన చరిత్ర సీపీఐ పార్టీకి ఉన్నదని ఉద్ఘాటించారు. కానీ దేశంలో నరేంద్రమోదీ ప్రభుత్వం విభజన రాజకీయాలు చేస్తూ విపక్షాల హక్కులను కాలరాస్తున్నాడని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వ విధానాలు కార్పొరేట్ అనుకూల విధానాలేనని విమర్శించారు. అందుకే కార్పొరేట్ సంస్థలు అంబానీ, ఆదానీలకు రూ. 150 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చిన నీచ ప్రధానిగా నరేంద్రమోదీ చరిత్ర పుటల్లో ఉంటారని విమర్శించారు. ఇదే రాయితీలు దేశ ప్రజలకు ఇస్తే దేశ ప్రగతి మారేదని అన్నారు. మోడీకి దేశ ప్రజలపై ప్రేమ లేదని, కేవలం దేశాన్ని దోచుకునే సంస్థలకు ఊడిగం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో చిన్న తరహా పరిశ్రమలకు సహాయం చేయని కారణంగా వేలాది పరిశ్రమలు మూతపడాయని, వాటి కారణంగానే దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిందని విమర్శించారు. అందుకే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని దేశ ప్రజలంతా ఇంటికి పంపే పనిలో నిమగ్నమయ్యారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఇంటికి పంపినట్లే దేశంలో బీజేపీకి ఘోరీ కట్టడం ఖాయమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, సీపీఐ కాప్రా పట్టణ కార్యదర్శి జీ. లక్ష్మీ నారాయణ, సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నర్సింహా, నేతలు అశోక్, క్లైమేట్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం పథకాలను ప్రజలకు వివరించాలి



నవతెలంగాణ-కీసర

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్ అన్నారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారంలో భాగంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చీర్యాల గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఉపసర్పంచ్, తిరుమల్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సాయిబాబాను దర్శించుకున్న మాజీ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-మేడ్చల్/శామీర్‌పేట్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ సాయి గీత ఆశ్రమంలో సద్గురు శ్రీశ్రీశ్రీ సాయిబాబా కుమార్‌జీ ఆధ్వర్యంలో సర్వదోష నివారణ మహా యజ్ఞం కొనసాగుతుంది. మంగళవారం ఆశ్రమ ఉత్తరాధికారి కీర్తిమ ఆధ్వర్యంలో చండీ హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సాయిబాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సద్గురు శ్రీశ్రీశ్రీ సాయిబాబా కుమార్‌జీ ఆశీస్సులు తీసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల మాజీ చైర్మెన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, వంటేరు ప్రతాప్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన నాయకులు



నవతెలంగాణ-శామీర్‌పేట

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను మంగళవారం ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డితో కలిసి ఉమ్మడి శామీర్‌పేట కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోనె మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గోనె హనుమంత రెడ్డి, అలియాబాద్ మాజీ ఉపసర్పంచ్ కమటం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు న్యాయం



నవతెలంగాణ-శామీర్‌పేట

కాంగ్రెస్ ప్రజా పాలనతో పేదలకు న్యాయం జరుగుతుందని మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అన్నారు. మంగళవారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలోముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలులో అర్హులైన వారికీ అందేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అధికారులతో కలిసి 6 గ్యారంటీలకు అర్హులైన లబ్దిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమం మండల వైస్ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె. వైద్యనాథ్, నాయకులు లక్ష్మారెడ్డి, జగన్నాథం, మాజీ ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, నర్సింహులు, యాదగిరి పాల్గొన్నారు.

అరుంధతి నగర్‌లో గంజాయి పట్టివేత.. నిందితుల అరెస్టు



నవతెలంగాణ-జవహర్‌నగర్

గంజాయి విక్రయిస్తున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన ఘటన జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని అరుంధతి నగర్‌లో మంగళవారం చోటు చేసుకున్నది. జవహర్ నగర్ సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. సులభంగా డబ్బులు సంపాదించేందుకు గంజాయి విక్రయిస్తున్న కొమ్ము విజయ్ (27), గిడ్ల పవన్ కుమార్ (42), కుంచం ప్రశాంత (23), కె. అరుణ్‌కుమార్(30)ను పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 250 గ్రాముల గంజాయి, రెండు చిన్న సీసాలు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గంజాయి విక్రయించినా, వినియోగించినా నేరమని హెచ్చరించారు.

యువతి అదృశ్యం


ఝాన్సీ(ఫైల్)

నవతెలంగాణ-జవహర్‌నగర్

ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. కార్పొరేషన్‌లోని వైఎస్ఆర్ నగర్ కాలనీలో శ్రీనివాసులు తన భాగ్య కూతురు ఝాన్సీతో కలిసి నివాసముంటున్నారు. కూతురు ఝాన్సీ(21) ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు పూర్తిచేసి ఇంట్లోనే ఉంటుంది. మంగళవారం తల్లిదండ్రులు పనికి వెళ్లారు. ఈ క్రమంలో ఝాన్సీ ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగిరాలేదు. దీంతో ఝాన్సీ ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

28 నుంచి 30 వరకు ఆలిండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సభలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 28-30వ తేదీ వరకు కోల్‌కతాలో ఆలిండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సభలు నిర్వహించనున్నారు. ఈ సభలో పాల్గొనేందుకు ఎంప్లాయీస్ జేఏసీ చైర్మెన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రెసిడెంట్ బి.రవి ప్రకాష్ నాయకత్వంలో తరలి వెళ్లారు. పాత పెన్షన్ పథకానికి అనుకూలంగా కొత్త పెన్షన్ విధానం రద్దు చేయాలని, ఐటీ స్లాబ్‌ను రూ.10 లక్షలకు పెంచాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరణ చేయాలని, ప్రభుత్వ రంగాల ప్రయివేటీకరణను నిలిపేయాలని డిమాండ్ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనియన్ ఈసీ సభ్యులు పలుబాయి ఈశ్వర్, కార్యదర్శి భరత్, కోశాధికారి గిరికాంత్, శ్రీ చంద్, ఈసీ సభ్యుడు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మేడ్చల్ యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రభాకర్‌తోపాటు పలువురు సభ్యుల ప్రతినిధి బృందం పాల్గొన్నది.

కమ్యూనిస్టు పార్టీతోనే సమానత్వం

- సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

కమ్యూనిస్టు పార్టీతోనే సమానత్వం వస్తుందని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ అన్నారు. సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం బాలాజీ నగర్, సీపీఐ కాలనీల్లో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్ ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ ద్వారానే సమానత్వం సిద్ధిస్తుందని 1925 డిసెంబర్ 26న ఉత్తర్ ప్రదేశ్‌లోని కాన్పూర్ నగరంలో సీపీఐ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. భారత దేశ స్వాతంత్ర పోరాట ఉద్యమంలో సీపీఐ పార్టీ ప్రధాన పాత్ర భూమిక పోసించిందన్నారు. కార్మికులు, శ్రామికులు బడుగు బలహీన వర్గాల కోసం, రైతులు, వ్యవసాయ కూలీలు, యువతీ యువకులు, మధ్య తరగతి, పేదల ప్రజల సంక్షేమం కోసం సీపీఐ ఎన్నో పోరాటాలు నిర్వహించి హక్కులను సాధించిందన్నారు. మేడ్చల్ జిల్లాలో సీపీఐ ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సొంత ఇండ్లు లేని వేలాది మంది పేదల కోసం ఇండ్లు, ఇండ్ల స్థలాలు దక్కేవరకు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి. స్వరూప, సీపీఐ కాప్రా మండల సహాయ కార్యదర్శి రాజేశ్వరి, జిల్లా యువజన సమాఖ్య నాయకులు పెద్దమెతరీ లక్ష్మణ్, ఏఐటీయూసీ నాయకులు ఎల్లయ్య, సీపీఐ నాయకులు నర్సింహా, కీసర మండల సహాయ కార్యదర్శి రవి నాయక్, మల్లిక, విజయ, పాల్గొన్నారు.

28 నుంచి ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-మేడ్చల్

ఈనెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు (ప్రభుత్వ సెలవు దినాలు మినహాయించి) ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించనున్నట్లు గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు మున్సిపల్, ఇతర శాఖల శిబ్బందితో కలిసి 15టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ టీమ్ సభ్యులు ప్రతీ రోజు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో స్థానిక కౌన్సిలర్ ఆధ్వర్యంలో వారికి కేటాయించిన ప్రదేశంలో 3 కౌంటర్లను ఏర్పాటు చేసుకుని మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్లు పథకం, గృహజ్యోతి పథకం, చేయూత పథకం దరఖాస్తులను స్వీకరిస్తారని అన్నారు. అదనంగా మరో కౌంటర్‌ను పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కన్నుల పండుగగా దత్త జయంతి వేడుకలు



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలోని శక్తి సాయి సదనాలై షిరిడీ సాయి ద్వారకామయి ధ్యాన మందిర్‌లో మంగళవారం శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు సాయిబాబా మందిర ఆలయ వ్యవస్థాపకులు పూజ్య సద్గురు శ్రీ సాయిరాజ్ బాబా ఆధ్వర్యంలో కనుల పండుగగా జరిగాయి. శ్రీదత్త జయంతి సందర్భంగా సద్గురు శ్రీసాయి రాజు బాబా మందిరంలో సాయి బాబా, శివాలయం, దత్తాత్రేయ స్వామి, విఘ్నేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, సరస్వతి దేవి దుర్గామాత, శ్రీ లక్ష్మీదేవి అమ్మవారు, శ్రీ ఆంజనేయ స్వామి, నవగ్రహాలు, దూనికి బాబా స్వయంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు బాబా సందేశం ఇస్తూ సంకల్పం ఉంటే భగవంతుడి అనుగ్రహం కచ్చితంగా ప్రాప్తిస్తుందని వివరించారు. రాబోయే ఏడాదిలో ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు, విపరీతమైన వానలు సంభవించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. ఇలాంటి ఆపత్కరమైనటువంటి సంఘటనలను దైవ నామంతో వీటి నుంచి రక్షణ పొందవచ్చు అని బాబా వివరించారు. గురువు ఆశీస్సులతో భగవంతుడి దర్శనమవుతుందని బాబా సందేశం ఇచ్చారు. యాప్రాల్‌కు చెందిన శ్యాంరావు భజన మండలి ఆధ్వర్యంలో సాయిబాబా, దత్తాత్రేయ స్వామి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా బాబా భక్తులను అనుగ్రహించి ఆశీర్వదించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థమై అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ దత్త జయంతి వేడుకల్లో బాబా పూజ సద్గురు శ్రీ సాయి రాజ బాబా తో పాటు ఆయన శిష్య బృందం ఉన్నారు.



తరచూ కోపం వస్తుంటే..?

మీకు తరచూ కోపం వస్తుంటే శరీరంలో ఒత్తిడి పెరిగిపోతుంది. అప్పుడు శరీరంలో ఎడ్రినలీన్ రసాయనం విడుదలవుతుంది. ఇది శరీరంలో దాదాపు 18 గంటలవరకు ఉంటుందంటున్నారు వైద్యులు. దీంతో ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమౌతాయి. కోపాన్ని తగ్గించుకుంటే అందంగా ఉంటారంటున్నారు ఆరోగ్య నిపుణులు. కోపం వలన అనారోగ్యం పెరుగుతుంది.

ఈ రసాయనాన్ని మీరు శరీరంలో నుండి తొలగించాలంటే వ్యాయామం చేయాలి. దీనికి పగటిపూట సమయం (ఉదయం పూటైతే మరీ మంచిది) కేటాయించాలి. లేదా వేగంగా నడక ప్రారంభించాలి. ఇలా అరగంటపాటు చేయాలి. మీరు కోపంగా ఉన్నప్పుడు ఇలా చేయండి. దీంతో కోపం నుండి ఉపశమనం కలుగుతుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. కోపం వచ్చినప్పుడు బిగ్గరగా అరవకండి. అంకెలను వంద వరకు ఎంచండి. ఆ తర్వాత పదిసార్లు దీర్ఘ శ్వాస తీసుకోండి. కోపం వచ్చినప్పుడు అలా వ్యాహాళికోసం బయటకు వెళ్ళాలి.

మీ ముఖాన్ని చల్లటి నీటితో కడుక్కోండి. ఒక గ్లాస్ చల్లటి నీటిని సేవించండి. చెదిరిన మీ ముంగురులను ఓ సారి సరిచేసుకునేందుకు అద్దం ముందుకు రండి. మీ ముఖాకృతిని అద్దంలో బాగా పరిశీలించండి. దీంతో మీ కోపం తగ్గిపోతుంది. కోపం కలిగినప్పుడు ప్రశాంతంగా సంగీతం వినండి. ఏ విషయమైతే మీకు కోపం కలిగించిందో దానిని ఇతరులతో మాట్లాడుతూ మరిచిపోవడానికి ప్రయత్నించండి. మీకు యోగా చేయడం వస్తే దానిని చేయడం ప్రారంభించండి.

పర్యావరణాన్ని పరిరక్షించి, కాలుష్యాన్ని తగ్గించే విషయంలో మన వంతు ప్రయత్నం మనం చేస్తున్నాం. మొక్కలు నాటడం, వాటిని పెంచి పెద్ద చేయడం, ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించకపోవడం, వాటిని రీసైక్లింగ్ చేయడం, ప్రజా రవాణాను ఉపయోగించడం లాంటివి చేస్తూనే ఉన్నాం. ఇన్ని జాగ్రత్తలు తీసుకొన్నప్పటికీ.. ఏదో ఒక రూపంలో మనం పర్యావరణానికి హాని చేస్తున్నాం. అసలు మనం ఉపయోగించే కొన్ని వస్తువుల వల్ల ఎంతో నష్టం జరుగుతుందని మనం తెలుసుకోలేక పోతున్నాం. అందుకే మన రోజువారీ జీవితంలో ఉపయోగించే ఎలాంటి వస్తువులు వల్ల పర్యావరణం దెబ్బతింటుందో ఓసారి తెలుసుకుందాం.. వాటి వినియోగాన్ని నియంత్రించుకుందాం...

మనం వాడే వస్తువులే కాలుష్య కారకాలు...



సన్ స్క్రీన్



మనం ఉపయోగించే సన్ స్క్రీన్ లో సముద్రజీవులకు హాని కలిగించే పది రకాల విష పదార్థాలున్నట్టు పరిశోధకులు గుర్తించారు. వీటి వల్ల సముద్ర గర్భంలో ఉండే పగడపు దీవులు కరిగిపోతాయి. అందుకే పలావు దేశంలో సన్ స్క్రీన్ ఉపయోగించడాన్ని నిషేధించారు. పూర్తిగా రసాయనాలతో తయారైన సన్ స్క్రీన్ లోషన్లకు బదులుగా ఎకో ఫ్రెండ్లీ కెమికల్ సన్ స్క్రీన్స్, ఆర్గానిక్ మినరల్ సన్ స్క్రీన్ ఉపయోగించడం మంచిది. మన శరీరం మీద రాసుకొనే సన్ స్క్రీన్ ఎక్కడో సముద్రంలో ఉండే జీవులకు హాని ఎలా కలిగిస్తుందనే అనుమానం మనకు కచ్చితంగా వస్తుంది. యూవీ కిరణాల ప్రభావం మనపై పడకుండా ఉండటానికి రాసుకొనే సన్ స్క్రీన్ పర్యావరణానికి హాని కలిగిస్తుందంటే కొంతమందికి ఆశ్చర్యం కలగడం సహజమే. అయితే ఇంట్లో సన్ స్క్రీన్ రాసుకొన్నాక చర్మాన్ని శుభ్రం చేసుకొన్నప్పుడు అది చివరిగా చేరేది నదులు, సముద్రాల్లోకే.

ఫేస్ వాష్

మనలో చాలామందికి రోజుకి రెండు నుంచి మూడు సార్లు ఫేస్ వాష్‌తో ముఖం శుభ్రం చేసుకొనే అలవాటు ఉంటుంది. మీక్కూడా ఆ అలవాటు ఉందా? అయితే మీరు కూడా పర్యావరణానికి తీరని చేటు చేస్తున్నారు. దీనికి కారణం వీటిలో ఉండే ప్లాస్టిక్ మైక్రోబీడ్స్. ఈ మైక్రోబీడ్స్ అతిగా ఉపయోగించడం వల్ల మీ చర్మానికి మాత్రమే కాదు పర్యావరణానికి సైతం హాని కలుగుతుంది. సన్నని ఈ ప్లాస్టిక్ బీడ్స్ వల్ల నీరు కలుషితం కావడం మాత్రమే కాదు. వాటి వల్ల జలచరాలకు సైతం హాని కలుగుతోంది. ఈ మైక్రోబీడ్స్‌ను ఆహారంగా భావించి చేపలు, ఇతర జలచరాలు ఆహారంగా తీసుకొంటున్నాయి. దీనివల్ల వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారిపోతుంది. ఫేస్ వాష్‌లో మాత్రమే కాదు.. టూత్ పేస్ట్‌లోనూ ఈ ప్లాస్టిక్ మైక్రోబీడ్స్ ఉంటాయి.

గర్భనిరోధక మాత్రలు



గర్భనిరోధక మాత్రలు ఉపయోగించడం పర్యావరణం దెబ్బ తింటుందని స్వీడన్‌లో జరిగిన ఓ అధ్యయనం చెబుతోంది. వారు చేసిన అధ్యయనం ప్రకారం ఈ మాత్రల్లో ఎథినైల్ ఈస్ట్రడియోల్ అనే హార్మోన్ ఉంటుంది. ఇది ఈస్ట్రోజెన్‌కు సింథటిక్ వెర్షన్ లాంటిది. ఈ గర్భనిరోధక మాత్రలు వ్యర్థ పదార్థాలను నీటిలోకి వదలడం వల్ల.. కొన్ని రకాల చేపల జన్యువుల్లో మార్పులు వచ్చినట్లు గుర్తించారు. దీని వల్ల ఆ జాతులు అంతరించిపోయే అవకాశం ఉంది. దీని వల్ల మొత్తం జీవ వైవిధ్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది.

ఎయిర్ ఫ్రెషనర్లు

మనం ఉపయోగించే వాహనాలు, పరిశ్రమలు, చెట్లు నరికేయడం లాంటి పనుల వల్ల వాయు కాలుష్యం పెరిగిపోతుందనే విషయం మనకు తెలుసు. మరి మనం ఉపయోగించే ఎయిర్ ఫ్రెషనర్లు సైతం వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయని తేలింది. బ్రిటన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ జరిపిన అధ్యయనం ప్రకారం ఆరుబయటే కాదు.. ఇంట్లోనూ కలుషితమైన గాలినే పీలుస్తున్నారని తెలిసింది. ఇంట్లో జరిగే ఈ వాయు కాలుష్యానికి ఎయిర్ ఫ్రెషనర్లే కారణమని నిర్ధారించారు. ఎయిర్ ఫ్రెషనర్స్‌లో ఉపయోగించే లైమోనెన్ అనే రసాయనమే దీనికి కారణమని తేల్చారు. దీన్ని ఆహారపదార్థాల్లో ప్రత్యేకమైన ఫ్లేవర్ రావడానికి ఉపయోగిస్తారు. చెప్పాలంటే ఇది అంత హానికరమైనది కాదు. కానీ దీనిని గాల్లో ఉంచినప్పుడు ఓజోన్‌తో చర్య జరిపి ఫార్మాల్డిహైడ్‌ను వెదజల్లుతుంది. దీని వల్ల ఆస్తమా, క్యాన్సర్ వంటి సమస్యలు రావొచ్చు.

టీ బ్యాగ్స్

టీ బ్యాగ్స్ కూడా పర్యావరణ కాలుష్యం ఏర్పడటానికి కారణమవుతున్నాయి. అదెలాగంటే.. టీ బ్యాగులను తయారు చేయడానికి 75 శాతం వరకు బయో డీగ్రేడబుల్ పేపర్ ఫైబర్‌ను ఉపయోగిస్తారు. అలాగే కొంత మొత్తంలో పాలీ ప్రొపైలీన్ కూడా ఉపయోగిస్తారు. ఇది కూడా ప్లాస్టికే. దీని వల్ల టీ బ్యాగ్ వేడి నీటిలో ముంచినా విడిపోకుండా ఉంటుంది.



అయితే ఇటీవలి కాలంలో టీ బ్యాగుల వినియోగం ఎక్కువ కావడం, వాటి తాలూకా చెత్త పేరుకు పోవడం వల్ల పర్యావరణం పెనుముప్పును ఎదుర్కోవాల్సిన పరిస్థితి తలెత్తింది.

డియోడరెంట్స్

డియోడరెంట్స్‌లో యాంటీ బ్యాక్టీరియల్ ఎజెంటైన ట్రైక్లోజన్ ఉంటుంది. డియోడరెంట్స్‌లో మాత్రమే కాదు.. మనం ఉపయోగించే సబ్బులు, ఇతర క్లీనింగ్ ఉత్పత్తుల్లోనూ ఇది ఉంటుంది. ఇది ఇప్పుడు పర్యావరణానికి ముప్పుగా మారింది. మట్టి, నీరు, చేపల్లో ట్రైక్లోజన్ అవశేషాలు కనిపిస్తున్నాయి. డియోడరెంట్స్‌లో ఉపయోగించే రసాయనాల వల్ల నీటి కాలుష్యం ఏర్పడుతోంది. దీని వల్ల మనుషులు, జంతువులకు ఎలాంటి హాని జరగనప్పటికీ.. జలచరాలకు మాత్రం ప్రాణ సంకటంగా మారుతోంది. కాబట్టి ట్రైక్లోజన్ లేని డియోడరెంట్స్ ఉపయోగించడానికి ప్రయత్నించండి. దీనివల్ల నీటి కాలుష్యాన్ని నివారించవచ్చు.

శానిటరీ న్యాప్కిన్స్



నెలసరి సమయంలో శానిటరీ న్యాప్కిన్స్, టాంపూన్స్ ఉపయోగిస్తున్నాం. ఇవి మళ్ళీ ఉపయోగించ లేము. పైగా ఏడాదికి కొన్ని వేల టన్నుల శానిటరీ న్యాప్కిన్లను వాడి పారేస్తున్నాం. మన దేశంలో అయితే ఏడాదిలో 432 బిలియన్ల శానిటరీ ప్యాడ్స్ ఉత్పత్తి చేస్తున్నారు. ఇవి పూర్తిగా డీకంపోజ్ కావడానికి సుమారుగా 500 నుంచి 800 సంవత్సరాలు పడుతుందని అంచనా. పైగా వీటి వల్ల భూగర్భ జలాలు సైతం కలుషితం అవుతాయి. అంటే శానిటరీ న్యాప్కిన్స్ వల్ల పర్యావరణం ఎంత మేర నాశనం అవుతుందో ఆలోచించండి. డిస్పోజబుల్ శానిటరీ న్యాప్కిన్స్‌కు బదులుగా క్లాత్ ప్యాడ్స్, వాషబుల్ పీరియడ్ అండర్ వేర్స్, మెనుస్ట్రువల్ కప్స్ ఉపయోగించడం మంచిది.

అంజీరతో అద్భుత ప్రయోజనాలు

ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండే అంజీరా పండ్లు మనకు ఎన్నో రకాలుగా మేలు చేస్తున్నాయి. వాటితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకుందాం.



- బరువు తగ్గాలనుకునేవారు అంజీర తింటే... చక్కగా తగ్గుతారు. అలాగని మరీ ఎక్కువ అంజీరలు తింటే బరువు పెరుగుతారు. అందువల్ల రోజుకు నాలుగైదుకి మించకుండా తింటే మంచిదే.
- శరీరంలో పొటాషియం తక్కువగా, సోడియం ఎక్కువగా ఉంటే, బీపీ పెరుగుతుంది. అంజీర్లలో పొటాషియం ఎక్కువ, సోడియం తక్కువ. అందువల్ల వీటిని తింటే బీపీ తగ్గుతుంది.
- షుగర్ వ్యాధిని కంట్రోల్ చెయ్యడానికి అంజీరలు పనికొస్తాయి. ఎందుకంటే వీటిలో ఫైబర్ (పీచు పదార్థం) ఎక్కువ కాబట్టి. అంజీరలోని పొటాషియం మన శరీరంలోని షుగర్ లెవెల్స్‌ని కంట్రోల్ చేస్తుంది.
- పైల్స్ సమస్య వేధిస్తుంటే... రాత్రంతా నీటిలో నానబెట్టిన డ్రై అంజీరలను వాటర్‌తో సహా తింటే సరి. పైల్స్ సమస్య పరిష్కారమవుతుంది.
- లైంగిక సమస్యలు, సంతానలేమితో బాధపడేవారికి అంజీరలు అద్భుతంగా పనిచేస్తాయి. స్పెర్మ్ కౌంట్ పెంచేందుకు ఇది దోహదపడతాయి.
- మన శరీరంలోకి విషవ్యర్థాలు, సూక్ష్మ క్రిములు, బ్యాక్టీరియా లాంటివి రాకుండా చేసే పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్స్ వంటివి అంజీరలో చాలా ఉంటాయి. కాబట్టి వాటిని తినాలి.

పారిశ్రామిక అభివృద్ధికి సహకరిస్తాం

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలో సీఎంతో ఫాక్స్‌కాన్‌కు చెందిన హాన్ హాయ్ ప్రెసిషన్ ఇండస్ట్రీస్ ప్రతినిధి వీ లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్. శాంతి కుమారి ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలను కాపాడే భాధ్యత కొత్తగా ఏర్పడిన తమ ప్రభుత్వంపై ఉందని తెలిపారు. అన్ని వర్గాలకు స్నేహపూర్వకంగా ఉండే పారిశ్రామిక విధానాన్ని అవలంబిస్తున్నామని చెప్పారు. పారిశ్రామిక వేత్తలకు పూర్తి సహాయ, సహకారాలందిస్తామన్నారు. పరిశ్రమల అభివృద్ధి, ఏర్పాటుకు కావాల్సిన అనుమతులను సులభంగా అందించటంతోపాటు, మౌలిక సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా దేశంలోనే అగ్రగామిగా ఉంచేందుకు కావాల్సిన అన్ని చర్యలను తీసుకుంటామని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామనీ, కొంగర కలాన్ ఉత్పాదక కేంద్రం నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని వివరించారు. ఫాక్స్‌కాన్ సంస్థ చేపట్టబోయే భవిష్యత్ ప్రాజెక్టులకు కూడా అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని పేర్కొన్నారు.

ఆపిల్ ఐఫోన్ల తయారీలో ..

ఫాక్స్‌కాన్ సంస్థ అపిల్ ఐఫోన్లను ప్రధానంగా తయారు చేస్తుంది. మార్చి 2023లో రాష్ట్ర ప్రభుత్వంతో ఆ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకుంది. చైనా,వియత్నాం, థాయ్‌లాండ్, మలేషియా, అమెరికా, యూరప్, భారత్ సహా 24 దేశాల్లో ఆ సంస్థ కార్యకలాపాలు సాగిస్తున్నది.రాష్ట్రంలో కొంగరకలాన్ సమీపంలో సంస్థ తన ప్రాజెక్టును స్థాపించింది. ఎలక్ట్రానిక్స్ తయారు చేసే వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా లక్ష ఉద్యోగాలను కల్పిస్తామనే హామీతో రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం(ఎంఓయు) పై సంతకం చేసింది.మొదటి దశలో భాగంగా వచ్చే రెండేండ్లలో 25వేలఉద్యోగాలు కల్పించనున్నారు.

న్యూ ఇయర్ వేడుకల వేళ .. కరోనా విజృంభణ

(మొదటిపేజి తరువాయి)

కర్ణాటకలో 8, కేరళలో 6, తమిళనాడులో 4, తెలంగాణలో రెండు కేసులు నమోదయ్యాయి. కేసు వెలుగులోకి వచ్చినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ఆరోగ్య శాఖ నివేదిక ప్రకారం.. దేశంలో 628 కొత్త కరోనా కేసులు నమోదు కాగా, యాక్టివ్ కేసుల సంఖ్య 4,054గా ఉంది. కర్నాటకలో అత్యధికంగా 125 కరోనా కొత్త కేసులు ఉండగా, 24 గంటల్లో ముగ్గురు మరణించారు. ఆ రాష్ట్రంలో యాక్టివ్ కేసుల సంఖ్య 436గా ఉంది. కేరళలో అత్యధిక యాక్టివ్ కేసులున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. దీంతో కోవిడ్ పరీక్షలను పెంచినట్లు తెలిపింది. ఇప్పుడు రోజుకు 3 నుంచి 4 కేసులే వస్తున్నాయి. 1శాతం కన్నా తక్కువేనని తెలిపింది. తెలంగాణాలో 10 పాజిటివ్ కేసులు నమోదవగా, యాక్టివ్ కేసుల సంఖ్య 153కి పెరిగింది. 8,40,392మంది కొవిడ్ రోగులు రికవర్ అయ్యారు.

ట్రాఫిక్ చలాన్లపై భారీ రాయితీ :ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రాష్ట్రంలో భారీగా ఈ–చలానాలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని క్లియర్ చేసేందుకు ప్రభుత్వం వాహనదారులకు భారీ రాయితీలు ప్రకటిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. టూ, త్రీ వీలర్ వాహనాల చలాన్లపై 80 శాతం రాయితీ ప్రకటించారు. టీఎస్ఆర్టీసీ బస్సులకు 90 శాతం, లైట్ మోటార్, హెవీ వెహికల్స్‌కు 60 శాతం పెండింగ్ చలాన్లలో రాయితీ ఇచ్చారు. వాహనదారులు ట్రాఫిక్ చలాన్లు చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రభుత్వ కార్యదర్శి కేఎస్ శ్రీనివాసరాజు విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక అరాచకాన్ని సృష్టించారు

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు పెండింగు నిధుల విడుదలతో పాటు అదనపు నిధులు అందించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశామన్నారు. అయితే నిబంధనల సడలింపు గురించి, ఇతర మినహాయింపుల గురించి అడగలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ఉన్న సమాచారాన్ని ప్రధానికి వివరించామని, ప్రభుత్వం రిలీజ్ చేసిన శ్వేత పత్రం గురించి కూడా తెలియజేశామన్నారు. ప్రధానితో భేటీ అనంతరం సీఎం రేవంత్ తో కలిసి ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో భట్టి మీడియాతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిసినట్టు చెప్పారు.

విభజన చట్టంలోని హామీలు, కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి ఇతోధిక సాయం వంటి అంశాలపై చర్చించామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ప్రజలు పోరాడి ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నారని గుర్తు చేశారు.

ఏ నీళ్ల కోసం అయితే తెలంగాణ ప్రజలు పోరాడారో ఆ నీళ్ల కోసం పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా ప్రకటించాలని కోరినట్టు తెలిపారు. అయితే గత పదేండ్లలో బీఆర్ఎస్ సర్కార్ చాలా అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లలేకపోయిందన్నారు. బయ్యారంలో స్టీల్ ప్లాంట్, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, యూపీఏ హయాంలో ఇచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్ట్, హైదరాబాద్‌లో ఐఐఎం, రాష్ట్రానికి ఒక సైనిక్ స్కూలు ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశామన్నారు. నీటి పారుదల, విద్య వైద్యం సహా అన్ని రంగాల్లో కేంద్ర సహకారాన్ని అందించాలని రిక్వెస్ట్ చేసినట్టు చెప్పారు. తమ విజ్ఞప్తులపై ప్రధాని సానుకూలంగా స్పందించారని... ఒక రాష్ట్రానికి కేంద్రం నుంచి అందించే అన్ని సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా ఇచ్చారన్నారు.

ఆ నిధులు ఇవ్వండి..

పెండింగ్‌లో ఉంచిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2233.54 కోట్లు (2022–23కు సంబంధించి రూ.129.69 కోట్లు, 2023–24కు సంబంధించి రూ.1608.85 కోట్లు) వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. ప్రతియేటా రూ. 450 కోట్ల చొప్పున వెనుకబడిన జిల్లాలకు రావాల్సిన నిధుల బకాయిలను వెంటనే రిలీజ్ చేసేలా ఆర్థిక శాఖకు ఆదేశాలివ్వాలని ప్రధానిని కోరామన్నారు. 2020–21 నుంచి 2023–24 వరకు పెండింగ్‌లో ఉన్న రూ. 1,800 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు.



ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా..ఆరు గ్యారంటీల అమలు

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేనప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్నారు. పేదల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తుకు సానుకూలంగా స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలని, పరిధికి మించితే మంత్రుల దృష్టికి తేవాలని తెలిపారు. ఈ పదేండ్లలో రాష్ట్రంలో పేదవారికి ఇల్లు, రేషన్, ఆరోగ్యశ్రీ, ఉద్యోగాలు గత ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. అందుకే ఇప్పుడు వాటి అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకున్నదని, ఈ పథకాలు అమలుజేసే బాధ్యత అధికారులపై ఉందని స్పష్టంచేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ ప్రయాణం ఎంతో మంది మహిళలు పనులకు వెళ్లడానికి, సొంత అవసరాలకు ఉపయోగకరంగా ఉందన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో పేదలు, గిరిజనులు ఎక్కువగా ఉన్నారని, బాధ్యతగా, సంయమనంతో, టీమ్‌గా విధులు నిర్వర్తించాలని, అధికారులు 18 గంటలు కష్టపడాలని తెలిపారు. గ్రామ సభల షెడ్యూల్‌ను ప్రణాళికాబద్ధంగా అమలుచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి 100 మందికి ఒక కౌంటర్, నీడకు షామియానా, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది.. ప్రజా పాలన సభ నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అధికారులు సమిష్టిగా కృషి చేస్తేనే మంచి ఫలితం ఉంటుందని, అధికారులు బాధ్యతగా తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ఎస్పీ డా.వినీత్, ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, సత్తుపల్లి, భద్రాచలం ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల స్థాయి సన్నాహక సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి, మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు. దశాబ్ద కాలం పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది తమ సమస్యలు పరిష్కారం అవుతాయని, కష్టాలు తీరుతాయని ఆశించారన్నారు. కానీ గత ప్రభుత్వం వాటిని నిర్వర్తించడంలో విఫలమయిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమస్యలను తీర్చాలనే ఉద్దేశంతో ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజా పాలన అనే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెప్పారు.

వరంగల్ జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లతో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ సమావేశం నిర్వహించి మాట్లాడారు. అర్హులందరికీ పథకాలు వర్తింప చేసేందుకే ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులో ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టంగా ప్రజాపాలన సభలు నిర్వహించి ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత తదితర పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు.

హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో జీహెచ్ఎంసీ పరిధిలోని 150 వార్డులకు నియమించిన టీమ్ లీడర్లు, సర్కిళ్ల స్పెషల్ ఆఫీసర్లు, జోనల్, డిప్యూటీ కమిషనర్లతో ప్రజా పాలనపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సమీక్షించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపడుతుందని.. అయితే వాటికి ఇంకా విధి విధానాలు ఖరారు కాలేదని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డుల విషయంలో నిర్లక్ష్యం చేసిందని, కొత్తవి జారీ చేయడం.. పాత కార్డులు తీసేయడం వంటి ప్రక్రియ చేపట్టలేదని విమర్శించారు. ఆశావహుల డాటా సేకరణ కోసమే దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఇబ్బంది కలగకుండా మరిన్ని కొత్త బస్సుల కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఇప్పటివరకు 22 వేల అప్లికేషన్స్ వచ్చాయన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని అభివద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

సీఎం సారూ..మా గోస వినండి

నవతెలంగాణ–సిటీబ్యూరో

రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవుతున్న మహిళా ఉపాధ్యాయులకు అండగా ఉండాలని ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని రాష్ట్ర స్పౌజ్‌ఫోరం బాధ్యులు కందగట్ల సురేష్, అనిత, గౌసియా, సంధ్య కోరారు. మంగళవారం హనుమకొండ నుంచి పలువురు స్పౌజ్ బాధితులు హైదరాబాద్ నగరానికి తరలివచ్చారు. మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో ప్రజావాణిలో అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న చర్యలతో స్పౌజ్ ఉపాధ్యాయులు రెండేండ్ల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్పౌజ్ బదిలీల పరంగా జారీ చేసిన ఉత్తర్వులను 33 జిల్లాల్లో అమలు చేయాల్సి ఉండగా.. 13 జిల్లాలను వదిలివేసి ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపి.. పలుమార్లు విన్నపాలు చేసినా గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చాలామంది మహిళా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అనారోగ్యానికి గురయ్యారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్పౌజ్ బాధితులకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అసెంబ్లీలో స్పౌజ్‌తోపాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులతో వెంటనే ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి స్పౌజ్ బాధితులకు బదిలీల ఉత్తర్వులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్పౌజ్‌ఫోరం అధ్యక్షులు వివేక్, కోఆర్డినేటర్లు నరేష్, కృష్ణ, నాయకులు అర్చన, సువర్ణలక్ష్మి, లలితాంబ, రవీందర్‌రెడ్డి, బాధితులు వేణు, నర్సయ్య, శ్రీనివాస్, సదానందం, రవీందర్‌రావు, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ దారెటు..?

(మొదటిపేజీ తరువాయి)

దరమిలా, ఆ పార్టీని కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమిలో ఎలా ఉంచుతారంటూ ప్రశ్నించటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒకదానికొకటి పొంతన లేకుండా ఆమె మాట్లాడటంపై విమర్శకులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. లౌకిక శక్తులకు ఇది మింగుడు పడని విషయంగా మారింది. గతంలో కూడా అయోధ్య రామమందిర నిర్మాణాన్ని స్వాగతిస్తున్నామంటూ ఆమె వ్యాఖ్యానించటం తెలిసిందే. తద్వారా బీజేపీ కార్యాచరణలో కవిత భాగస్వాములవుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు పార్లమెంటులో పొగబాంబు ఘటన, ఆ సందర్భంగా 146 మంది ఎంపీలను సభ నుంచి బహిష్కరించటం తదితర పరిణామాలపై బీఆర్ఎస్ ఇప్పటి వరకూ స్పందించలేదు. ఆ పార్టీ ఎంపీలు మౌనం దాల్చారే తప్ప ఘటనను కనీసం ఖండించలేదు. ఇది ఎంపీల నిర్లక్ష్యానికి నిదర్శనమా..? లేక బీఆర్ఎస్ అధిష్టానం సూచనల మేరకే వారు ఈ విధంగా మౌనం దాల్చారా? అనేది తేలాల్సి ఉంది. పొగబాంబు ఘటనపై ఒక స్పష్టమైన విధానా(స్టాండ్)న్ని ప్రకటించాల్సి వస్తుందనే కారణంతోనే ఆ పార్టీ అధిష్టానం మిన్నకుండిపోయిందని సమాచారం. దీంతో బీఆర్ఎస్ నిజంగానే బీజేపీకి 'బీ' టీమ్ అనే వాదనలు బలపడుతున్నాయి. ఏమైనా ఈ వరుస సంఘటనలన్నీ 'గులాబీ–కమలం' దోస్తీకి సంకేతాలంటూ రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

రైతుబంధు కోసం ఎదురు చూపులు

(మొదటిపేజీ తరువాయి)

తెలిసిందే. కొత్త ప్రభుత్వం మాత్రం పది రోజుల ముందుగానే సంబంధిత నిధులను ఇవ్వడం మొదలు పెట్టింది. ఇప్పటివరకైతే పాత నిబంధనలమేరకు రైతు బంధు ఇవ్వాలంటూ ఆర్థికశాఖ అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. ఈనెల 28 నుంచి రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అన్ని గ్యారంటీలకు కామన్ దరఖాస్తు ఫారం రూపొందించినట్టు తెలిసింది. ఆయా గ్రామాల్లో సభలు నిర్వహించి, అందులో ప్రజల నుంచి కామన్ దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించింది. ఆరు గ్యారంటీలతోపాటు రైతు బంధుకు కూడా అదే దరఖాస్తు ఫారంలో టిక్ మార్క్ చేయాల్సి ఉంటుంది. అందులో అర్హతలను బట్టి ఏ గ్యారంటీకైనా టిక్ మార్క్ చేయొచ్చని అధికారులు చెబుతున్నారు. కొత్త దరఖాస్తు ఫారంలో రైతు బంధు పథకానికి బదులు 'రైతు భరోసా' అని నామకరణం చేసిన విషయం తెలిసిందే.

న్యాయ వ్యవస్థకు గ్రహణం

జైలులో డిటెన్యూలుగా ఉన్న వారు తమ కేసు ఎప్పుడు ట్రయల్ కోర్టులో విచారణకు వస్తుందా అని దశాబ్ద కాలానికి పైగా చకోర పక్షుల మాదిరిగా ఎదురు చూస్తున్నారు. సివిల్ కోర్టులో 30-40 సంవత్సరాల నుండి అపరిష్కృతంగా ఉన్న ఆస్తి వివాదానికి ఎప్పుడు మోక్షం వస్తుందా అని వృద్ధులు ఆశగా ఎదురు చూస్తున్నారు. న్యాయస్థానాలలో చోటుచేసుకుంటున్న ఈ అసాధారణ జాప్యానికి అనేక కారణాలు కన్పిస్తున్నాయి.



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టుకు చెందిన సెంటర్ ఫర్ రిసెర్చ్ అండ్ ప్లానింగ్ సంస్థ ఈ అంశంపై 'న్యాయ వ్యవస్థ పరిస్థితి' పేరిట ఓ నివేదికను రూపొందించింది. అందులో కొన్ని కీలక అంశాలు కన్పిస్తున్నాయి. భారతీయ న్యాయ వ్యవస్థపై సుదీర్ఘ కాలంగా పనిభారం పెరుగుతోంది.

న్యాయ వ్యవస్థలో ఖాళీలు, లోపించిన వైవిధ్యం, న్యాయమూర్తులు-కక్షిదారులకు మౌలిక సదుపాయాలు లేకపోవడం వంటి అంశాలను ఈ నివేదిక పరిశీలించింది. అక్టోబర్ నాటికి దేశంలోని ఉన్నత, సబార్డినేట్ కోర్టులలో ఐదు కోట్ల కేసులు పెండింగులో ఉన్నాయని నివేదిక తెలిపింది. కేసులను పరిశీలించి, తీర్పు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు, హైకోర్టులు, జిల్లా కోర్టులలో కేవలం 20,580 మంది జడ్జిలు మాత్రమే ఉన్నారు. అక్టోబర్ 1వ తేదీ నాటికి దేశంలోని హైకోర్టులలో 1,114 జడ్జి పోస్టులు మంజూరు కాగా 347 ఖాళీగా ఉన్నాయి. అదే విధంగా జిల్లా న్యాయ వ్యవస్థలో ఏప్రిల్ నాటికి 25,081 జడ్జి పోస్టులు మంజూరై ఉండగా కేవలం 19,781 మంది మాత్రమే పని చేస్తున్నారు. అంటే 5,300 జిల్లా జడ్జి పోస్టులు ఖాళీగా ఉన్నాయన్న మాట.

జనాభా, కేసుల ప్రాతిపదికగా...

పది లక్షల జనాభాకు కావాల్సిన జడ్జిల సంఖ్యపై దామాషాను నిర్ణయించాలని లా కమిషన్ 1987లోనే సూచించింది. జనాభా ఆధారంగా ఉండాల్సిన అధికారులు, పోలీసుల సంఖ్యను ఎలా నిర్ణయిస్తామో జడ్జిలను కూడా అలాగే నిర్ణయించుకోవాలని తాజా నివేదిక సైతం అభిప్రాయపడింది. ప్రస్తుతం పది లక్షల మంది జనాభాకు 10 మంది జడ్జిలు ఉండగా ఈ సంఖ్యను యాభైకి పెంచాలన్న సూచనను సుప్రీంకోర్టు 2002లో ఆమోదించింది. జడ్జిల సంఖ్యను నిర్ణయించడానికి జనాభాను మాత్రమే కాకుండా కేసుల సంఖ్యను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చునని లా కమిషన్ సూచించింది. ఒక్కో జడ్జి సగటున ఎన్ని కేసులను పరిష్కరించగలడో చూసి దాని ఆధారంగా ప్రస్తుతం పెండింగులో ఉన్న కొత్తగా వస్తున్న కేసులను పరిష్కరించడానికి ఎంతమంది జడ్జిలు అవసరమో నిర్ణయించాలని కమిషన్ తెలిపింది. ఈ విధంగా ఎప్పటికప్పుడు పెండింగ్ కేసుల పరిష్కారానికి పలు కమిటీలు అనేక సూచనలు చేశాయి.

ఖాళీల సంఖ్యపై హైకోర్టులు నోటిఫికేషన్ జారీ చేయడానికి, ఎంపికైన వారు విధులలో చేరడానికి మధ్య 273 రోజుల వ్యవధి అవసరమని ఓ తీర్పు సందర్భంగా న్యాయస్థానం నిర్దేశించింది. అయితే కేవలం తొమ్మిది రాష్ట్రాలు మాత్రమే దీనికి కట్టుబడి ఉన్నాయని సుప్రీంకోర్టు తాజా అధ్యయనం తెలిపింది.

కానరాని వైవిధ్యం

న్యాయమూర్తుల నియామకంలో రిజర్వేషన్ విధానమేదీ అమలులో లేనప్పటికీ సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల నియామకాలను పరిశీలించే టప్పుడు వైవిధ్యాన్ని చూపాలని కొలీజియం స్పష్టంగా చెప్పింది. అయితే ప్రస్తుతం ఆ వైవిధ్యం కానరావడం లేదు. ఉదాహరణకు అక్టోబర్ 1వ తేదీ నాటికి సుప్రీంకోర్టులో 32 మంది న్యాయమూర్తులు ఉండగా వారిలో మహిళలు కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారు. హైకోర్టులలో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. దేశంలోని హైకోర్టు లలో 767 మంది శాశ్వత, అదనపు జడ్జిలు ఉండగా వారిలో కేవలం 103 మంది మహిళా జడ్జిలు మాత్రమే ఉన్నారు. జిల్లా న్యాయ వ్యవస్థలో మాత్రం మహిళా న్యాయమూర్తుల సంఖ్య 36.33%గా ఉండడం కొంత సంతోషించదగిన పరిణామం. జిల్లా న్యాయ వ్యవస్థలో జ్యుడీషియల్ అధికారులను నియమించాల్సింది రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత హైకోర్టు.

లింగ వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాలు జ్యుడీషియల్ పరీక్షలలో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్నాయి. తాజా నివేదిక 16 రాష్ట్రాలలో పరిస్థితిని పరిశీలించగా వాటిలో 14 రాష్ట్రాలు జూనియర్ స్థాయి సివిల్ జడ్జిల నియామకపు పరీక్షలో 50%కి పైగా మహిళా జ్యుడీషియల్ అధికారులను నియమించాయి. ఆంధ్రప్రదేశ్‌లో 65% మహిళా జ్యుడీషియల్ అధికా రులు ఎంపికయ్యారు.

ఇక్కడ గమనిం చాల్సిన మరో ముఖ్యమైన విషయ మేమంటే ప్రస్తుతం పని చేస్తున్న మహిళా జ్యుడీషియల్ అధికారుల కనీస అవసరాలను కూడా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు.

మరుగుదొడ్లకూ లోటే

దేశంలోని న్యాయస్థానాలలో మహిళలకు ప్రత్యేకంగా మరుగుదొడ్ల సదుపాయం కూడా సరిగా లేదని నివేదిక ఎత్తిచూపింది. మహిళల కోసం నాప్‌కిన్ వెండింగ్ మిషన్ల వంటి కనీస వసతులు కలిగిన టాయిలెట్లు కేవలం 6.7% మాత్రమే ఉన్నాయి. హైకోర్టులలో జడ్జిల సంఖ్యకు సరిపోను వాష్‌రూములు ఉన్నాయి. దిగువ కోర్టులలో మాత్రం పరిస్థితి ఘోరంగానే ఉంది. ఆ కోర్టులలో నామమాత్రంగా వాష్‌రూములు ఉన్నప్పటికీ వాటిలో పని చేసేవి తక్కువే. పగిలిన తలుపులు, ముక్కలైన నాపరాళ్ల మనకు దర్శనమిస్తుంటాయి. నీటి సరఫరా కూడా సరిగా ఉండదు. జిల్లా కోర్టులలో న్యాయమూర్తులు, సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారుల అవసరాలకు సరిపడా మరుగుదొడ్లు లేవని 12 హైకోర్టులు సమాచారం ఇచ్చాయి. సాక్షాత్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పలు సందర్భాలలో ఈ విషయాన్ని ప్రస్తావించారు.

భర్తీకి నోచుకోని పోస్టులు

సుప్రీంకోర్టు నివేదిక బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలోని జిల్లా కోర్టులలో కుల వైవిధ్యాన్ని పరిశీలించింది. ఈ రాష్ట్రాలలో 1,389 సివిల్ జడ్జి (జూనియర్ స్థాయి) పోస్టుల భర్తీకి ప్రకటనలు ఇచ్చారు. వాటిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఇతరుల కోసం 766 పోస్టులు రిజర్వ్ చేశారు.

అయితే రిజర్వ్ చేసిన పోస్టులలో 37.5% పోస్టులు భర్తీ కాలేదు. వీటితో కలిపి మొత్తంగా 66.3% పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. ఇక హైకోర్టులలో 2018-2023 మధ్యకాలంలో 650 మంది జడ్జిలు నియమితులు కాగా వారిలో 492 మంది జనరల్ కేటగిరీకి చెందిన వారే. ఈ నేపథ్యంలో సమాజంలోని అట్టడుగు వర్గాలకు చెందిన వారిని జడ్జిలుగా నియమించి ప్రధాన స్రవంతి విధాన నిర్ణయ ప్రక్రియలో వారిని భాగస్వాములను చేయాలని, వారికి సాధికారత కల్పించాలని నివేదిక సూచించింది.

రాహుల్‌పైనే ఆశలు

• బ్యాటింగ్‌లో రాణించిన కోహ్లి • శ్రేయస్, దక్షిణాఫ్రికాతో తొలిటెస్ట్ • భారత్ 208/8



సెంచూరియన్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలిటెస్ట్‌లో టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ కెఎల్ రాహుల్ అర్ధసెంచరీకి తోడు విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్ కూడా రాణించడంతో భారతజట్టు 8వికెట్ల నష్టానికి 208పరుగులు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆదిలోనే కష్టాల్లోపడింది. 11.1 ఓవర్లలో 24పరుగులకే 3వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(17), రోహిత్ శర్మ(5) తక్కువ స్కోర్‌కే పెవీలియన్‌కు చేరగా.. శుభ్‌మన్ గిల్(2)ను బర్గర్ ఔట్ చేశాడు. బౌలింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై రబాడ సఫారీలకు తొలి బ్రేక్ ఇచ్చాడు. రోహిత్‌ను వెనక్కి పంపాడు. ఆ కాసేటపికే యశస్వీని బర్గర్ ఔట్ చేశాడు. స్వల్ప వ్యవధిలో రెండు కీలక వికెట్లు పడిన భారత్‌ను విరాట్ కోహ్లి(4), గిల్ ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ, బర్గర్ సూపర్ డెలివరీతో గిల్‌ను ఔట్ చేశాడు. అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో రివ్యూ తీసుకొని మరీ వికెట్ సాధించింది. వికెట్ కీపర్ కెఎల్ రాహుల్(70బ్యాటింగ్) అర్ధసెంచరీతో ఆదుకున్నారు.. అశ్విన్(8) నిరాశపరిచినా.. శార్దూల్(24)తో కలిసి కెఎల్ రాహుల్ 7వ వికెట్‌కు 43పరుగులు జతచేశాడు. బుమ్రా(1)ను జెన్సన్ ఔట్ చేయడంతో టీమిండియా తొలిరోజే ఆలౌట్ అయ్యేలా కనిపించింది. సిరాజ్(0బ్యాటింగ్) కెఎల్ రాహుల్ కలిసి చివర్లో సఫారీ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. దీంతో టీమిండియా తొలిరోజు వెలుతురులేమి కారణంగా ఆటనిలిచే సమయానికి 59ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 208పరుగులు చేసింది. రబడాకు ఐదు, బర్గర్‌కు రెండు, జెన్సన్‌కు ఒక వికెట్ దక్కాయి.

ఆదుకున్న కోహ్లి, శ్రేయస్

24పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ టీమిండియాను విరాట్ కోహ్లి(38), శ్రేయస్ అయ్యర్(31) ఆదుకున్నారు. వీరిద్దరూ 4 వికెట్‌కు 68పరుగులు జతచేశారు. తొలుత ఆచి తూచి ఆడినా.. వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదారు. శ్రేయస్ ధాటిగా ఆడగా.. విరాట్ నెమ్మదిగా ఆడాడు. వీరు క్రీజ్‌లో నిలదొక్కుకోవడంతో లంచ్ విరామానికి టీమిండియా 26ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 91పరుగులు చేసింది. లంచ్ తర్వాత రబడా వేసిన ఓ గుడ్‌లెంగ్త్ బంతికి శ్రేయస్ 31పరుగుల వద్ద బౌల్డ్ అయ్యాడు. దీంతో వీరి భాగస్వామ్యానికి తెరపడింది.

స్కోర్‌బోర్డు..

భారత్ తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)వెర్రియనే (బి)బర్గర్ 17, రోహిత్ శర్మ (సి)బర్గర్ (బి)రబడా 5, శుభ్‌మన్ (సి)వెర్రియనె (బి)బర్గర్ 2, కోహ్లి (సి)వెర్రియనె (బి)రబడా 38, శ్రేయస్ (బి)రబడా 31, కెఎల్ రాహుల్ (బ్యాటింగ్) 70, అశ్విన్ (సి)ముల్డర్ (బి)రబడా 8, శార్దూల్ (సి)ఎల్గర్ (బి)రబడా 24, బుమ్రా (సి)జెన్సన్ 1, సిరాజ్ (బ్యాటింగ్) 0, అదనం 12. (59ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 208పరుగులు.

వికెట్ల పతనం: 1/13, 2/23, 3/24, 4/92, 5/107, 6/121, 7/164, 8/191

బౌలింగ్: రబడా 17-3-44-5, జెన్సన్ 15-1-52-1, బర్గర్ 15-4-40-2, కోర్జే 12-1-53-0



34మందితో హాకీ మహిళల జాతీయ శిక్షణ శిబిరం



లజాతీయ మహిళల హాకీ శిక్షణా శిబిరం 34మంది ఎంపికయ్యారు. వచ్చే ఏడాది జరగనున్న ఐదు దేశాల హాకీ టోర్నమెంట్‌కు జట్టును హాకీ ఇండియా(హెచ్ఐ) ఎంపిక చేయనుంది. సీనియర్ మహిళల హాకీ శిక్షణా క్యాంప్‌కు ఎంపికైన ఆటగాళ్లను హెచ్ఐ మంగళవారం ప్రకటించింది. వచ్చే ఏడాది రాంచీ వేదికగా జనవరి 13-19న ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నీ జరగనుంది. గ్రూప్-బిలో భారత్‌తోపాటు న్యూజిలాండ్, ఇటలీ, అమెరికా జట్లు ఉన్నాయి. ఇక గ్రూప్-ఎలో జర్మనీ, జపాన్, చిలీ, చెక్ రిపబ్లిక్ జట్లు ఉన్నాయి. జకార్తా వేదికగా జరిగిన మహిళల హాకీ ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. భారత్‌తోపాటు స్పెయిన్, బెల్జియం, జర్మనీ, ఐర్లాండ్ జట్లు టోర్నమెంట్‌లో ఆడనున్నాయి.

శిక్షణా శిబిరానికి ఎంపికైన ఆటగాళ్లు..

గోల్‌కీపర్లు: సవిత, రజని, బిచ్చూదేవి, బన్సారి సోలంకి

డిఫెండర్లు: దీప్ గ్రేస్ ఎక్కా, గుర్జీత్ కౌర్, నిక్కి ప్రధాన్, ఉదిత, ఇషికా చౌదరి, అక్షత దేహలే, జ్యోతి ఛత్రి, మహిమా చౌదరి

మిడ్‌ఫీల్డర్లు: నిషా, సలీమా, సుశీల, జ్యోతి, నవ్‌జ్యోత్ కౌర్, మౌనిక, మరీనా కుజుర్, నేహా, బల్జీత్ కౌర్, రీనా ఖోఖర్, వైష్ణవి విఠల్, అజ్మినా కుజుర్.

ఫార్వర్డ్స్ : లాల్‌రిమిసిమి, నవనీత్ కౌర్, వందన కటారియా, షర్మిలా దేవి, దీపిక, సంగీత కుమారి, ముంతాజ్ ఖాన్, సునీత టొప్పొ, బ్యూటీ డంగ్‌డంగ్.

నవచిత్రం



టీజీ విశ్వ ప్రసాద్, శ్రీలీల, రవితేజ

ఈగల్ బ్లాక్‌బస్టర్ ఖాయం

రవితేజ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హిట్ 'ధమాకా'. శ్రీలీల హీరోయిన్‌గా త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ చిత్రం ఏడాది పూర్తి చేసుకుంది. మరోవైపు ఇదే బ్యానర్‌లో రవితేజ తాజాగా నటించిన చిత్రం 'ఈగల్'. సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'ఈగల్ అండ్ ధమాకా' సెలబ్రేషన్స్‌ని గ్రాండ్‌గా నిర్వహించారు మేకర్స్. ఈ వేడుకలో 'ధమాకా' టీమ్‌కు మెమెంటోలు అందజేశారు.

రవితేజ మాట్లాడుతూ,'నిర్మాత విశ్వప్రసాద్‌కి అభినం దనలు. 'ధమాకా' నిన్నో మొన్నో విడుదలైనట్లుంది. సంగీత దర్శకుడు భీమ్స్ ఇచ్చిన పాటలకు.. తనకి మంచి గుర్తింపు వస్తుందని సినిమా విడుదలకాక ముందే బలంగా నమ్మాను. అదే నిజమైంది. శ్రీలీల పెద్ద హీరోయిన్ అవుతుందని చెప్పాను. ఊహించినట్లే శ్రీలీల హీరోయిన్‌గా అద్భుతంగా రాణిస్తోంది. ఇక 'ఈగల్' సినిమా విషయానికి వస్తే... కార్తిక్‌ని కెమెరా మ్యాన్‌గా చూశాం. ఇప్పుడు దర్శకుడిగా చూడబోతున్నాం. ఒక్కటి మాత్రం చెప్పగలను.. ఇందులో ప్రేక్షకులకు ఒక కొత్త రవితేజను చూపించబోతున్నాడు. అలాగే ఈ సినిమాలో కొత్త కావ్యా థాపర్ కనిపిస్తుంది. ఆ పాత్ర నాకు చాలా నచ్చింది. దేవ్ జాంద్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చాడు' అని అన్నారు. 'ఏడాది రెండు వైవిధ్యమైన చిత్రాలు చేశాను. ఒకటి ధమాకా.. రెండు ఈగల్. ఇద్దరు భిన్నమైన నటులతో పని చేసినట్లుగా అనిపిస్తోంది. ఈగల్ అన్ని కమర్షియల్ అంశాలు ఉన్న చాలా మంచి చిత్రం' అని దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని చెప్పారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ,'గత ఏడాదిని బ్లాక్‌బస్టర్‌తో ఎండ్ చేశాం. నెక్స్ ఇయర్ బ్లాక్ బస్టర్‌తో మొదలుపెడతాం. ఈగల్ మంచి ఎంటర్ టైనర్. రవితేజ బిగ్ మాస్ అవతార్‌తో చాలా అద్భుతమైన యాక్షన్ ఉంటుంది. ఖచ్చితంగా పెద్ద విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు.

సరికొత్త కామెడీ డ్రామా..



సుహాస్

సుహాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు'. ఈ సినిమాలో మ్యారేజ్ బ్యాండ్ లీడర్ మల్లి క్యారెక్టర్‌లో సుహాస్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. దీనికి దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తు న్నారు. కామెడీ డ్రామా కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ మంగళ వారం అనౌన్స్ చేశారు. ఈ సినిమాను ఫిబ్రవరి2న గ్రాండ్‌గా థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. వైవిధ్యమైన కథాకథనాలతో తెరకెక్కిన ఈ మూవీ ఆడియెన్స్‌కు యూనిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని చిత్రబృందం ఆశిస్తోంది.

కమర్షియల్ ఎలిమెంట్స్‌తో మెస్మరైజ్ చేస్తుంది



కళ్యాణ్ రామ్

'మేం చేసే సినిమాలు గొప్పగా ఉండాలని అనుకుంటాం. అందుకనే అవుట్‌పుట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటాం. నేను, తారక్ 'దేవర' విషయంలో చాలా క్లియర్‌గా ఉన్నాం. మాకొక క్లారిటీ వస్తేనే తప్ప క్లియర్‌గా లేకపోతే ఏ న్యూస్ గురించి స్పందించకూడదని డిసైడ్ అయ్యాం' అని హీరో కళ్యాణ్‌రామ్ అన్నారు. ఆయన నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'డెవిల్'. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ట్యాగ్ లైన్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక, నిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. ఈనెల 29న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలవుతుంది. ఈ సందర్భంగా హీరో కళ్యాణ్ రామ్ ఈ సినిమా గురించి పలు విషయాలను మీడియాతో షేర్ చేసుకున్నారు.

- 2021లో శ్రీకాంత్ విస్సా నాకు ఈ కథను నెరేట్ చేశారు. హీరో క్యారెక్టర్, బ్యాక్ డ్రాప్ అలాగే ఉండనిచ్చి కమర్షియల్ పంథాలో స్క్రిప్ట్‌లో మార్పులు చేస్తే సినిమా చేద్దామని అన్నాను. ప్రేక్షకులకు కొత్త సినిమాలను అందించాలని నేను ఎప్పుడూ ప్రయత్ని స్తుంటాను. అయితే ఒక్కోసారి కమర్షియల్ ఎలిమెంట్స్ మిస్ అవుతుంటాను. కానీ ఈ సినిమా విషయంలో కమర్షియల్ అంశాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాను. ఇన్వెస్టిగేటివ్ మూవీలో కమర్షియల్ ఎలిమెంట్స్ మిక్స్ అయ్యి ఉండటం నాకు కొత్తగా అనిపించింది. ఇది పక్కా ఫిక్షనల్ మూవీ.
- ఈ సినిమాలో హై మూమెంట్స్, దేశభక్తి గురించి చెప్పాలంటే సినిమా చూడాల్సిందే. పాటలు ఓ వైపు ఉంటే.. బ్యాగ్రౌండ్ స్కోర్ దాన్ని బ్యాలెన్స్ చేసేలా ఉండాలి. 'బింబిసార'లో కీరవాణిలా హర్షవర్ధన్ రామేశ్వర్ న్యాయం చేస్తాడా అనిపించింది. అయితే సినిమా చూసిన తర్వాత హ్యాపీగా అనిపించింది.
- ఇందులో ఎలాంటి గ్రే షేడ్స్ ఉండవు. సంయుక్తా మీనన్, మాళవికా నాయర్ పాత్రలు చాలా చక్కగా ఉంటాయి. ఈ సినిమాకు సీక్వెల్ గురించి ఓసారి డిస్కషన్ చేశాం. 40-50 శాతం స్క్రిప్ట్ వర్క్ అయితే చేశాం. ఓ దశలో షూటింగ్ కూడా చేయాలనుకున్నాం. కానీ వద్దనుకున్నాం. ఈనెల 29న ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ చూసి సీక్వెల్ అనౌన్స్ చేస్తాం. ఇప్పుడు ఓ సినిమా సెట్స్ పై ఉంది. దాని తర్వాతే 'బింబిసార2' స్టార్ట్ చేస్తాను.

భిన్న ప్రేమకథ



దియా సితెపల్లి, కిషోర్ కేఎస్‌డి

కిషోర్ కేఎస్ డి, దియా సితెపల్లి హీరో, హీరోయిన్లుగా నటించిన సినిమా 'ప్రేమకథ'. ఈ చిత్రాన్ని టాంగా ప్రొడక్షన్స్ ఎల్ఎల్ పీ, సినీ వ్యాలీ మూవీస్ సంయుక్తంగా నిర్మించాయి. విజయ్ మట్టపల్లి, సుశీల్ వాజపిల్లి, శింగనమల కల్యాణ్ నిర్మాతలు. ఉపేందర్ గౌడ్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. శివశక్తి రెడ్ డీ దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా జనవరి 5న గ్రాండ్‌గా థియేటర్స్‌లో రిలీజ్‌కు రెడీ అవుతోంది.

ఫస్ట్ లుక్ పోస్టర్ నుంచి ట్రైలర్ వరకు ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేసిందీ సినిమా. ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన 'ఎవడు మనోడు...' లిరికల్ సాంగ్‌తో పాటు ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వైవిధ్యమైన లవ్‌స్టోరీతో నేటితరం యువ ప్రేక్షకులకు నచ్చేలా రూపొందిన ఈ సినిమాకు థియేటర్స్‌లోనూ మంచి ఆదరణ దక్కుతుందని మేకర్స్ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. రాజ్ తిరందాసు, వినయ్ మహదేవ్, నేత్ర సాధు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డీవోపీ - వాసు పెండెం, మ్యూజిక్ - రధన్, ఎడిటర్ - ఆలయం అనిల్, ఆర్ట్ డైరెక్టర్ - వీర మురళి.

యూనిక్ కంటెంట్‌తో బబుల్‌గమ్



మానస చౌదరి

రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'బబుల్ గమ్'. మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమా ఈనెల 29న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ మానస చౌదరి మీడియాతో ముచ్చటించారు.

- నేను పుత్తూరులో పుట్టాను. చెన్నైలో పెరిగాను. నాన్న బిజినెస్ చేస్తారు. నాకు ఎలాంటి సినిమా నేపథ్యం లేదు. చదువు పూర్తయిన తర్వాత మోడలింగ్ స్టార్ట్ చేశాను. ఒక స్నేహితుడి ద్వారా దర్శకుడు రవికాంత్‌కి నా ప్రొఫైల్ పంపాను. ఆయనకి నచ్చడంతో ఈ సినిమా జర్నీ మొదలైంది.
- రవికాంత్ ఈ కథ చెప్పినపుడు చాలా నచ్చింది. 22 ఏళ్ల ఏజ్ గ్రూప్ వాళ్ళు ఎలా ఉంటారో అలానే అనిపించింది. చాలా రియలిస్టిక్‌గా ఉండే కథ. ఇందులోని సన్నివేశాలను బోల్డ్ అనడం కంటే చాలా బ్యూటీఫుల్‌గా ప్రజెంట్ చేశారని చెప్పాలి. ఈ కథ లవ్, రెస్పెక్ట్ గురించి ఉంటుంది.
- ఇందులో జాన్వి పాత్రలో కనిపిస్తా. నేనొక ఫ్యాషన్ డిజైనర్‌ని. నా పాత్ర ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది. ఇందులో కొన్ని ఇంటెన్స్ ఎమోషన్ ఉన్న సన్నివేశాలు ఉన్నాయి. ఆ ఇంటెన్స్‌ని కొనసాగించడం కొంత సవాల్‌గా అనిపించింది. జాన్వి పాత్రలో అన్ని ఎమోషన్స్ ఉన్నాయి. నటించడానికి ఆస్కారం ఉన్న పాత్ర దక్కడం చాలా ఆనందంగా ఉంది. ఈ కథ అందరికీ కనెక్ట్ అవుతుంది.
- రోషన్‌కి నటనపై మంచి పట్టు ఉంది. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా సినిమాకి కావాల్సిన ప్రతీదీ సమకూర్చారు. సుమ సినిమా చూశారు. చాలా బాగా చేశానని చెప్పారు. ట్రైలర్, టీజర్ చూసిన ఆడియన్స్ కూడా చాలా అందంగా, సహజంగా కనిపిస్తున్నానని ప్రశంసించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

పంజాబ్ ముఖ్యమంత్రిపై శిరోమణి అకాలీదళ్ చీఫ్ సంచలన వ్యాఖ్యలు

చండీఘర్ : పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్‌పై శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్బీర్ సింగ్ బాదల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. " భగవంత్‌మాన్‌కు సిక్కుల చరిత్ర తెలియదు. దీంతో ఆయనను సిక్కుగా పరిగణించడంలేదు" అని అన్నారు. సోమవారం సాయంత్రం ఢిల్లీలో సిక్కు గ్రూపులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. " భగవంత్ మాన్ సిక్కుగా కనిపించేందుకు తలపాగా ధరిస్తాడు. అతనికి సిక్కుల చరిత్ర గురించి తెలియదు. ఆయన ప్రకటనలు చూసినపుడు మాకు బాధగా ఉంది " అన్నారు. "దేశంలో ముస్లిం జనాభా 18 శాతం ఉన్నా ఐక్యంగా లేనందున వారికి నాయకత్వం లేదు. మేము 2 శాతం ఉన్నా అకల్ తఖ్త్ సాహిబ్ కింద ఐక్యంగా ఉన్నాము " అన్నారు. పంజాబ్ ప్రభుత్వాన్ని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ నడిపిస్తున్నారని, వారు (ఆప్) పంజాబ్‌ను దోచుకుంటున్నారని ఆరోపించారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కాదని, కేజ్రీవాల్ అని అన్నారు. అన్ని రాష్ట్రాల్లో శిరోమణి అకాలీ దళ్ పార్టీ యూనిట్లను ఏర్పాటు చేస్తుందని అన్నారు.

పంజాబ్, హర్యానాపై మంచుదుప్పటి

చండీగఢ్ : పంజాబ్, హర్యానాల్లో చలి పులి విజృంభిస్తోంది. మంగళవారం ఈ రెండు రాష్ట్రాల్లోనూ అత్యల్ప కనీస ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హర్యానాలోని హిసార్‌లో కనిష్ట ఉష్ణోగ్రత 7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు కాగా, రోహ్‌తక్‌లో కనిష్ట ఉష్ణోగ్రత 8.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఫతేహాబాద్‌లో కనిష్ట ఉష్ణోగ్రత 6.9 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. పంజాబ్‌లోని పఠాన్‌కోట్, బటిండా, ఫరీద్‌కోట్, గురుదాస్‌పూర్, అమృత్‌సర్, లూథియానా, పాటియాలాల్లో వరసగా కనిష్ట ఉష్ణోగ్రతలు 6.5 డిగ్రీల సెల్సియస్, 6.4 డిగ్రీల సెల్సియస్, 7.5 డిగ్రీల సెల్సియస్, 7 డిగ్రీల సెల్సియస్, 7 డిగ్రీల సెల్సియస్, 8.2 డిగ్రీల సెల్సియస్, 8.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి.

మధ్యప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదం ..

ముగ్గురు సజీవ దహనం



భోపాల్ : మధ్యప్రదేశ్‌లో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ట్రక్కు అదుపు తప్పి ముందున్న వాహనాలను ఢీ కొనడంతో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు సజీవదహనమయ్యారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ధార్ జిల్లాలోని ఆగ్రా–ముంబయి జాతీయ రహదారిపై ఓ ట్రక్కు బ్రేక్ ఫెయిలై అదుపు తప్పి ముందున్న ఐదు వాహనాలపైకి దూసుకెళ్లింది. వాహనాలు ఒకదానికొకటి ఢీ కొనడంతో వాహనాల్లో మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఆరు వాహనాలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు సజీవ దహనమయ్యారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.

కాశ్మీర్‌కు గాజా గతే...

ఫరూక్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు

శ్రీనగర్: భారత్, పాకిస్తాన్‌లు చర్చల ద్వారా వివాదాలకు ముగింపు పలకకపోతే గాజాకు పట్టిన గతే కాశ్మీర్‌కూ పడుతుందని నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా అన్నారు. పూంచ్ జిల్లాలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో ఇటీవల ఐదుగురు ఆర్మీ జవాన్లు మరణించారు. మరుసటి రోజు ఆర్మీ జరిపిన కాల్పుల్లో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. 'మన స్నేహితులను మనం మార్చగలం. కాని మన పొరుగు వారిని మార్చలేమని అటల్ బిహారీ వాజ్‌పేయి చెప్పారు. మనం మన పొరుగువారితో స్నేహ పూర్వకంగా ఉంటే, ఇద్దరూ అభివృద్ధి చెందుతారు. ప్రస్తుతం యుద్ధం సరైన విధానం కాదు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రధాని మోడీ అన్నారు' అని గుర్తు చేశారు. 'పాకిస్థాన్‌కు త్వరలో నవాజ్ షరీఫ్ ప్రధాని అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇండియాతో చర్చలు జరపడానికి తాము సిద్ధమేనని ఇప్పటికే స్పష్టం చేశారు. కానీ మనమే చర్చలకు సిద్ధంగా లేం. ఇదే పరిస్థితులు కొనసాగితే.. కశ్మీర్‌కు గాజాకు పట్టిన గతే పడుతుంది.' అని ఫరూక్ అబ్దుల్లా హెచ్చరించారు. భారత ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే సోమవారం జమ్మూ కాశ్మీర్‌లోని రాజౌరీ, పూంచ్ జిల్లాలను సందర్శించారు. ఉగ్రవాదులకు రహస్య ప్రదేశాలుగా మారిన గుహలను కూల్చివేయాలని సైనికులను ఆదేశించారు. ఆ ప్రాంతంలో భద్రత ఏర్పాట్లను ఆయన సమీక్షించారు.

జేడీయూ జాతీయ అధ్యక్ష పదవికి లలన్ సింగ్ రాజీనామా ..!

పాట్నా : బీహార్‌లో జేడీ(యూ) జాతీయ అధ్యక్ష పదవికి లలన్ సింగ్ రాజీనామా చేయనున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. డిసెంబర్ 29న ఢిల్లీలో జరిగే పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ అంశంపై బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ నిర్ణయం తీసుకోనున్నట్టు మంగళవారం ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఆర్‌జేడీ అధ్యక్షుడు లాలూ యాదవ్, తేజస్వి యాదవ్‌లతో లలన్ సింగ్ సన్నిహితంగా వుండడం నచ్చలేదని సమాచారం. ఇండియా ఫోరంలో పార్టీ సరైన స్టాండ్‌ను ప్రదర్శించలేదని కూడా లలన్ సింగ్ పట్ల నితీష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది. లాలూతో ఉన్న సాన్నిహిత్యం కారణంగానే లలన్ సింగ్‌ను ఆ పదవి నుంచి నితీష్ తొలగించారని బీజేపీ ఎంపీ, మాజీ డిప్యూటి సీఎం సుశీల్ కుమార్ మోడీ కూడా ఇటీవల ప్రకటించడం గమనార్హం. డిసెంబర్ 29న నిర్వహించే సమావేశంలో నితీష్ కుమార్ స్వయంగా పార్టీ అధ్యక్షుడి బాధ్యతలు స్వీకరించవచ్చు లేదా అధ్యక్ష పదవికి కొత్త నాయకుడిని నియమించవచ్చని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అలాగే లలన్ సింగ్ రాజీనామాను నితీష్ కుమార్ తిరస్కరించే అవకాశం కూడా ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో అధ్యక్షుడిగా కొత్తవారిని తీసుకుంటే కార్యకర్తల్లో గందరగోళం ఏర్పడుతుందని పార్టీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. లలన్ సింగ్ రాజీనామా నిర్ణయాన్ని జేడీ(యూ) ఖండించింది. లలన్ సింగ్ తన పదవిలో కొనసాగుతున్నారని, ఆయన రాజీనామా చేయలేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

ముంబయిలో 11చోట్ల బాంబులు పెట్టాం..

ఆర్బీఐకి బెదిరింపులు




ముంబయి : ముంబయిలోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయానికి మంగళవారం బాంబు బెదిరింపు వచ్చింది. ఆర్బీఐతో పాటు హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకులు, బీకేసీ టవర్స్ సహా 11 చోట్ల బాంబులు పెట్టామని, వాటిని పేల్చివేస్తామని గుర్తుతెలియని వ్యక్తులు ఈ మెయిల్ ద్వారా బెదిరింపు లేఖ పంపారు. అలాగే ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లు రాజీనామా చేయాలని దుండగులు డిమాండ్ చేశారు.

ముంబయిలోని 11 ప్రాంతాల్లో తాము పెట్టిన బాంబులు మధ్యాహ్నం 1.30 గంటలకు పేలుతాయని దుండగులు పేర్కొన్నారు. దుండగుడు పంపిన లేఖలో ఇలా వుంది.. 'ప్రయివేటు బ్యాంకులతో కలిసి రిజర్వ్ బ్యాంక్ దేశంలో భారీ కుంభకుణానికి పాల్పడింది. ఈ కుంభకోణంలో ఆర్బీఐ గవర్నర్, కేంద్ర ఆర్థిక మంత్రి, ఆ శాఖ ఉన్నతాధికారులు, పలువురు కేంద్ర మంత్రులు భాగస్వాములుగా వున్నారు. వారంతా తక్షణం రాజీనామా చేస్తే కుంభకోణం వివరాలు బయటపెడతాం. మధ్యాహ్నం 1.30 గంటల లోపు వారి పదవులకు రాజీనామా చేయకుంటే ముంబయిలోని 11 చోట్ల ఏర్పాటుచేసిన బాంబులు పేలుతాయని " అని ఆర్‌బీఐకి పంపిన లేఖలో ఆగంతకులు హెచ్చరించారు.

మరో స్పైవేర్ దొరికింది !

ఎన్‌ఎస్‌ఓకు ప్రత్యామ్నాయంగా కాగ్నైట్

దేశంలో పనిచేస్తున్న నాలుగు అనుబంధ సంస్థలు



న్యూఢిల్లీ : ఇజ్రాయిల్ కంపెనీ ఎన్‌ఎస్‌ఓ విక్రయించిన పెగాసస్ కంటే తక్కువ స్థాయి కలిగిన స్పైవేర్ కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం గత కొద్ది నెలలుగా ఎదురు చూస్తూనే ఉంది. ఇన్నాళ్లకు దాని నిరీక్షణ ఫలించేలా కన్పిస్తోంది. ఓ అనుబంధ కంపెనీకి మన దేశంలో కార్యాలయాలు ఉన్నట్లు తెలిసింది. నూతన స్పైవేర్‌పై రూ.986 కోట్లు ఖర్చు చేసేందుకు మోడీ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక మార్చిలోనే తెలియజేసింది. పెగాసస్ అనేది సైనిక శ్రేణి స్పైవేర్. ఫోన్ల సాయంతో అది లక్ష్యాలపై నిఘా పెట్టగలదు. పెగాసస్ లక్ష్యాలలో పాత్రికేయులు, రాజకీయ ప్రత్యర్థులు, ప్రభుత్వ విమర్శకులు, హక్కుల కార్యకర్తల ఫోన్ నెంబర్లు ఉన్నాయని ఫ్రెంచ్ మీడియా గతంలోనే బయటపెట్టింది.

పెగాసస్‌ను విక్రయించిన ఎన్‌ఎస్‌ఓ గ్రూపుకు ప్రత్యామ్నాయంగా కేంద్రం వెతుకుతున్న కంపెనీల జాబితాలో తాజాగా 'కాగ్నైట్' చేరింది. దీని మరో పేరు వెరియంట్. సైప్రస్‌కు చెందిన ఆరు ఆఫ్‌షోర్ సర్వీస్ ప్రొవైడర్ల నుండి బహిర్గతమైన 3.6 మిలియన్ల పత్రాలను పరిశీలించగా కాగ్నైట్‌కు ప్రపంచవ్యాప్తంగా 69 అనుబంధ సంస్థలు ఉన్నాయని, వాటిలో నాలుగు సంస్థలకు భారత్‌లో కార్యాలయాలు ఉన్నాయని తేలింది. పరిశోధనాత్మక జర్నలిస్టులతో కూడిన అంతర్జాతీయ కన్సార్టియంలో భాగంగా ఉన్న 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక ఈ విషయాన్ని వెల్లడించింది. వెరియంట్ సీఈఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెరియంట్ సైబర్ ఇంటెలిజెన్స్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెరియంట్ సిస్టమ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, విట్నెస్ సిస్టమ్స్ సాఫ్ట్‌వేర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఈ నాలుగు భారతీయ అనుబంధ కంపెనీలు నడుస్తున్నాయి. కాగ్నైట్ కంపెనీ మన దేశంలో కాగ్నైట్ అనలిటిక్స్ ఇండియా పేరిట కార్యకలాపాలు నిర్వహించింది. దక్షిణ న్యూఢిల్లీలోని ఆధ్యాత్మిక ప్రదేశమైన భికాజీ కామా ప్లేస్‌లో దీని ఛార్టర్డ్ అకౌంటెంట్ల కార్యాలయం ఉంది.

వెరియంట్ సీఈఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో కాగ్నైట్‌కు సంబంధమే లేదని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. అక్కడ యాభై మంది సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే కాగ్నైట్‌కు చెందిన నాలుగు భారతీయ అనుబంధ సంస్థల బ్యాలెన్స్ షీట్లను పరిశీలించగా వాటికి ఇజ్రాయిల్, హాంకాంగ్‌లోని కాగ్నైట్ విదేశీ అనుబంధ కంపెనీల నుండి గణనీయంగా ఆదాయం లభించిందని తెలిసింది. ఉదాహరణకు 2021 మార్చి 31తో అంతమైన సంవత్సరంలో వెరియంట్ సీఈఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తనకు రూ.128.21 కోట్ల ఆదాయం లభించిందని, రూ.8.05 కోట్ల నికర లాభం ఆర్జించామని తెలిపింది. అదే సంవత్సరంలో అమెరికాలోని వెరియంట్ అమెరికాస్ కంపెనీకి, దాని హోల్డింగ్ కంపెనీకి అందించిన సేవలకు రూ.60.61 కోట్లు అందుకుంది. అంటే ఆ సంవత్సరంలో పొందిన మొత్తం ఆదాయంలో సగమన్న మాట. వెరియంట్ సీఈఎస్ ఇండియా ఇజ్రాయిల్‌లోని కాగ్నైట్ టెక్నాలజీస్ ఇజ్రాయిల్ లిమిటెడ్ అనే అనుబంధ సంస్థతో లావాదేవీలు జరిపింది. వెరియంట్ సీఈఎస్ ఇండియా హాంకాంగ్ అనుబంధ సంస్థకు సేవలు అందించినందుకు రూ.2.02 కోట్ల ఆదాయం పొందింది. అంతేకాదు...వెరియంట్ సిస్టమ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ తన ఖర్చుల వివరాలు సరిగా వెల్లడించనందుకు ఆదాయపన్ను శాఖకు జరిమానాలు చెల్లించాల్సి వచ్చింది.

బంధిపోటుల భీకర కాల్పులు..

160 మంది మృతి... 300 మందికిపైగా గాయాలు



నైజీరియా : సెంట్రల్ నైజీరియాలో బంధిపోట్లు రెచ్చిపోయారు. గ్రామాల్లో తుపాకులు పట్టుకుని విధ్వంసం సృష్టించారు. ఈ దుర్ఘటనలో 160 మంది ప్రాణాలు కోల్పోయారు. 300 మందికి పైగా తీవ్ర గాయాల పాలయ్యారు. మతం, జాతి పరమైన విబేధాలు, ఘర్షణలతో సెంట్రల్ నైజీరియా గత కొన్నేండ్లుగా అట్టుడికిపోతున్నది. సెంట్రల్ నైజీరియాలో ఆయుధాలతో బంధిపోట్లు గ్రామాలపై విరుచుకుపడ్డారు. కనిపించిన వారిని కాల్చిపడేశారు. పలు గ్రామాల్లో బంధిపోట్లు నరమేధం సృష్టించారు. గ్రామాలపై దాడులు చేస్తున్న బంధిపోట్ల కాల్పుల్లో ఇప్పటివరకు మొత్తం 160 మంది మృత్యువాత పడినట్టు స్థానిక ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. బండిట్స్‌గా పిలిచే సైనిక గుంపులు.. కొన్ని తెగలకు చెందిన ప్రజలను లక్ష్యంగా చేస్తూ దాడులు చేస్తున్నారు. ఇక మధ్య నైజీరియా, వాయువ్య నైజీరియాలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూ ఉంటాయి. ఇండ్లలోకి చొరబడి ప్రజలను తీవ్ర చిత్రహింసలు పెట్టాయి. ఈ క్రమంలోనే ఆదివారం సాయంత్రం జరిగిన కాల్పుల్లో మొదట 16 మంది మాత్రమే మృతి చెందినట్టు వార్తలొచ్చాయి. అయితే ఆ తర్వాత మరింత రెచ్చిపోయిన బంధిపోట్లు.. మారణకాండ సృష్టించారు. సోమవారం కూడా దాడులు కొనసాగడంతో మృతుల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. దీంతో మొత్తం 160 మంది మృత్యువాత పడ్డారు. ఈ దుర్ఘటనలో మరో 300 మందికిపైగా తీవ్రంగా గాయపడినట్టు ప్రభుత్వం వెల్లడించింది. గాయపడిన వారిని దగ్గర్లోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించినట్టు అధికారులు తెలిపారు. కొన్నేళ్లుగా ఈ ప్రాంతాల్లో మతపరమైన, సామాజిక పరమైన విబేధాల వల్ల ఘర్షణలు జరుగుతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సాయుధ మూకలు కాల్పులకు తెగబడ్డాయి.

ఉపాధి పథకంలో

పెరిగిన మహిళల భాగస్వామ్యం



న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది. గత పది సంవత్సరాలలో మున్నెన్నడూ లేనంతగా ఈ రేటు గరిష్ట స్థాయికి చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం కింద నమోదైన మహిళలు హాజరైన మొత్తం పనిదినాల సంఖ్య దామాషా ఈ నెల 24 నాటికి 59.25%కి చేరుకుందని గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ ప్రచురించిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్‌ఎఫ్‌ఎస్) తెలిపింది. 2022–23లో ఇది 57.47%గా, 2021–22లో 54.82%గా నమోదైంది. 2020–21లో కోవిడ్ సమయంలో ఈ దామాషా 53.19%గా ఉంది. అంతకుముందు సంవత్సరంలో 54.78%గా నమోదైంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ నెల 24వ తేదీ వరకూ ఉపాధి హామీ పథకం కింద మొత్తం 238.62 కోట్ల పనిదినాలు నమోదు కాగా వాటిలో మహిళల భాగస్వామ్యం 141.37 కోట్ల రోజులు. 2022–23లో మొత్తం పనిదినాలు 295.66 కోట్లు కాగా వాటిలో మహిళల పనిదినాలు 169.90 కోట్లు (57.47%). ఉపాధి హామీ పథకంలో మహిళల హాజరుకు సంబంధించిన మొత్తం పనిదినాల సంఖ్య దామాషా అతి తక్కువగా 2020–21లో నమోదైంది. కేరళ (89%), పుదుచ్చేరి (87.16%), తమిళనాడు (86%), గోవా (72%) వంటి రాష్ట్రాల్లో మహిళల భాగస్వామ్య రేటు 70% దాటింది. అయితే ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి ఉత్తరాది రాష్ట్రాలలో ఈ రేటు అతి తక్కువగా 40% మాత్రమే నమోదవుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జమ్మూకాశ్మీర్ (30.47%), లక్షద్వీప్ (38.24%), ఉత్తరప్రదేశ్ (42.39%), మధ్యప్రదేశ్ (42.50%), మహారాష్ట్ర (43.76%)లలో మహిళల భాగస్వామ్య రేటు అతి తక్కువగా ఉంది. ఇటీవలి సంవత్సరాలలో మహిళల భాగస్వామ్య రేటు పెరుగుతూ వస్తోందని పీఎల్‌ఎఫ్‌ఎస్ తెలిపింది. ఈ పెరుగుదల గ్రామీణ ప్రాంతాలలో మరింత అధికంగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో మహిళా కార్మికుల భాగస్వామ్య రేటు (మహిళల జనాభాలో మహిళా కార్మికుల శాతం) 2017–18లో 18.2% ఉండగా 2022–23 (జులై–జూన్)లో 30.5%కి పెరిగింది. ఇదే కాలంలో మహిళల్లో నిరుద్యోగ శాతం 3.8% నుండి 1.8%కి తగ్గింది.

నౌకాదళంలోకి ఐఎన్‌ఎస్ ఇంఫాల్

ముంబయి: పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన క్షిపణి విధ్వంసక యుద్ధనౌక ఐఎన్‌ఎస్ ఇంఫాల్ భారత నౌకాదళంలోకి ప్రవేశించింది. మంగళవారం ఈ నౌకను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. ఈ యుద్ధనౌకతో దేశ నౌకాదళ శక్తిసామర్థ్యాలు మరింతగా పెరిగాయన్నారు. ఈ సందర్భంగా ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దేశ భద్రత విషయంలో ప్రభుత్వ నిబద్ధత, భారత స్వావలంబనకు 'ఐఎన్‌ఎస్ ఇంఫాల్' నిదర్శనమని కేంద్ర మంత్రి తెలిపారు. కాగా, ఐఎన్‌ఎస్ ఇంఫాల్ పొడవు 163 మీటర్లు, బరువు 7,400 టన్నులు. రెండో ప్రపంచ యుద్ధంలో భాగమైన 'ఇంఫాల్ యుద్ధం'లో పోరాడిన భారత సైనికుల త్యాగాలకు గుర్తింపుగా నౌకకు పేరు ఈ పెట్టారు. అలాగే ఈశాన్య రాష్ట్రంలోని ఒక నగరం పేరును భారత యుద్ధనౌకకు పెట్టడం ఇదే తొలిసారి. ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగావ్ డాక్ లిమిటెడ్ నిర్మించింది.

2017 మేలో ఈ నౌక నిర్మాణ పనులు ప్రారంభం కాగా.. 2019 ఏప్రిల్‌లో జలప్రవేశం జరిగింది. ఈ ఏడాది ఏప్రిల్ 28 నుంచి పూర్తిస్థాయి ట్రయల్స్ జరిపారు. అక్టోబరులో నౌకాదళానికి అప్పగించారు. నిర్మాణం, ట్రయిల్ రన్స్‌ను అతి తక్కువ వ్యవధిలో పూర్తి చేసుకున్న స్వదేశీ నౌకగా ఐఎన్‌ఎస్ ఇంఫాల్ రికార్డులకెక్కింది. ఈ నౌకలో అధునాతన ఆయుధాలు, సెన్సర్లు ఉన్నాయి.

ఇజ్రాయిల్ రాయబార కార్యాలయం సమీపంలో పేలుళ్లు

న్యూఢిల్లీ : దేశరాజధాని న్యూఢిల్లీలోని ఇజ్రాయిల్ రాయబార కార్యాలయం సమీపంలో మంగళవారం సాయంత్రం పేలుడు సంభవించింది. అయితే పేలుడు పదార్థాన్ని ఇంకా గుర్తించలేదని, గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసు అధికారులు తెలిపారు. అయితే రాయబార కార్యాలయం వెనుక వైపు ఉన్న తోటలో ఇజ్రాయిల్ రాయబారిని ఉద్దేశిస్తూ ఒక లేఖ లభ్యమయిందని, ఈ లేఖ యొక్క ప్రామాణికతను తనిఖీ చేస్తున్నామని చెప్పారు. పేలుడు సమాచారం తెలిసిన తక్షణమే చాణక్యపురి ప్రాంతంలోని రాయబార కార్యాలయం వద్దకు పోలీసు బలగాలు చేరుకున్నాయి. తనిఖీలు ప్రారంభించారు. సాయంత్రం 5 గంటల సమయంలో ఈ పేలుడు జరిగిందని రాయబార కార్యాలయ అధికార ప్రతినిధి వెల్లడించారు. అలాగే, ఈ విషయంపై ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ కూడా స్పందించింది. తమ సిబ్బంది అందరూ క్షేమంగా ఉన్నారని, ఈ కేసును దర్యాప్తు చేసేందుకు భారత అధికారులకు సహకరిస్తున్నామని తెలిపింది.

ఈడీ అధికారిపై తమిళనాడులో కేసు

విచారణ ఢిల్లీకి బదిలీ

చెన్నై : తమిళనాడు పోలీసులకు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)కి మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. అవినీతి ఆరోపణలతో తమిళనాడు పోలీసులు అరెస్టు చేసిన తమ డిపార్ట్‌మెంట్ అధికారి అంకిత్ తివారీపైనే ఇడి కూడా కొత్తగా కేసు నమోదు చేసింది. ఇడికి చెందిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్) తివారీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఇసిఐఆర్) బుక్ చేసింది.

సాధారణంగా ఇసిఐఆర్‌ను మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే ముందు ఈ ఇసిఐఆర్‌ను నమోదు చేస్తారు. కాగా, ఎస్‌టిఎఫ్ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉన్న కారణంగా ఈ కేసు అక్కడికి బదిలీ చేస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. ఒక డాక్టర్ నుంచి రూ 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలతో ఇడి మధురై అధికారి అంకిత్ తివారీని దిండిగల్‌లో ఈ నెల ప్రారంభంలో తమిళనాడు చెందిన డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ (డివిఎసి) అరెస్టు చేసింది.

తరువాత డివిఎసి అధికారులను విధుల నిర్వర్తించకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలతో మధురై ఇడి సబ్–జోనల్ ఆఫీస్ అసిస్టెంట్ డైరెక్టర్‌తో సహా 14 మందిపై తమిళనాడు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే డివిఎసి సిబ్బంది తమ కార్యాలయంలో చట్ట విరుద్ధంగా చొరబడ్డారని, కీలకమై, రహస్య పత్రాలను దొంగలించారని తమిళనాడు డిజిపి శంకర్ జివాల్‌కు ఇడి ఫిర్యాదు చేసింది.

ఏప్రిల్ నాటికి 1,400 ఎలక్ట్రిక్ బస్సులు: సిద్ధరామయ్య



బెంగళూరు: కర్నాటకలోని బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (బీఎంటీసీ)కు త్వరలోనే భారీ సంఖ్యలో ఎలక్ట్రిక్ బస్సులను సమకూర్చనున్నట్టు కర్నాటక సీఎం సిద్ధరామయ్య తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి మొత్తం 1,400 కొత్త బస్సులను బీఎంటీసీకి ఇవ్వనున్నట్టు చెప్పారు. తొలి దశలో భాగంగా మంగళవారం 100 నాన్ ఏసీ ఎలక్ట్రిక్ బస్సులకు విధాన సౌధ వద్ద పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్ధరామయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 'శక్తి' పథకం ప్రారంభించినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలు 120 కోట్ల రైడ్‌లు ఉచితంగా చేశారన్నారు. మొత్తంగా బెంగళూరులో ప్రతి రోజూ 40లక్షల మంది ప్రయాణిస్తున్నారని చెప్పారు. కొత్త ఎలక్ట్రిక్ బస్సులతో ప్రజా రవాణాను ప్రోత్సహించడంతో పాటు నగరంలో పెరుగుతున్న వాహన కాలుష్యాన్ని నియంత్రించవచ్చని సీఎం తెలిపారు.

ఉచిత ప్రయాణంపై బీజేపీ విమర్శలకు కౌంటర్

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సేవలపై బీజేపీ విమర్శలు చేస్తున్నదనీ, మరి, వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఈ సంక్షేమ పథకాన్ని ఎందుకు అమలు చేయలేదని సిద్ధరామయ్య ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న గ్యారంటీలతో ప్రజల కొనుగోలు శక్తితో పాటు ఆర్థిక కార్యకలాపాలు పెరిగాయన్నారు. కార్మికులు, రైతులు, మహిళల డబ్బు చాలా వరకు ఆదా అవ్వడం ద్వారా లక్షలాది కుటుంబాల ఆర్థిక శక్తి పెరుగుతోందని వివరించారు. తమ ప్రభుత్వం అమలుచేస్తోన్న గ్యారంటీ పథకాల ద్వారా రాష్ట్రంలో 4.30 కోట్ల మందికి పైగా ప్రజలు ప్రత్యక్షంగా లబ్ధిపొందుతున్నారని సీఎం తెలిపారు.

వందలాది భారతీయులు పయనిస్తున్న విమానాన్ని నిర్బంధించి విడుదల చేసిన ఫ్రాన్స్



ముంబయి : మానవ అక్రమ రవాణా అనుమానంతో ఫ్రెంచ్ అధికారులు అదుపులోకి తీసుకొన్న విమానం మంగళవారం ఉదయం ముంబయిలో ల్యాండ్ అయింది. 300మందితో పయనిస్తున్న ఒక చార్టర్ విమానాన్ని ఫ్రాన్స్ నాలుగు రోజుల పాటు ప్యారిస్ సమీపంలో నిర్బంధించారు. ప్యారిస్‌కు 150 కిలోమీటర్ల దూరంలోగల వట్రి విమానాశ్రయంలో గురువారంనాడు ఇందనం నింపుకోవటానికి దుబాయ్ నుంచి వచ్చి ఆగిన ఎయిర్ బస్ ఏ–340 విమానాన్ని మానవ అక్రమ రవాణాకు గురవుతున్న వారు ఉన్నారని పేరు చెప్పని వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు నిర్బంధించారు.

21నెలల పసిపాపతో సహా ప్రయాణీకులందరూ ఆ విమానాశ్రయంలో చిక్కుకుపోయారు. మీడియా రిపోర్టులను అనుసరించి పెద్ద వాళ్ళ తోడులేని మైనర్లు 11మంది దాకా వున్నారు. వీరిని ప్రత్యేక సంరక్షణలో ఉంచారు. ఒక ఆర్గనైజ్డ్ క్రిమినల్ గ్రూపు మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నదనే ఆరోపణపైన ఇద్దరు ప్రయాణీకులను నిర్బంధించినట్టు అసోసియేటెడ్ ప్రెస్ పేర్కొంది.

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో కార్మికులుగా పనిచేస్తున్న భారతీయులు అమెరికా, కెనడా దేశాలకు చేరటానికి ముందు నికరాగువా దాకా వెళుతున్నట్టుగా ఉందని ఓ వార్తాసంస్థ రాసింది. మానవ అక్రమ రవాణాను అరికట్టటానికి ప్రయత్నించని 17దేశాలలో నికరాగువా కూడా ఒకటని 2021లో అమెరికా వివిధ దేశాల పట్టికను విడుదల చేసింది.

విమానాశ్రయంలో నిర్బంధించబడిన భారతీయుల క్షేమం కోసం, సత్వరమే సమస్యను పరిష్కరించటం ద్వారా వారి విడుదల కోసం పనిచేస్తున్నామని ఫ్రాన్స్‌లోని భారత రాయబార కార్యాలయం ఎక్స్(గతంలో ట్విట్టర్)లో ఒక పోస్టును పెట్టింది. విమానాన్ని ఫ్రాన్స్ ఎందుకు గ్రౌండ్ చేయవలసి వచ్చిందనే విషయంపైన, సదరు విమానం పయనించవలసిన మార్గాన్ని ఎందుకు మార్చవలసి వచ్చిందనే విషయంపైన భారత ప్రభుత్వం అధికారికంగా ఎటువంటి ప్రకటనా చేయలేదు. ప్రయాణీకులను రెండు రోజులపాటు ప్రశ్నించి, విమానాశ్రయంలో అత్యవసర విచారణ జరిపి ఫ్రెంచ్ అధికారులు ఆదివారంనాడు విమానాన్ని విడుదల చేస్తున్నట్టుగా ఒక ప్రకటనలో తెలిపారు. అనేక విమానాలను నడుపుతున్న లెజెండ్ ఎయిర్ లైన్స్ అనే రుమేనియన్ కంపెనీకి చెందిన విమానంలో ఈ భారతీయ ప్రయాణికులు పయనిస్తున్నారు.

మానవ అక్రమ రవాణాలో లెజెండ్ ఎయిర్ లైన్స్‌కు ఎటువంటి సంబంధంలేదని ఆ సంస్థ అడ్వకేట్ లిలియానా బకాయోకో వాదించింది. ప్రయాణికుల డాక్యుమెంట్లను పరిశీలించే బాధ్యత తమ 'భాగస్వామ్య' కంపెనీదని, ఆ వివరాలన్నింటినీ విమానం బయలుదేరటానికి రెండు రోజుల ముందు లెజెండ్ ఎయిర్ లైన్స్‌కు అందించటం జరిగిందని ఆమె అసోషియేటెడ్ ప్రెస్‌కు చెప్పింది. గతంలో కెనడా నుంచి అక్రమంగా అమెరికాలో ప్రవేశించటానికి ప్రయత్నించి విపరీతమైన చలి కారణంగా తమ కారులోనే మరణించిన ఒక భారతీయ కుటుంబం కూడా ఇలా జరిగిన అక్రమ రావాణా భాగమని, దాని వెనుక కింగ్ పిన్ గా అనుమానితుడైన శశి కిరణ్ రెడ్డి ఈ విమాన ఘటన వెనుక కూడా ఉండొచ్చని టైమ్స్ ఆఫ్ ఇండియా ఒక రిపోర్ట్ లో రాసింది. గత 15సంవత్సరాలుగా శశి కిరణ్ రెడ్డి మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్‌ను నడుపుతున్నట్టు టైమ్స్ ఆఫ్ ఇండియా పేర్కొంది.

సెర్బియన్ ఎన్నికల్లో పశ్చిమ దేశాల అనుకూల కూటమి

ఘోర పరాజయం



సెర్బియా : సెర్బియాలో ఇటీవల జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో యూరోపియన్ యూనియన్ అనుకూల ప్రతిపక్ష కూటమిపైన సెర్బియన్ అధ్యక్షుడు అలెక్జాండర్ వ్యుసిక్ విజయం సాధించాడు. 250 సీట్లుగల జాతీయ పార్లమెంట్‌లో అధ్యక్షుడి పార్టీ అయిన ఎస్‌ఎన్‌ఎస్ 46శాతం ఓట్లను సాధించగా ప్రతిపక్ష ఎస్‌పీఎస్ పార్టీకి 28శాతం ఓట్లు వచ్చాయి. 18రాజకీయ పార్టీలు పోటీపడిన ఎన్నికల్లో కేవలం అయిదు పార్టీలకే పార్లమెంట్ ప్రవేశార్హతగావున్న 3శాతం ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం 120 సీట్లున్న ఎస్ ఎన్ ఎస్ పార్టీ 128సీట్లు గెలుచుకునే అవకాశం ఉంది. ఆవిధంగా ఆ పార్టీకి పూర్తి మెజారిటీ వస్తుంది. అయినప్పటికీ కొన్ని మిత్ర పక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముంది. మే నెలలో రెండు కాల్పుల ఘటనల్లో 18మంది మరణించిన తరువాత వ్యూసిక్ ప్రభుత్వం ఎన్నికలకు పోయి ప్రజామోదం పొందాలని నిశ్చయించింది. ఈ ఎన్నికలకు ముందు 2022లో ఎన్నికలు జరిగాయి. 2012 తరువాత సెర్బియాలో అయిదు సార్లు ఎన్నికలు జరిగాయి. అప్పటి నుంచి వ్యూసిక్ అధికారంలో కొనసాగుతున్నారు. వ్యూసిక్ పార్టీ సెర్బియాను యూరోపియన్ యూనియన్ సభ్యదేశంగా ఉంచాలని కోరుతున్నారు. సెర్బియా నుంచి విడిపోయిన కొసోవోను యూరోపియన్ యూనియన్ స్వతంత్ర దేశంగా గుర్తించటం ఇందుకు అడ్డంకిగా ఉంది. అంతేకాకుండా సెర్బియా రష్యాకు వ్యతిరేకంగా ఆంక్షలను విధించాలని యూరోపియన్ యూనియన్ తెస్తున్న వత్తిడిని వ్యూసిక్ ప్రభుత్వం ప్రతిఘటిస్తోంది. సెర్బియా, రష్యా దేశాలు సంప్రదాయంగా మిత్ర దేశాలుగా ఉన్నాయి.